తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM,KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-1-2023 గురువారం సంపుటి : 28 సంచిక : 356, పేజీలు : 12 వెల : 6.50

Lalithaa
లలితా జ్యూవెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

లలితా జ్యూవెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

గాజువాకలో
ఈరోజు బ్రహ్మాండమైన
ప్రారంభోత్సవం.
10-10-66, మెయిన్‌రోడ్, విశాఖపట్నం.
ఫోన్: 91333 23009

# నమస్తే గాజువాక!

## ఈరోజు (26-01-2023) ఉ॥ 9.30గం.లకు

## బ్రహ్మాండమైన ప్రారంభోత్సవం,

స్వాగతం.. సుస్వాగతం!

Lalithaa
లలితా జ్యూవెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్
బంగారం • వజ్రం • వెండి

### షోరూంను ప్రారంభించువారు


శ్రీ వై.వి.సుబ్బారెడ్డి గారు,
చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం.


శ్రీమతి. విడదల రజనీ గారు,
వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్


శ్రీ గుడివాడ అమర్‌నాథ్ గారు,
సమాచార సాంకేతిక శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్


శ్రీ ఎం.వి.వి.సత్యనారాయణ గారు,
ఎంపీ, విశాఖపట్నం


శ్రీ తిప్పల నాగిరెడ్డి గారు,
ఎమ్మెల్యే, గాజువాక


శ్రీ డాక్టర్.ఎ.మల్లికార్జున గారు, IAS
కలెక్టర్, విశాఖపట్నం

45వ షోరూం
గాజువాక
10-10-66, మెయిన్‌రోడ్,
విశాఖపట్నం.
ఫోన్: 91333 23009


శ్రీమతి. గొలగాని హరి వేంకట కుమారి గారు,
మేయరు, విశాఖపట్నం


శ్రీ జియ్యాని శ్రీధర్ గారు,
డిప్యూటీ మేయరు, విశాఖపట్నం


శ్రీ కటుమూరి సతీష్ గారు,
డిప్యూటీ మేయరు, విశాఖపట్నం


శ్రీ పి.రాజాబాబు గారు, IAS
మునిసిపల్ కమీషనర్, విశాఖపట్నం


శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు,
వార్డు కార్పొరేటర్




## మనసులోని నామాట...!

నా జీవితంలోని ఇలాంటి ఆనందకరమైన విషయాలను మీతో పంచుకోవడం, ఓ నగల వ్యాపారిగా కన్నా.. ఆత్మీయమైన కుటుంబ సభ్యుడిగా సంతోషిస్తున్నా. తెలుగు రాష్ట్రాల్లో లలితా జ్యూవెల్లరికి మీరు ఇస్తున్న ఆధరణ అంతా ఇంత కాదు. అందుకు ప్రతిఫలంగా మీకు విలువైన సేవలందిస్తూ, మీ కష్టార్జితాన్ని ఆదా చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నా.

ఇప్పటికే విశాఖపట్నం, గోపాటపట్నం షోరూంలకు అశేషమైన ఆధరణ ఇస్తున్నారు. గాజువాక ప్రజలతో నాకు మరింత అనుబంధం ఉంది. తెలుగుతనం ఉట్టిపడే ఈ ప్రాంతంలో మా కొత్త షోరూంను ప్రారంభించడం ఆనందంగా అనిపిస్తోంది. మీ అమూల్యమైన ఆశిస్సులతో ఇలా ఒక్కో మెట్టు ఉన్నతంగా ఎదుగుతున్నానని చెప్పడం నా బాధ్యతగా భావిస్తున్నా.

అందమైన బంగారు నగలు, వజ్రాభరణాలు, వెండి, నగల కొనుగోలు పథకం.. ఇలా ఏదైనా సరే మీరు కష్టపడి సంపాదించిన డబ్బును తప్పకుండా ఆదా చేస్తాయి. మార్కెట్‌లోనే అత్యంత తక్కువ తరుగుకు నగలు కొని లబ్ది పొందాలని మనసారా ఆహ్వానిస్తున్నా. సుస్వాగతం!

డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్
చైర్మన్, లలితా జ్యూవెల్లరి

## అన్ని నగలను తక్కువ తరుగుకే అందించే

# ఆదా చేసే సామ్రాజ్యం!

**ఇక్కడకు వచ్చిన వారు డబ్బులు ఆదా చేయకుండా వెళ్లిన దాఖలాలు లేవు!**

ఎందుకంటే నా ఆశయం ఒకటే: ఇతర ఏ షోరూం కన్నా మీకు అధికంగా డబ్బులు ఆదా చేయడం, తరుగులో మీ డబ్బులు వృధా కాకుండా అడ్డుకోవడం! మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నా!

1% తరుగు అధికమైనా గ్రాముకు సుమారుగా రూ.50 నష్టపోతారు. 5 లేదా 10 % అధికంగా ఇచ్చేటప్పుడు ఎన్ని వేల రూపాయలు కోల్పోతారో ఒక్కసారి లెక్కగట్టి చూడండి. మీ లలితా జ్యూవెల్లరిలో నగలు కొంటే ఎంత డబ్బులు ఆదా చేయవచ్చని కూడా తెలుసుకుంటారు. స్వాగతం.. సుస్వాగతం!

ఈ ఇంటర్వ్యూలను తప్పకుండా చూడండి!
లలితా జ్యూవెల్లరి అధినేత డా॥ ఎం.కిరణ్‌కుమార్ మీడియాకు ఇచ్చిన స్ఫూర్తిదాయకమైన ఇంటర్వ్యూలను దయచేసి చూడండి.
68+ Lakh Views

https://youtu.be/HYBogKvFscY
https://youtu.be/Z66tYkFN9uU
https://youtu.be/uMGE76YRS5I
https://youtu.be/MDXkHR6cqKI


వైజాగ్ :
29-1-75/1,
ఆర్‌టీసీ బస్టాండ్,
ద్వారకా నగర్.
ఫోన్: 0891-6600001.


గోపాలపట్నం :
2-122,
బాజి జంక్షన్,
విశాఖపట్నం.
ఫోన్: 0891-2515550

విజయవాడ • ఒంగోలు • విజయనగరం • రాజమహేంద్రవరం
తిరుపతి • భీమవరం • శ్రీకాకుళం • కాకినాడ • అనంతపురం
గుంటూరు • నరసారావుపేట • గాజువాక • చిత్తూరు • హైదరాబాద్
నిజామాబాద్

Lalithaa®

# లలితా జ్యూవెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

# నగారా సమాచారం

దయచేసి పూర్తిగా చదవండి, తప్పకుండా డబ్బు ఆదా చేస్తారు !

కళ్లారా చూస్తున్నది నిజం కాదు, వినేవన్నీ వాస్తవాలు కావు.. ఏ విషయాన్నైనా లోతుగా విచారిస్తేనే నిజం తెలుస్తుందనే మాటను అసలు మరవకండి. ఎందుకంటే, నగల షోరూంల వారి మాటలు, ప్రకటనలు తీయగా, చెవికి ఇంపుగా ఉంటాయి. కానీ, ధరల్లో నిజాలు, వాస్తవాలు ఉన్నాయా అని తెలుసుకోవడమే ముఖ్యం!

లలితా జ్యూవెల్లరి మాదిరిగా ఏ ఇతర నగల షోరూంలు నగల పరిశ్రమలో ఉన్న ఇలాంటి రహస్యాలను, ధరల వివరాలను చర్చించడం లేదు. ధరలు పోల్చి చూసేందుకు, నగ ఫొటో మరియు ఎస్టిమేట్ స్లిప్‌ను ఇవ్వడం లేదు. వాళ్లు ఎందుకలా చేయడం లేదనే కారణాన్ని మీ ఊహకే వదిలేస్తున్నానండి. మావద్ద మాత్రమే నగలు కొనాలని చెప్పడంలేదు, ఎక్కడ ధర తక్కువగా ఉందో అక్కడ కొనమని చెబుతున్నా.

## ఎందుకు ఆఫర్లను నమ్మకూడదు?

ముందుగా ఓ విషయాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. ఏ నగల షోరూం వాళ్లు కూడా, ఏ వస్తువును మీకు ఉచితంగా ఇవ్వరు. సొంత డబ్బుతో వస్తువులు కొని మీకు ఉచితంగా ఇస్తారా ఏంటి? మీ డబ్బులతోనే మీకు ఉచిత వస్తువులను ఇస్తారు.

**గ్రాముకు రూ.50, 100, 200 తగ్గింపు! బంగారం కొంటే వెండి ఉచితం!**
ఇలా చెప్పే నగల షోరూంలు.. నగల తరుగును 4 నుంచి 8% లేదా 10% పెంచి, ఆ తర్వాత మీకు ఇలాంటి ఆఫర్లను ఇస్తున్నారని అర్థం చేసుకోండి.

**ఉచిత గిఫ్ట్!**
తరుగును పలు రెట్లు పెంచి, మీ వద్ద డబ్బు తీసుకునే ఆ ఉచిత గిఫ్ట్‌లను ఇస్తున్నారు! అది కూడా నాలుగు రెట్లు ధరలు పెంచి!

**తరుగులో 20%, 50% తగ్గింపు!**
ముందుగా ఎందుకు తరుగును పెంచాలి, ఆ తర్వాత తగ్గింపు పేరుతో ఎందుకు తగ్గించి ఇవ్వాలి?

**బోర్డ్ రేటును తగ్గించడం!**
బోర్డ్‌లో గోల్డ్ రేటును తగ్గించినట్లు తగ్గించి.. తరుగును పెంచేయడం! ఇది కూడా ఓ ట్రిక్!

**పాత నగకు, గ్రాముకు రూ.50, రూ.100, అధికంగా ఇవ్వడం!**
ఎవరూ నష్టానికి వ్యాపారం చేయరు. ఆఖరు ధరను మీరే పోల్చి చూడండి!

**నగల పథకంలో ఉచితంగా కుక్కర్.. మిక్సీ.. సాధారణ వాటర్‌బాటిల్ & గ్లాసు..**
వంటి వస్తువుల వల్ల మీరు పక్కదారి పట్టకండి. పథకం ఆఖరులో ఎంత బంగారం లభిస్తుందోనని లలితా జ్యూవెల్లరిలో పథకంతో క్షుణ్ణంగా లెక్కగట్టండి.

## అది, భేరమాడినప్పుడు ధరలు తగ్గించే షోరూంమా?

**అయితే, రెండు రెట్లు జాగ్రత్తగా ఉండండి!**

తరుగును, ధరలను పెంచి, మిమ్మల్ని ఎందుకు భేరమాడేలా చేయాలి? భేరమాడిన తర్వాత ధరలు తగ్గిస్తే, మీరు ఏదో రాయితి, తగ్గింపు ఇచ్చినట్లు భావించకండి! నిజం ఏంటంటే, మీకు తెలియకుండానే మీరు మోసపోతున్నారు.

## రాళ్లు పొదిగిన నగలు కొంటున్నారా?

రాళ్లు పొదిగిన నగలు కొనేటప్పుడు మీరు ముఖ్యంగా గమనించాల్సిన విషయాలు.. రాళ్ల బరువు, బంగారం బరువు విడివిడిగా చేసి, వాటి ధరను వివరంగా లెక్కగట్టారా అని సరిచూడాలి.

- బంగారం బరువు గ్రాముల్లో లెక్కగట్టి, ధరను నిర్ణయిస్తారు. (ఉదాహరణకు : రూ.5000/ గ్రాము)
- రాళ్ల బరువు, క్యారెట్‌లో లెక్కగట్టి, ధర నిర్ణయిస్తారు. రకాన్ని బట్టి, ఒక్కో రాయి, ఒక్కో ధరలో ఉంటుంది. (ఉదాహరణకు: అమెరికన్ డైమండ్ రాళ్ల ధర రూ.125 / క్యారెట్)
- 5 క్యారెట్ = 1 గ్రాము
- ఇందులో రాళ్ల బరువు, బంగారం బరువు విడివిడిగా లెక్కగట్టి, గ్రాముకు రూ.625 (5 x రూ.125)కు బదులుగా, గ్రాముకు రూ.5000 ఇవ్వకండి! (ఉదాహరణకు)
- ఒక గ్రాముకు ఇంత నష్టం ఏర్పడితే, పలు గ్రాముల బరువున్న రాళ్ల నగ కొనేటప్పుడు, ఎంత జాగ్రత్తగా ఉండాలో కాస్త ఆలోచించండి.
- అలాగే, రాళ్ల రకాన్ని బట్టి, క్యారెట్ ధర.. కరెక్టుగా ఉందా అని సరిచూసుకోండి.
- కుందన్ & యాంటిక్ నగలలో పెద్ద, బరువు ఎక్కువగా ఉన్న రాళ్లు కలిగినవి. టెంపుల్ & బ్లాక్‌బీడ్స్ నగల్లో పూసల బరువు ఎక్కువగా ఉంటుంది. కాస్త పక్కదారి పట్టినా.. రాళ్లు, పూసల ధరకు ఏకంగా బంగారం ధర చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.. జాగ్రత్త.. చాలా జాగ్రత్త!!

## వజ్రాభరణాలు కొనేటప్పుడు మీరు ఎలా మోసపోతారో తెలుసా?

బంగారు నగల కన్నా వజ్రాభరణాలు పలు రెట్లు ధర ఎక్కువ అని మీకు బాగా తెలుసు. అందుకే, వజ్రాభరణాలు కొనేటప్పుడు మరింత జాగ్రత్తగా కొనాలి. కాస్త పక్కదారి పట్టినా, పెద్దమొత్తంలో నష్టం వాటిల్లుతుంది.

- వజ్రం బరువు నగలో ప్రస్తావిస్తారు. కానీ దాన్ని ప్రస్తావించినది ఎవరు, అది సరైన బరువులో ఉందా అన్నదే పెద్ద ప్రశ్న!
- మీరు వారంతట వారే ఇన్‌హౌస్ సర్టిఫికెట్ ఇచ్చే షోరూంలో వజ్రాభరణం కొంటున్నారని అనుకుందాం. 1 క్యారెట్ ధర రూ.65000 అనుకుందాం. 3 క్యారెట్లు అని నగలో ప్రస్తావించి ఉంది... కానీ, వాస్తవానికి అందులో కేవలం 2 క్యారెట్లు మాత్రమే ఉంటే...??! మీరు కోల్పోతున్న డబ్బు రూ.65,000. (క్యారెట్‌కు రూ.10,000 తగ్గింపు ఇచ్చినా... మీరు కోల్పోతున్న డబ్బు రూ.35,000.)
- షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను నమ్మకండి. గుర్తింపు పొందిన మూడోవ్యక్తి (సంస్థ) ఇచ్చే నాణ్యత సర్టిఫికెట్ కావాలని అడగండి. మీరు కొనే వజ్రాభరణాలకు E-F కలర్‌గ్రేడ్ మరియు VVS క్లారిటి ఉన్నాయా అని సరిచూసుకోండి. తక్కువ ధరకు లభిస్తున్నాయనే కారణం వల్ల G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను కొనకూడదు.

ఏ నగల షోరూం మీ నమ్మకాన్ని పొందుతుందో, ఏ షోరూం అన్ని నగల వివరాలను దాపరికం లేకుండా ప్రజలకు తెలియజేస్తుందో, ఆ నగల షోరూంలో కొనండి.

www.lalithaajewellery.com

వైజాగ్: 29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001. విజయవాడ: 60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్. ఫోన్: 0866-2481133. గాజువాక: 10-10-66, మెయిన్‌రోడ్, విశాఖపట్నం. ఫోన్: 91333 23009
విజయనగరం: ఎం.జి.రోడ్, జగన్నాథస్వామి ఆలయం సమీపంలో. ఫోన్: 08922-256123. రాజమహేంద్రవరం: 20-25-3, కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300.
భీమవరం: సండే మార్కెట్. ఫోన్: 08816-221799. కాకినాడ: 21-9-16, బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777. తిరుపతి: 481/482, V.V. మహల్‌రోడ్. ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.
గుంటూరు: లక్ష్మీపురం, మెయిన్ రోడ్. ఫోన్: 0863-2332123. శ్రీకాకుళం: 8-12-8, గొల్లెవారి వీధి, G.T. రోడ్ నార్తన్ రో చౌక్ వార్డ్. ఫోన్: 08942-227799. గోపాలపట్నం: 2-122, బాజి జంక్షన్, విశాఖపట్నం. ఫోన్: 0891-2515550.
అనంతపురం: 15/340, సప్తగిరి సర్కిల్, అనంతపురం టౌన్. ఫోన్: 08554-220346 / 47. ఒంగోలు: 37-1-175(1), కర్నూల్ రోడ్, ప్రకాశం జిల్లా ఫోన్: 08592-224405.
నరసారావుపేట: 9-1-93, రైల్వేస్టేషన్ రోడ్, గుంటూరు జిల్లా. ఫోన్: 08647-221123. చిత్తూరు: 15-359, చామంతిపురం, వేలూరు రోడ్. ఫోన్: 91333 23018.

Customer Care
90 99 999 916
BIS 916 హాల్‌మార్క్
లక్షలాది డిజైన్లు!



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-1-2023 గురువారం సంపుటి : 28 సంచిక : 356, పేజీలు : 12 వెల : 6.50


తూర్పు లద్దాఖ్‌లో 26 గస్తీ పాయింట్లు కోల్పోయాం

బిజెపి ఓటమి అనివార్యం త్రిపుర మాజీ సిఎం

5లో

రిపబ్లిక్ డే శుభాకాంక్షలు



గణతంత్ర దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా॥ గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

## గణతంత్ర రాజ్యంలో అద్భుత ప్రగతి

### రాష్ట్రపతి ద్రౌపదిముర్ము



**న్యూఢిల్లీ, జనవరి 25:** ఒకప్పుడు పేదరికం, నిరక్షరాస్యత నిండిన దేశంగా పేరున్న భారత దేశం ఇప్పుడు ప్రపంచ వేదికపై ఆత్మవిశ్వాసం నిండిన దేశంగా పరివర్తన చెందిందని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. భారత్ పరివర్తన వెనుక రాజ్యాంగ నిర్మాతల సమిష్టి కృషి ఉన్నదని ఆమె గుర్తు చేశారు. వారి మేధో మార్గదర్శనం లేకపోతే ఈ ప్రగతి సాధ్యమయ్యేది కాదన్నారు. 74వ గణతంత్ర వేడుకల సందర్భంగా ఆమె ≫7

## వికసించిన పద్మాలు

### 106 మందికి పద్మ అవార్డులు

ఆరుగురికి పద్మవిభూషణ్

9 మందికి పద్మభూషణ్

91 మందికి పద్మశ్రీ

తెలుగు రాష్ట్రాల నుంచి 12మందికి..



సంకురాత్రి చంద్రశేఖర్, చిన్న జీయర్, ఎంఎం కీరవాణి

**న్యూఢిల్లీ, జనవరి 25:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలు రంగాల్లో విశిష్ట కృషి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించింది. ఈ ఏడాది మొత్తంగా 106 మందికి పద్మ అవార్డులను ప్రకటించింది. వారిలో ఆరుగురికి పద్మ విభూషణ్, 9మందికి పద్మభూషణ్, ≫7

## 17 రాష్ట్రపతి పతకాలు

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్త ప్రతినిధి:** రిపబ్లిక్‌డే సందర్భంగా ఏపీ పోలీసుకు రెండు రాష్ట్రపతి విశిష్ట సేవా అవార్డులతో పాటు,15 ప్రెసిడెంట్ పోలీసు మెడల్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డులు దక్కాయి. తెలంగాణాకు రెండు ప్రెసిడెంట్ పోలీసు మెడల్ విశిష్ట సేవా అవార్డులు,13 ప్రెసిడెంట్ పోలీసు మెడల్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఇక తెలంగాణా రాష్ట్రానికి 15 విశిష్ట పోలీసు పతకాలు దక్కాయి, అందులో రెండు విశిష్ట సేవా పతకాలు లభించాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి అదనపు డీజీ అతుల్ సింగ్, 6వ బెటాలియన్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకటరావు,తెలంగాణ నుంచి అదనపు డీజీ అనిల్ కుమార్, 12వ బెటాలియన్ అదనపు కమాండెంట్ బృంగి రామకృష్ణ రాష్ట్రపతి పతకాలు అందజేసారు.

# జిల్లా కేంద్రాల్లో వెటర్నరీ క్లినిక్కులు



బుధవారం సంచార పశువైద్యశాలలను జెండా ఊపి ప్రారంభిస్తున్న సీఎం జగన్

విజయవాడ, పులివెందులల్లో పశు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్

రూ.20.69 కోట్లతో సంచార పశు వైద్యశాలలు: సీఎం జగన్

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి కీలకమైన వ్యవసాయ అనుబంధరంగం పాడి పరిశ్రమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఈ పరిశ్రమను దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దే క్రమంలో పశు సంరక్షణకు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నట్లు వివరించారు. విజయవాడ,పులివెందులల్లో రెండు పశు సూపర్ స్పెషాలిటీ హస్పిటల్స్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఆధునీక వైద్యసదుపాయాలతో వెటర్నరీ ఆస్పత్రులు అందుబాటులోకి వస్తాయన్నారు. పశువులకు మంచి ఆరోగ్య వసతులను కల్పించే క్రమంలో ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.20.69 కోట్లుతో సంచార పశువైద్యశాలలను ఏర్పాటు చేసామ న్నారు. ఇప్పటి వరకు తొలివిడుతలో రూ.129.07 కోట్లు వ్యయంతో 175 పశుసంచారవైద్యశాలలు(అంబులెన్స్‌లు) అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. తద్వారా 1,81,791 పశువులను ప్రాణాపాయం నుంచి రక్షించి 1,26,559 పశుపోషకులకు లబ్ది కల్పించామన్నారు. బుధవారం సీఎం జగన్ తన మజిలీ కార్యాలయం నుంచి పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు, వ్యవసాయ మిషన్ ఉపాధ్యక్షుడు నాగిరెడ్డితో కలిసి నీలిరంగుజెండాను ఊపి165 సంచార పశువైద్యశాలలను ప్రారంభించారు. అవి ఆ వెంటనే తమ నిర్దేశిత జిల్లాలకు బయలు దేరాయి. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని రీతిలో పశుసంచార వైద్యశాలలు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు. అనారోగ్యానికి గురైన పాడిపశువులకు వాటి రైతుల ఇంటి వద్దకే సంచార వైద్యశాలలు వచ్చి వైద్యసేవలు అందిస్తాయన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు చొప్పున పశు అంబులెన్స్‌లు అందుబాటులో ఉంటా యన్నారు. రెండవ దశలో పశు అంబులెన్స్‌ల కోసం రూ.111.62 కోట్లు వ్యయం చేసారన్నారు. అనారోగ్యం, ప్రమాదానికి లోనైన ఇబ్బంది పడుతున్న పశువులకు వెటర్నరీ ఆస్పత్రికి తీసుకుని వెళ్ళే సమయానికికే ఈ సంచార వైద్యశాలల్లో ప్రాథమిక వైద్యం అందుతుందన్నారు. ఒక పశువైద్యుడు, వెటర్నరీ డిప్లొమో చేసిన సహాయకుడు. అవసరమైే సేవా సహాయం అందించే వాహన చోదకుడు ఉంటారన్నారు. 20 రకాల పేడ సంబంధిత పరీక్షలు,15 రకాల రక్తపరీక్షలు చేసేం దుకు సూక్ష్మదర్శినితో కూడిన చిన్నప్రయోగశాల ఈ ≫7



బుధవారం హైదరాబాద్‌లో తల్లిదండ్రులకు ప్రణమిల్లి యాత్రకు బయలు దేరుతున్న లోకేష్

## తల్లిదండ్రులకు ప్రణమిల్లి యాత్రకు లోకేష్

తిలకం దిద్ది హారతి ఇచ్చిన బ్రాహ్మణి

ఆశీస్సులు అందజేసిన బాలకృష్ణ కుటుంబ సభ్యులు

జూబ్లీహిల్స్ నివాసం నుంచి ఎన్టీఆర్ ఘాట్‌కు వరకు బైక్ ర్యాలీ

7లో

## ఎస్సీ, ఎస్టీలకు సంపూర్ణ సాధికారత

నిలిచిపోయిన ప్రతిపథకాన్ని పునరుద్ధరిస్తాం

సబ్‌ప్లాన్ అమలుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

రాష్ట్రస్థాయి సదస్సులో జనసేన అధినేత పవన్‌కల్యాణ్

**గుంటూరు, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ, ఎస్టీల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేకంగా ఉపప్రణాళిక చట్టం తీసుకొచ్చి అందరికీ మార్గదర్శకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచిందని, పదేళ్ల తర్వాత ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసి, ఆ చట్టం ముఖ్యోద్దేశ్యాన్ని నీరుగార్చారని మాట్లాడుకోవాల్సి రావటం దురదృష్టకరమని ఎస్సీ,ఎస్టీ వర్గాల మేధవులు, జనసేన నేతలు పేర్కొన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుపై వైకాపా సర్కారు వివక్ష అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు వక్తలు మాట్లాడారు. ఎస్సీ కార్పొరేషన్‌ను పరిపుష్టం చేయటం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్ప, ఆయా వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ముందడుగు వేస్తామని ఈ చర్చ సందర్భంగా స్పష్టం చేశారు. గిరిజనుల సంక్షేమ, అభ్యున్నతికి ప్రణాళికాబద్దమైన కార్యక్రమాలు చేపట్టటంతోపాటు ఐటిడిఏలకు పూర్వవైభవం తీసుకురావటాన్ని బాధ్యతగా తీసుకుంటా మన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు కాలపరిమితిని మరో పదేళ్లుపెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావటం ఒక కంటితుడుపు చర్యగానే ఈ సమావేశం భావిస్తోందని పేర్కొన్నారు. సమగ్ర ప్రణాళిక తయారీ,నిధుల కేటాయింపు వినియోగంపై దృష్టిసారించి నిర్దిష్ట మైన కార్యాచరణతో పూర్తిస్థాయి ప్రత్యేక నిధి చట్టంగా రూపొందించాలని జనసేన పార్టీ ఎస్సీ, ఎస్టీ పక్షాన తీర్మానిస్తున్నట్టు పేర్కొన్నారు.

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ, ఎన్ని గొప్ప చట్టాలు, సంస్కరణలు తీసుకొచ్చినా,ఆచరణలో పెట్టే వ్యక్తికి హృదయం లేనపుడు ఎన్ని చట్టాలు చేసినా వృదాయేఅని అన్నారు. దాదాపు 22 శాతం ఉన్న ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలు ఇప్పటికే నిధులు కోస ందేహి అంటూ అడుక్కోవటం బాధాకరమని అన్నారు. అణగారిన వర్గాలు ఆశింఇచే స్థాయి నుంచి శాసించేస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.. జనసేనపార్టీ అధికారం లోకివస్తే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టంలో ఉన్న లోపాలను సవరించి సబ్‌ప్లాన్‌నిధులను దళిత, గిరిజనుల సంక్షేమానికి, అభ్యున్నతిఅకి ఖర్చుచేస్తామని హామీ ఇచ్చారు. గతంలో విదేశాలకు వెళ్లినపుడు తెల్లతోలు లేని కారణంగా వివక్షతకు గురయ్యానని, విమానంలో నీళ్లు ఇవ్వమని అడిగినా ఒక బ్రిటీష్ మహిళపట్టించుకోలేదని అన్నారు.. పైలట్‌ను పిలిచి మందలించటంతో ఆమె క్షమాపణ చెప్పిందన్నారు. మరో భారతీయ ప్రయాణికులకు ఇలాంటి పరిస్థితి రానివ్వకూడదని ఆ రోజు నేను అలా చేయాల్సి వచ్చిందన్నారు.



**పారద్శకంగా అమలు చేస్తాం**

జగన్‌రెడ్డి జైలుకు వెళితే ఆయన కోసం ప్రార్థనలు, ఉపవాసదీక్షలు చేశారని, మీకుటుంబంలో వ్యక్తిగా భావించి మీరు అంతచేస్తే ఆయన అండగా నిలబడకపోగా ఎస్సీ, ఎస్టీలపైనే అట్రాసిటీ కేసులు పెట్టారని అన్నారు. ఎంతసేపు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు చేయాలనే కోణంలోనే మన పోరాటం ఉంది తప్ప, అధికారానికి చేరువవ్వాలనే ఆలోచన లేదని పవన్‌కల్యాణ్ స్పష్టంచేశారు. ఆకోణంలో ఆలోచించనంత కాలం మన పరిస్థితుల్లో మార్పు రాదని అన్నారు. జనసే అధికారంలోకి వస్తే అద్భుతాలు చేస్తామని చెప్పం కానీ, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను పారదర్శకవంగా అమలు చేస్తామన్నారు. చట్టంలో లోపాలను సవరించి నిధులు దారి మళ్లకుండా చూస్తామన్నారు. కృష్ణాజిల్లాకు ఎన్టీఆర్‌పేరు పెట్టినపుడు, కోనసీమ జిల్లాకు అంబేద్కర్‌గారి పేరు పెట్టం తప్పు అన్పించలేదు కానీ పెట్టి నాయకుల ఉద్దేశ్యం కులాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవాలని చూడటమే అన్నారు. వారిపాచికలు పారకుండా సంయమనం పాటించానని అన్నారు. శాసనసభలోఎంతోమందిఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు ఉన్నారని, నిధుల మళ్లింపుపై ఒక్కరూ కూడ బలంగా మాట్లాడరని అన్నారు..

**ప్రభుత్వ వృధా ఖర్చులు రూ.21,500 కోట్లు:** దామాషాపద్ధతిలో బడ్జెట్ కేటాయింపులు ఉండాలని, మేం ఎంతో మాకు అంత..రాష్ట్రంలో ≫7



పి.వెంకటజ్యోతిర్మయి, వి.గోపాలకృష్ణ

## హైకోర్టుకు కొత్తగా ఇద్దరు జడ్జిలు

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. ప్రస్తుతం న్యాయాధికారులుగా పనిచేస్తున్న పి.వెంకట జ్యోతిర్మయి, వి.గోపాలకృష్ణారావులకు హైకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పించాలని భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో సమావేశమైన కొలిజియం నిర్ణయం తీసుకుంది. వారిని న్యాయమూర్తులుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కొలిజీయం సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదనను పరిశీలించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇద్దరు న్యాయమూర్తుల నియామకానికి ఆమోదం తెలిపారు. ఇందుకు సంబంధించిన న్యాయశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. త్వరలో వీరితో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత కుమార్ మిశ్రా ప్రమాణ స్వీకారం చేయిస్తారు. 37మంది న్యాయమూర్తులు ఉండాల్సిన ఏపీ హైకోర్టులో జనవరి1వ తేదీ నాటికి 30 మంది సేవలందిస్తున్నారు. ఖాళీగా ఉన్న ఏడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఇద్దరి నియామకానికి కేంద్రం ఆమోదముద్ర వేయడం ≫7



మృతిచెందిన మణికంఠ(ఫైల్)

## సెల్ఫీ మోజులో పాము కాటుకు బలి

**కందుకూరు(నెల్లూరు), జనవరి25,ప్రభాతవార్త:** సెల్ఫీ మోజులో పాముతో పరాచకాలు ఆడుతూ ఓ యువకుడు పాముకాటుకు బలైయ్యాడు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరులో బుధవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. పామును మెడలో వేసుకొని శివుడిలా ఫోజులు ఇచ్చే ప్రయత్నంలో ఆ యువకుడు ప్రాణాలు పోగొట్టుకున్నాడు. ప్రత్యక్ష సాక్షుల కతనం మేరకు ప్రకాశం జిల్లా తాళ్లూరుకు చెందిన మణికంఠ రెడ్డి కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డులో ఓ జ్యూస్ షాపు నిర్వహి స్తున్నారు. ఆయనకు సెల్‌ఫోన్లో సెల్ఫీలు తీసుకునే ఆనవాయితీ ఉంది. 22ఏళ్ల ఆ యువకుడు తన షాపు ముందుకు ఓ పాములుఆడించే వ్యక్తి వచ్చారు. ≫7

## పారిశ్రామికవేత్తలే బ్రాండ్ అంబాసిడర్లు

### రాష్ట్ర భవిష్యత్తుని మార్చే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు: మంత్రి గుడివాడ అమర్నాథ్



బుధవారం గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుపై చర్చిస్తున్న మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం , జనవరి 25, ప్రభాతవార్త:** జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు రాష్ట్ర భవిష్యత్తును మారుస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అన్నారు మార్చి మూడు నాలుగు తేదీలలో విశాఖలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు ఏర్పాట్లను మంత్రి అమర్నాధ్ పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు బుధవారం పరిశీలించారు. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుప్రధాన వేదికను ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా బీచ్ రోడ్డులో ఎంజీఆర్ పార్క్‌లో సదస్సుకు వచ్చే అతిథులకు డిన్నర్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ఆ ప్రాంతాన్ని కూడా వీరు పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో జిల్లా స్థాయి అదికారులతో సమావేశమమై సదస్సు నిర్వహణకు చేపట్టాల్సిన చర్యలు గురించి చర్చించాల్సిన చర్యల గురించి చర్చించారు. ఆ తర్వాత విశాఖ జిల్లాతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో మంత్రి అమర్నాధ్ కరికాల వల్లవన్ సమావేశమై గ్లోబల్ ఇన్వెస్టె మ్రంట్ సదస్సును ఏ విధంగా విజయవంతం చేయాలన్నా విషయమై వారికి వివరించారు. ఈసందర్భంగా పలువురు పారిశ్రామిక వేత్తల నుంచి వీరు సలహాలు,సూచనలు కూడా తీసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్నాధ్ మాట్లాడుతూ కోవిడ్ కారణంగా గత రెండేళ్లుగా ఇన్వెస్ట్మెంట్ సదస్సులు నిర్వహించలేకపోయామని గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు ద్వారా రాష్ట్రంలో ఉన్న వనరులు మానవ వనరులను ప్రపంచ పారిశ్రామికవేత్తలకు చూపించాలన్నది ప్రదానోద్దేశం ≫7



పులివెందులకు వచ్చిన సీబీఐ అధికారులు

## ఎంపి అవినాష్ రెడ్డికి మరోసారి సిబిఐ నోటీసులు

**పులివెందుల, జనవరి 25, ప్రభాతవార్త :** దివంగత మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి బుధవారం పులివెందులలోని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి సీబీఐ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈనెల 28న విచారణకు హాజరు కావాలని సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి సోమవారం సీబీఐ అధికారులు ఎంపీ నివా సం చేరుకుని మంగళవారం 23న హైదరాబాదులోని సీబీఐ కోర్టు నందు, 24న ≫7

వార్త

మనుషులు తమ తండ్రి మరణాన్ని మరచిపోయినంత తేలికగా తమ వారసత్వపు ఆస్తి కోల్పోవడాన్ని మరచిపోలేరు.

-మాకియవెల్లి

# అసమానతల్లో ప్రజారోగ్యం!


జనారోగ్యమే జాతిమహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు. వెచ్చిస్తూనే ఉన్నారు. అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యలగూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటి పోయినా నేటికీ దేశ ప్రజలందరికి కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఇప్పటికీ స్వతంత్ర భారతావనిలో కనీస వైద్యసదుపాయాలు సకాలంలో అందక ప్రాణాలు కోల్పోతున్న అభాగ్యులు ఎందరోఉన్నారు. ఎప్పటికప్పుడు పాలకులు వైద్యసదుపాయాల గూర్చి హామీలమీద హామీలిస్తున్నా ఆస్పత్రులను నెలకొల్పి డాక్టర్లను సిబ్బందిని నియమిస్తున్నా ఆశించినమేరకు ప్రయోజనం చేకూరడం లేదు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలోని వైద్యం ప్రజలకు అంత దగ్గర కాలేకపోతున్నది. మరొకపక్క ప్రైవేట్‌రంగం విజృంభించిపోతున్నది. ఫలితంగా ప్రజారోగ్యం అసమానతల ఊబిలో దిగబడిపోతున్నదనే చెప్పొచ్చు. ఇక ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. అయితే కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపైకి వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. అవన్నీ కలిసి ప్రజారోగ్యాన్ని కోలుకోకుండా చేస్తున్నాయి. ఇందులో కొన్నివ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవ జాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరు అని తేడాలేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా కొత్త కొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాదిమంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. మొన్నటివరకు ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా భారత్‌లో కాస్త శాంతించినా ఆ ప్రభావం నుంచి ఇంకా లక్షలాది మంది కోలుకోలేదనే చెప్పొచ్చు. చైనాలో మళ్లీ విజృంభించిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. భారత ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. అయితే ఇలాంటి విపత్తులను ఎదుర్కొనే విషయంలో భారత్ విఫలమవుతుందనే చెప్పొచ్చు. మొన్నటి కరోనా మూడు దశల్లో కూడా సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోయారు. అందుకు కారణం ప్రధానంగా మౌలిక వసతుల కొరత కొట్టొచ్చినట్టు వెలుగుచూసింది. ప్రాణవాయువు లాంటివి కొరత ఏర్పడి అనేక మంది ప్రాణాలు కోల్పోయారంటే వ్యవస్థలో ఎంత డొల్లతనం ఉందో అర్థమవుతున్నది. ముందస్తు ప్రణాళిక లేకపోవడం, అవసరం మేరకు నిధులు కేటాయించకపోవడం వీటన్నింటిని మించి డాక్టర్లు, సిబ్బంది కొరత ప్రజారోగ్యాన్ని విలవిల్లాడిస్తున్నాయి. ఈ పరిస్థితులను అధిగమించేందుకు ఇప్పటికే సమగ్రమైన, సమర్థవంతమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ప్రజారోగ్యసంరక్షణ వ్యవస్థ ఎంతబలహీనంగా ఉందో మొన్నటి కరోనా సమయంలో బయటపడింది. ఆస్ట్రేలియా, బ్రిటిష్ వంటి దేశాల్లో ప్రజారోగ్యసంరక్షణ భారమంతా ఆ ప్రభుత్వాలే భరిస్తున్నాయి. ఇక జపాన్, చైనా వంటి దేశాలు ప్రైవేట్ బీమా సంస్థలపై ఆధారపడి ఉన్నాయి. భారత్‌లో స్వాతంత్ర్యానంతరం ప్రజారోగ్యానికి సంబంధించి మూడు జాతీయ విధానపత్రాలు బయటకువచ్చాయి. మొదటిది 1983, రెండోది 2002, మూడోది 2017లో ప్రకటించారు. ఈ విధానాల వల్ల కొంతప్రయోజనం చేకూరిందనే చెప్పొచ్చు. ప్రభుత్వరంగంలో ఎన్నో వైద్యవిద్యాసంస్థలకు శ్రీకారం చుట్టారు. దేశంలో అత్యున్నత వైద్య సేవలు అందిస్తున్న సంస్థలుగా పేరుగడించిన ఎయిమ్స్ లాంటివి అలా వెలుగులోకి వచ్చినవే. కానీ నాలుగు దశాబ్దాల కాలంగా ఈ క్రియాశీలక బాధ్యతను పాలకులు విస్మరించారనే చెప్పొచ్చు. లాభార్జనే ధ్యేయంగా నడిచే ప్రైవేట్ వైద్యసంస్థలకు ఈ బాధ్యతను ధారాదత్తం చేశారు. దీంతో ప్రైవేట్ రంగంలో వైద్యం ఒక వ్యాపారంగా రూపాంతరం చెందింది. గత రెండు, మూడు దశాబ్దాలుగా ఊహించని రీతిలో ప్రైవేట్‌రంగంలో విద్యావ్యాపారం పెరిగిపోయింది. సామాన్యులకు అందుకోలేనంతగా ప్రైవేట్ వైద్యం చేరుకున్నదనే చెప్పొచ్చు. భారత్‌లో ఆరోగ్యసంరక్షణ మీద ప్రభుత్వ వ్యయం స్థూలదేశీయోత్పత్తిలో (జీడీపీ) కేవలం 1.3శాతమే. గ్రామాల్లో 14.1శాతం, పట్టణాల్లో 19శాతం మాత్రమే ఏదోఒక ఆరోగ్యబీమా సదుపాయం ఉందని జాతీయ సర్వే కార్యాలయం నిగ్గుతేల్చింది. నాలుగేళ్ల క్రితం అధికారిక లెక్కల ప్రకారమే ప్రజలు తమ వైద్యం ఖర్చులో 63శాతాన్ని సొంతంగానే భరిస్తున్నారు. ఇతర దేశాలతో పోలిస్తే ఈ వ్యయం జపాన్, న్యూజిలాండ్‌లలో 13శాతం, ఆస్ట్రేలియాలో 18శాతం, అమెరికాలో 11శాతం మించడం లేదని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాల మేరకు జనాభాలో ప్రతి వెయ్యి మందికి ఒక వైద్యుడుఉండాలి. భారత్‌లో పదహారు వందల యాభైఐదు మందికి ఒక వైద్యుడు ఉన్నట్లు లెక్కలు తేలుతున్నాయి. సిబ్బంది కొరత కూడా తీవ్రంగానే ఉంది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా భారత్‌లో వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. దేశంలోని మధ్య, దిగువతరగతి వర్గాల ప్రజలను వ్యాధుల నుంచి తద్వారా పేదరికం నుంచి కాపాడగలిగినవారవుతారు.

దున్నేటప్పుడు దూడల్లోను, మేసేటప్పుడు ఎద్దుల్లోను అన్న లోకోక్తి మానవుల పట్ల అక్షరాలా నిజం.



యార్లగడ్డ రంగనాయకుల చౌదరి


ప్రపంచంలో ప్రతి మనిషీ ఏదో ఒక విధంగా పనికి వస్తాడు. ప్రతి జీవితానికి ఓ అర్థం, పరమార్థం విధిగా ఉంటాయి.



నథానియల్ హాథోర్న్

# దేశ సార్వభౌమత్వ పరిరక్షణ సమిష్టి బాధ్యత

*ప్రజాస్వా మ్యం పరిహాసప్రాయంగా మారితే ఆ తప్పు రాజ్యాంగానిదా? ప్రజలదా? పాలకులదా? ఎవరిది? రాజ్యాంగం వలన ఏర్పడిన వ్యవస్థలు విధ్వంసమైతే ప్రజాస్వామ్య మనుగడ సాగించలేదు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు.ప్రజలనిర్ణయమే శిరోధార్యం. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే మనకోసం మనం రూపొందించు కున్న నియమాలను పాటించాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగంలో సవరణలు అవసరమే. మెజారిటీ, మైనారిటీ అనే బేధం లేకుండా అందరికీ రాజ్యాంగ పరిధిలో సమాన హక్కులు, అవకాశాలు లభించాలి. భారత గణతంత్ర దినోత్సవం భారతీయ పౌరుల్లో దేశం పట్ల దేశభక్తి భావాన్ని కలిగించాలి. దేశం పట్ల తమ బాధ్యతను గుర్తు చేయాలి.*



సుంకవల్లి సత్తిరాజు

భిన్న వైరుధ్యాలు గల భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శించి, సమైక్యతావాదంతో సార్వభౌమత్వ పరిరక్షణకు కట్టుబడి సౌభ్రాతృత్వంతో మెలగడం ప్రపంచానికి ఆదర్శణీయం. ఇలాంటి ఏకత్వం మరే దేశంలోనూ లేదు. అనేకమైన చట్టబద్ధమైన వ్యవస్థలు, అనాదిగా భారతీయ సమాజంలో వేళ్లూనుకున్న విలువలు, భారతీయులను సమైక్యంగా ఉంచగలుగుతున్నాయి. విలువలతో వికసించిన దేశం, విద్యలతో విరాజిల్లిన దేశం, ఆదర్శాలతో అలరించిన దేశం, సిరులతో తులతూగిన దేశం భారతదేశం. ఇది కాదనలేని సత్యం. ఇది ఒక కర్మభూమి, ధర్మభూమి. మహోన్నతమైన ఆదర్శాలను మేళవించుకుని, విశిష్టమైన సిద్ధాంతాలను రంగరించుకుని, త్యాగాల పునాదులపై నిర్మితమైన సుందరమైన భారతావనిలో కోట్లాదిమంది భారతీయులు ప్రజాస్వామ్య ఛత్రం కింద పదిలంగా మనగలగడం ఒకవరం. పరాయి పాలకుల దుర్నీతికి బలై, శతాబ్దాల పరపీడనలోమగ్గి, స్వతంత్ర భావాలతో, స్వేచ్ఛా విహంగాల్లా జీవించాలని తపించి, ఎన్నో అవమానాలను భరించి, అలుపెరగని పోరాటాలతో, వెన్ను చూపని ధైర్య స్థైర్యాలతో, ఎంతోమంది వీరుల రక్త తర్పణంతో పునీతమై, మొక్కవోని త్యాగాలతో, సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఎట్టకేలకు భరతధాత్రి తెల్లజాతి కరకు దాస్య శృంఖలాల నుండి విముక్తి పొంది, స్వేచ్ఛా గీతిక ఆలపించింది. మనదేశాన్ని మనం పాలించుకోవడం చేతకాదని ఎద్దేవా చేసిన తెల్లదొరల అవహేళనల నుండి రగిలిన పౌరుషాగ్ని దేశ పాలన ఎలా సాగాలో భారతీయ మేధావుల మస్తిష్కాలను తీవ్రమైన ఆలోచనలకు ప్రేరేపించింది. ఒక మార్గాన్ని చూపించింది. తీవ్రమైన మేధోమథనం, రాజనీతిజ్ఞుల పట్టుదల కారణంగా రాజ్యాంగ సభ ఏర్పడింది. మన కోసం మనల్ని మనం పాలించుకోవడం కోసం, దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమత్వ పరిరక్షణకోసం పటిష్టమైన నియమ నిబంధనలతో కూడిన ఒక బృహత్తరమైన కార్యాచరణకు రూపకల్పన జరిగింది. దివ్యమైన దేశం కోసం భవ్యమైన రూపం ఏర్పడింది. అదే కోటాను కోట్లమంది ఆశలకు, ఆశయాలకు ప్రతిరూపం. అదే భారత రాజ్యాంగం. ప్రజల కోసం, ప్రజాశ్రేయస్సు కోసం, దేశ ప్రగతికోసం, దేశ పరిరక్షణ కోసం అనేక వ్యవస్థలు పురుడుపోసుకున్నాయి. ఇవన్నీ రాజ్యాంగ పరిధిలో పనిచేసే యంత్రాంగాలు. ఒక కుటుంబం సక్రమంగా నడవాలంటే ఆ కుటుంబానికి ఒక పెద్ద అవసరం. కుటుంబ శ్రేయస్సు కోసం కొన్ని నియమాలు అవసరం. ఒక దేశాన్ని నడిపించడానికి ఎంతటి బృహత్తరమైన యంత్రాంగం అవసరమో వేరే చెప్పనక్కర్లేదు. భిన్న సంస్కృతులతో, విభిన్నమైన భౌగోళిక వ్యత్యాసాలతో, భిన్నమైన భాషలతో, పలు మతాలతో, కూడిన సువిశాలమైన దేశాన్ని కాపాడడం కోసం ఒక మార్గ నిర్దేశకత్వం అవసరం. అలాంటి అవసరమే భారత రాజ్యాంగ రచనకు దారితీసింది. ప్రజాజీవితం సజావుగా సాగడానికి, ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రభుత్వాలు చట్టబద్ధంగా వ్యవహారించడానికి పటిష్టమైన ఏర్పాటుజరిగింది. అనేక నియమ నిబంధనలతో కూడిన ఒక పటిష్టమైన ఏర్పాటు రాజ్యాంగ రూపంలో ఏర్పడింది. మనం నిర్దేశించుకున్న నియమనిబంధనలను మనమే పాటించకపోతే మందలించి, శిక్షించి దారిలో పెట్టడానికి ఏర్పడిన చట్టబద్ధమైన వ్యవస్థలు రాజ్యాంగపరిరక్షణ బాధ్యతలు స్వీకరిస్తాయి. జనాభాపరంగా ప్రపంచంలో భారతదేశం అతిపెద్దదేశాల్లో ఒకటి. ఎన్నో రకాల వైరుధ్యాలు అగుపించే సువిశాలమైన భారతదేశాన్ని సమైక్యంగా ఉంచుతూ, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు నెలకొల్పబడిన రాజ్యాంగ పరిషత్ ముఖ్యఉద్దేశ్యం భారతదేశానికొక పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించడమే. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ స్వాతంత్ర్యానికి పూర్వంనుంచే పురుడుపోసుకుంది. దేశాన్ని పాలించడానికి ఒకపటిష్టమైన రాజ్యాంగం అవసరమని ఎంతోమంది మేధావులు సూచించిన ఫలితంగానే 1946 డిసెంబరు 6వ తేదీన రాజ్యాంగ సభ ఏర్పడింది. రాజ్యాంగ రచన కోసం ఎంతోమంది ప్రముఖులు అవిశ్రాంతంగా కృషిచేశారు.



నేడు గణతంత్ర దినోత్సవం

వీరిలో అంబేద్కర్‌పాత్ర అత్యంత కీలకమైనది. బ్రిటన్, అమెరికా, రష్యా, కెనడా, ఐర్లాండ్, జర్మనీలాంటి సుమారు 60 దేశాలకుపైగా రాజ్యాంగాలను పరిశీలించి, తీవ్ర కసరత్తు జరిపిన రాజ్యాంగసభ ఆయా దేశాల రాజ్యాంగాలలోని కొన్ని ముఖ్యమైన అంశాలను మన రాజ్యాంగంలో చేర్చడం జరిగింది. భారత ప్రజల విశాల ప్రయోజనాల కోసం జరిగిన సుదీర్ఘ కసరత్తు ఫలి తమే భారత రాజ్యాంగ ఆవిర్భావం. 1947 ఆగస్టు 15వ తేదీన భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. స్వాతంత్ర్యానంతరం ఎన్నో కుల, మత, ప్రాంత, భాష, సంస్కృతులకు సంబంధించి భిన్నవాదనలు, విభిన్న వైరుధ్యాలు గల భారతదేశాన్ని ఏకతాటిపై నడిపించడానికి ఒక శక్తివంతమైన రాజ్యాంగం తయారు చేయబడింది. పలువురు భారతీయ మేధావులు సభ్యులుగా గల రాజ్యాంగ రచనలో కీలకపాత్ర వహించిన అంబేద్కర్‌చరిత్రలో సువర్ణాధ్యాయం లిఖించుకున్నాడు. ఆయన ఆలోచనలకు ప్రతిరూపమే భారత రాజ్యాంగం. 165 రోజుల సమావేశాల్లో విస్తృత మేధోమథనం జరిపి, రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల నిర్విరామకృషి తర్వాత, 114 రోజులు శ్రమించి, చేతిరాతతో 22అంగుళాల పొడవు, 11 అంగుళాల వెడల్పు కలిగిన అతిపెద్ద భారత లిఖిత రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదం పొంది, 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది. సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశం ఆవిష్కరించబడింది. హిందీ, ఆంగ్లభాషల్లో రాయబడ్డ భారత రాజ్యాంగ లిఖిత ప్రతులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సురక్షితంగా ఉంచబడ్డాయి. భారత రాజ్యాంగంలో కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయవ్యవస్థ భారతదేశాన్ని ముందుకు నడిపించడానికి ఏర్పాటు చేయబడ్డ పటిష్టమైన యంత్రాంగాలు. ఇందులో ఏవ్యవస్థ పనిచేయకపోయినా ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుంది. ప్రజాస్వామ్యమనుగడే ప్రశ్నార్థకమవుతుంది. భారత ప్రజాస్వామ్యమనుగడకు ఈ మూడువ్యవస్థలు మూడుస్తంభాల వంటివి. 'మీడియా' నాలుగోస్తంభం లాంటిది. భారత పౌరులకు రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు ఇవ్వబడ్డాయి. దేశం పట్ల ప్రజలకున్న బాధ్యతలను గుర్తుచేసి, కార్యోన్ముఖులను చేయడానికి 1976 సంవత్సరంలో ప్రాథమికబాధ్యతలు కూడా ఇవ్వబడ్డాయి. భారతదేశంలోని పౌరులకు ద్వంద్వ పౌరసత్వంఉండదు. సమానత్వం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, మతస్వేచ్ఛ, దోపిడీకి వ్యతిరేకమైన హక్కులు, విద్యా, సాంస్కృతిక హక్కులు, రాజ్యాంగపరమైన పరిహారపు హక్కులతో పాటు, ప్రాథమికవిధులు కూడా పౌరులకు ఇవ్వబడ్డాయి. భారత దేశ సార్వభౌమత్వ పరిరక్షణకు, సమైక్యతకు పాటుపడాలని దేశ భద్రత విషయంలో ప్రతీఒక్కరూ తమవంతు బాధ్యతను విస్మరించరాదని, శాంతి, సామరస్యాలను కాపాడుతూ శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని, భారతదేశానికి సిరిసంపదలైన నదులు, సరస్సులను కాపాడుతూ, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేయాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి కర్తవ్యమని రాజ్యాంగం నిర్దేశిస్తుంది. జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించడమంటే దేశాన్ని గౌరవించడమేనన్న భావన ప్రతీపౌరుని ప్రాథమిక విధి. మన రాజ్యాంగంప్రతీవిషయంలో దేశక్షేమాన్ని, ప్రజల బాగోగులను దృష్టిలో ఉంచుకొని పకడ్బందీగా చట్టబద్ధమైన వ్యవస్థలు రూపొందించినా, రాజ్యాంగాన్ని అమలుపరచడంలో విఫలమైతే ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడుతుంది. ఇప్పటికే మన రాజ్యాంగానికి ఎన్నో సవరణలు జరిగాయి. కాలానుగుణంగా సవరణలు తప్పని సరి. అయితే రాజకీయ కారణాలతో రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విఘాతం కలిగించడం తగదు. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు సజావుగా ఉండకపోతే ఫెడరల్ స్ఫూర్తి దెబ్బతింటుంది. ప్రజాస్వామ్య ప్రక్రియ పరిహాసప్రాయంగా మారుతుంది. ఎన్నికల్లో అంగబలం, అర్థబలంతోపాటు మద్యం ఏరులై ప్రవహించడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమే. కుల, మత, ప్రాంతాలు, భాషా విబేధాలు ఓటర్లను శాసిస్తున్నాయి. ఇలాంటి అస్తవ్యస్త పరిస్థితులకు ఎన్నికల సంఘం అడ్డుకట్ట వేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యం మనుగడసాగిస్తుంది. రాజ్యాంగం పరిరక్షించబడుతుంది. ప్రజాస్వామ్యం పరిహాసప్రాయంగా మారితే ఆ తప్పు రాజ్యాంగానిదా? ప్రజలదా? పాలకులదా? ఎవరిది? రాజ్యాంగం వలన ఏర్పడిన వ్యవస్థలు విధ్వంసమైతే ప్రజాస్వామ్య మనుగడ సాగించలేదు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజలనిర్ణయమే శిరోధార్యం. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే మనకోసం మనం రూపొందించుకున్న నియమాలను పాటించాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగంలో సవరణలు అవసరమే. మెజారిటీ, మైనారిటీ అనే బేధం లేకుండా అందరికీ రాజ్యాంగ పరిధిలో సమాన హక్కులు, అవకాశాలు లభించాలి. భారత గణతంత్ర దినోత్సవం భారతీయ పౌరుల్లో దేశం పట్ల దేశభక్తి భావాన్ని కలిగించాలి. దేశం పట్ల తమ బాధ్యతను గుర్తు చేయాలి. ●

# అవినీతిని అంతమొందించలేరా?



పూసాల సత్యనారాయణ

అవినీతి అధికారులు భవనాలనే భోగి మంటలు పెడుతుంటే అగ్ని జ్వాలలు చెలరేగి అమాయకమైన మనుషులు సజీవ దహనం అవుతున్నారు. వరుస అగ్ని ప్రమాదాలతో భాగ్యనగరం చిగురుటాకులా వణికిపోతుంది. కూకట్‌పల్లిలో ఓ భవనం కుప్పకూలి ఇద్దరు కార్మికులు శిథిలాల కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. భవన స్లాబ్ నిర్మాణ సమయంలో సెంట్రింగు పనులు సరిగా చేయకపోవడం నాణ్యత డొల్లతనం వలన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కట్టిన అక్రమ నిర్మాణాలు అధికారులు ముందుగానే అడ్డుకొని ఉంటే ప్రాణాలు గాలిలో కలిసేవి కావు కదా. ఇటువంటివి పునరావృతం కాకూడదని ఉన్నతాధికారులు ఆదేశించి రెండు వారాలు తిరుగకముందే సికింద్రాబాద్‌లోని డెక్కన్ స్టోర్స్ దుకాణంలో షార్ట్ సర్క్యూట్‌తో భగ్గుమన్న మంటలతో బిల్డింగ్ దగ్ధమైంది. దట్టమైన పొగతో స్థానికులు ఉక్కిరిబిక్కిరిఅయ్యారు. ఇద్దరి వ్యక్తుల ఆచూకీ కూడా తెలియరావడం లేదు. ఇళ్ల మధ్య గోదాములకు, పరిశ్రమలకు, నిబంధనలకు విరుద్ధంగా అనుమతి ఇచ్చింది ఎవరు? అవినీతి అధికారులు కాదా! అగ్నికి ఆజ్యం పోసి వలస కార్మికులను సజీవ దహనం చేస్తున్నది ఎవరు? వీరంతా ఉగ్రవాదులను మించిన నేరస్తులు కాదా! కనురెప్పలు కాటేస్తే దిక్కెవ్వరు? దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకుంటున్న చందంగా ఉంది. ఈ తతంగమంతా. శతాబ్దాలుగా నడుస్తూనే ఉంది. ప్రభుత్వ కళ్లకు కంటివెలుగు కరువైందా! కఠిన చర్యలు ఎక్కడున్నాయి. అవినీతి అంతం చూస్తామని సవాలు విసిరిన మంత్రుల ప్రతిజ్ఞ ఏమైనట్టు? ఈ వరుస అగ్ని ప్రమాదాలకు కారకులెవరు? అంటే అవినీతి అధికారులని ఘంటాపథంగా చెప్పవచ్చు. నివాసాల మధ్య వ్యాపార కేంద్రాలు నెలకొల్పి అమాయక ప్రజలను బలి చేస్తున్నారు. నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం గమనించవలసిన విషయం. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడే హడావుడి చేసే అధికార యంత్రాంగం రెండు, మూడు రోజులు కనిపించి మళ్లీ వదిలివేయడం పరిపాటిగా మారింది. గ్రేటర్ అధికారుల లెక్కప్రకారం 30వేల వాణిజ్య భవనాలున్నాయి. ఇందులో ఫైర్ సేఫ్టీ ఉన్నవి 2500 మాత్రమే. 27వేలకుపైగా భవనాల్లో అధికారికంగా అగ్నిమాపక ఏర్పాట్లు లేవని తేలింది. వీటి సంఖ్య మరింత పెరుగుతూనే ఉంది. వెయ్యి చదరపు మీటర్లు నిర్ణీత అంతస్తులు దాటిన భవనాల్లో ఫైర్ సేఫ్టీ తప్పనిసరి. అధికారుల అవినీతి, నిప్పురగిల్చి శవాలను గుట్టలుగా పోగు చేస్తున్నారు. ఇది కరోనా కన్నా అతి ప్రమాదకరమైనది. దీనిని కూకటివేళ్లతో పెకిలించినప్పుడు మాత్రమే ఇటువంటివి పునరావృతం కావు. ఆ రోజులు రావాలంటే ప్రజలలో చైతన్యం రావాలి. ఓటు నోటుకు అమ్ముడుపోవద్దు. అప్పుడే పాలకుల భరతం పట్టవచ్చు. పెరుగుతున్న ధరలతో బతికిబట్ట కట్టే పరిస్థితి లేదు. ఇల్లు లేకుండా ప్రభుత్వం మరుగుదొడ్లు కట్టుకోమంటుంది. డబుల్ బెడ్‌రూమ్ పథకం చిరునామా లేకుండాపోయింది. ప్రభుత్వ ఉద్యోగులకు నెలసరి జీతాలు అందే పరిస్థితిలేదు. పట్టభద్రులైన నిరుద్యోగులు ఉద్యమాల బాటపడుతున్నారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, అంగ వికలురులు, పింఛన్లు అందక బతుకీడుస్తున్నారు. ఒక చోట ఆకలి చావులు, పనికిరాని మరోచోట కోట్లు కుమ్మరించే ఖర్చులు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాలలో తనసత్తా చాటి తెలంగాణ రాష్ట్రానికి 21 వేల కోట్ల రూపాయల పెట్టుబడి వరదలా పారేలా కృషి చేసింది రాష్ట్రఐటిశాఖ. అలుపెరుగని కృషితో దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో తెలంగాణ పేరు మార్మోగింది. అదే స్ఫూర్తితో మతాలకు అతీతంగా మానవీయ విలువలకు పెద్దపీట వేసి అవినీతికి ఆకలి చావులకు కళ్లెం వేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే దేశం అభివృద్ధి అన్ని కోణాలలో చిగురులు తొడుగుతుంది. ఆ మంచిరోజులు వస్తాయని ఆశిద్దాం. ●



# ప్రజావాక్కు



## సమీక్షలు, ఆదేశాలతో సరి?

రోడ్లపై సమీక్షలో ముఖ్యమంత్రిగారు యధావిధిగా ఫిర్యాదు వచ్చిన 60రోజుల్లోమరమ్మత్తులు చేయమనిఆదేశాలు ఇచ్చారు. గత మూడున్నర సంవత్సరాలుగా ఇలా ఆదేశాలు ఇవ్వడం, పత్రికల్లో పతాక శీర్షికలతో వార్త రావడం ప్రజలు చదువుకుని తరించడం జరుగుతూనేఉన్నాయి. రోడ్ల మరమ్మత్తులు మాత్రం అరకొర చేసి చేతులు దులుపుకుంటున్నారు. గడపగడపకు వస్తున్న ఎమ్మెల్యేలనడిగితే ఎదురు కేసులు పెడుతున్నారు. పత్రికల్లోవస్తేవాటికీ వక్రభాష్యాలుచెబుతున్నారు. అధికారులను అడిగితే ప్రతిపాదనలు పంపించామంటారు. అసలు పరిస్థితి ఏమిటంటే బిల్లులు చెల్లించకపోవడంతో టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు రావడంలేదు. నిధులన్నీ దారి మళ్లుతున్నాయి. ఎటుపోతున్నాయో కాగ్‌వారు అడిగినా చెప్పడం లేదు. ఈ ఆదేశాలు ఇవ్వడం చూస్తుంటే నా తప్పేమీ లేదన్నట్లుగా ఇస్తున్నారుకోవాలి. స్థూలంగా చెప్పాలంటే రోడ్ల మరమ్మత్తులు వినాయకుని పెళ్లి సామెతను గుర్తుకు తెస్తున్నాయి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## కాంపోనెంట్ నిధులకు చట్టబద్ధత

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కంపోనెంట్ నిధుల వినియోగానికి చట్టబద్ధత పదేళ్లపాటు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావడం హర్షణీయం. ఉప ప్రణాళికా నిధులకు 2013లో కల్పించిన చట్టబద్ధత ముగిసినందున అత్యవసర ప్రాతిపదికన ఆర్డినెన్స్ తీసుకురావడం ద్వారాచట్టం నిర్వీర్యం కాకుండా జాగ్రత్త పడినట్లయింది. శాసనసభ సమావేశాల్లోఅందుకు తగిన చట్టాన్ని ప్రవేశపెట్టి, ఆమోదం పొందేవరకూ ఈఆర్డినెన్స్ అమలులో ఉంటుంది. కేంద్రం బడ్జెట్ కేటాయింపుల్లో ప్రణాళిక, ఉపప్రణాళిక తరహా విభజనలకు మంగళం పాడినప్పటి నుండి కంపోనెంట్ నిధులుగా వ్యవహరిస్తున్నారు. ఏపేరుతో వ్యవహరించినా బలహీనవర్గాలకు జనాభా దామాషా పద్ధతిలో కేటాయింపులుండాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## మధ్యాహ్నభోజన నాణ్యత పెరగాలి

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమల్లో పలు అవకతవకలు జరుగుతున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయింది. భోజనం నాసిరకంగా ఉండటంతో చాలా మంది విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తీసుకు వస్తున్నట్లు గుర్తించారు. సమస్యకు మరో కోణం ధరలు పెరిగినా ప్రభుత్వం నిర్వాహకులకు ఆమేరకు పెంచకపోవడం, బిల్లులు చెల్లించకపోవడం ప్రధాన కారణాలు.

-ఎన్.రామయ్య, కృష్ణాజిల్లా

## ప్రజాధనం దుర్వినియోగం

అధికారంలోకి వచ్చిన నాటినుంచి రాష్ట్రప్రభుత్వం లెక్కలేనంత మంది సలహాదారులను నియమించి వారికి కేబినెట్ హోదా, భారీ పారితోషికాలు చెల్లించడం జరుగుతున్నది. ఈ నియామకాలనున్యాయస్థానం తప్పుపట్టినా, ఇంకా నియమిస్తూనే ఉన్నారు. అసలు ఎంతమంది సలహాదారులను నియమించారో వారి విధులేమిటో పాలకులకే తెలియని పరిస్థితి! వారు సలహాలు ఇచ్చిందిలేదు. పాలకులు పాటించిందీలేదు. ఈవిధంగా ప్రజాధనందుర్వినియోగం చేయడం పాలకులకుతగదు. కొంతమంది సలహాదారులు రాజ్యాంగేతర శక్తులుగా ప్రతివిషయంలో ప్రత్యక్షంగా జోక్యంచేసుకుంటున్నారు. ఇది చాలాప్రమాదకర పోకడ. రాష్ట్ర గవర్నర్ ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహించడం వారి రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ఉల్లంఘనగానే భావించాలి. ఇప్పటికైనా ఆర్థికభారందృష్ట్యా ఈసలహాదారులందరినీతక్షణం తొలగించాలి. ప్రజలు అధికారంఇచ్చారుఅని నైతిక, రాజ్యాంగ నిబంధనలకువిరుద్ధంగా పాలించాలనుకుంటే భంగపాటు తప్పదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## సరిహద్దుల్లో అప్రమత్తత అవసరం

చైనా, పాకిస్థాన్‌ల ఇటీవలి కవ్వింపుపోకడలను దృష్టిలో ఉంచుకొని సరిహద్దులలో మరింత నిఘానుఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయం. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇటీవల పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సమావేశంలో ప్రసంగిస్తూ ఏ సమయంలోనైనా దాడికి సిద్ధంగా ఉండాలని వారికి పిలుపు ఇచ్చారు. నిజానికి ఇప్పటివరకు ఏ దేశాధ్యక్షుడు కూడా ఇటువంటి బహిరంగ పిలుపు ఇవ్వలేదు. చైనా సైతం ఇప్పటివరకు పరోక్ష హెచ్చరికలు పంపినా తాజా ప్రకటన చూస్తుంటే ఈ కవ్వింపు ధోరణి తారాస్థాయికి చేరినట్లనిపిస్తోంది. భారత్‌ను వీలు చూసుకుని దెబ్బ కొట్టాలన్నది ఆయన ఆంతర్యం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఎపిలో కాంగ్రెస్ పుంజుకునేనా!


కొన్ని దశాబ్దాలపాటు ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ ఒక వెలుగు వెలిగింది. పటిష్ట పునాదులతో తిరుగులేని శక్తిలా ఉండేది. తెలుగుదేశం ఆవిర్భావంతో కాంగ్రెస్ పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. ఓటములూ మొదలయ్యాయి. అయినా కూడాకాంగ్రెస్ పార్టీ తన పట్టును కోల్పోలేదు. ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి గట్టిపోటీనిస్తుండేది. అలాంటిది ఎపి శాసనసభలో ఆపార్టీకి ఇప్పుడు ప్రాతినిధ్యమే లేకుండాపోయింది. ఎప్పుడూ ఇలానే ఉంటుందని చెప్పలేం. ఎప్పుడు ఏమి జరుగుతుందో ఎవరికి తెలియదు.

-మిథునం, హైదరాబాద్

# ప్రాణాలు తీస్తున్న 'గన్' కల్చర్

రావుశ్రీ

ఇటీవలకాలంలో అమెరికాలో గన్ కల్చర్ పెరిగి వేల సంఖ్యలో అమాయక ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గతసంవత్సరం 2022ల తుపాకీ కాల్పుల వలన మరణించిన వారి సంఖ్య దాదాపు 42వేల మంది. ఈ 2023లో ఈ 25 రోజుల్లో సుమారు 36 సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇది గర్హించదగ్గ విషయం. ముఖ్యంగా అమెరికా దేశం అమెరికన్లదే అనే భావన మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పాలనలో బాగా ప్రాచుర్యం పొందింది. పలువురి బుర్రలో బూజు పట్టినట్లు అతుక్కుని ఉంది. దీంతో కొంత మంది విచక్షణారహితంగా కాల్పులు జరిపి పలువురి విదేశీయుల ప్రాణాలు తరచూ తీసివేయడం జరుగుతుంది. ఇతర దేశాల ప్రజలు తమ దేశంలోకి విద్య, ఉపాధి కోసం వచ్చి స్థిరపడి, వారి అవకాశాలు దోచుకుని పోతున్నారు అని భావిస్తున్నారు. అందుచేతనే నలుగురు కూడుకున్న బహిరంగ ప్రదేశాల్లో, పాఠశాలల్లో, సినిమా, షాపింగ్ మాల్స్‌లో కాల్పులకు తెగబడుతున్నారు. ఈ దుష్ట సంస్కృతి పోవాలి. ముఖ్యంగా అమెరికన్ ప్రజల్లో వారి ఆలోచనల్లో మార్పు రావాలి. విదేశీయులపై విద్వేషభావం పోవాలి. అసలు అమెరికా దేశం ఏర్పాటే వలసవాదులపై ఆధారపడి ఉంది అనే చారిత్రాత్మక ఆధారాలు మరువరాదు. అనేక దేశాల నుంచి ముఖ్యంగా మెక్సికో, చైనా, ఆసియా, భారత్, ఇతర యూరోపియన్ దేశాల నుంచి వలస వెళ్లినవారి వలనే అనేక మంది మేధావులు అమెరికా వెళ్లి స్థిరపడటం వలనే ఈ రోజు అమెరికా అనేక రంగాల్లో అభివృద్ధి సాధించింది అనే వాస్తవాన్ని గ్రహించాలి. ఆర్థిక, రాజకీయ, క్రీడలు వంటి అనేక రంగాల్లో అమెరికా అభివృద్ధి సాధించుటకు వలసవాదులే అనే విషయం మరువరాదు. అయితే గత అమెరికా పాలకులు ప్రపంచ దేశాలు అన్నీ తమఆధీనంలో నడవాలి అనే సంకుచిత ధోరణితో ఇతర దేశాలపై వివిధ రకాల దాడులు, ఆంక్షలు విధించారు. అనేక దేశాల మధ్య చిచ్చు రేపినారు. ఆ మంటల్లో సేదతీరారు. క్యూబా, వియత్నాం, ఇరాన్, ఇరాక్ ఇలా అనేక దేశాలపై దండయాత్ర చేశారు. తాజాగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వెనుక ఉన్న దేశం కూడా అమెరికాయే అని జగమెరిగిన సత్యం. మరోవైపు తైవాన్ వైపు చేరి, చైనాను రెచ్చగొట్టే పరిస్థితి మనం చూస్తూనే ఉన్నాం. ఇలా ప్రపంచ దేశాలు అన్నియు తన కనుసన్నల్లో నడవాలి అనే దురాలోచనే నేటి ఈ అనాగరిక



కాల్పులకు పలువురు తెగబడటానికి కారణం. అందుకే పెద్దలు అంటారు. 'తల్లి చేలో మేస్తే పిల్ల గట్టున మేస్తదా' అని. పాలకులు ఇతర దేశాలపై విషం కక్కుతుంటే, ఆ దేశ ప్రజల ఆలోచనలు కూడా విషపు ఆలోచనలు. విద్వేష భావం కలిగి ఉంటారు అనే వాస్తవాన్ని ఇకనైనా పాలకులు గ్రహించాలి. అప్పుడు మాత్రమే ఈ గన్ కల్చర్ తగ్గుతుంది అని గ్రహించాలి. ఇతర దేశాల పౌరులతో, వారి స్వదేశీ పిల్లలు, పెద్దలకు కూడా ప్రమాదం పొంచి ఉంది అని మరువరాదు. ముఖ్యంగా తుపాకులు విచ్చలవిడిగా అందుబాటులో ఉండే విధానానికి స్వస్తి పలకాలి. పౌరుల్లో శాంతి, సహనంవంటి మంచిలక్షణాలు పెంచే విధంగా ప్రయత్నాలుముమ్మరం చేయాలి. చిన్నపిల్లల నుండి మానవతా విలువలు బోధించాలి. అసూయ, ద్వేషాలు పటాపంచలు చేయాలి. శారీరక మానసిక ఆరోగ్యంపై దృష్టిసారించాలి. హింసా, అశ్లీల మాధ్యమాల్లో పిల్లల నుంచి పెద్దలవరకూ దూరంగా ఉండే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. మద్యం, మత్తులపై నిఘా పెంచాలి. అప్పుడు మాత్రమే హింసాప్రవృత్తి విడనాడే స్వభావంవస్తుంది. ప్రభుత్వాల విధానాలు లోకసౌభాగ్యం కోసం పాటుపడే విధంగాఉండాలి. అంతేకానీ, ఇతర దేశాలు అన్నీ మేము చెప్పినట్లు నడవాలి అనే భావన తొలగించుకోవడం ద్వారానే అమెరికాలో హింసా ప్రవృత్తి తగ్గుతుంది అని గ్రహించాలి. అధికారుల్లో కూడా వివక్షత భావం పోవాలి. రెండు సంవత్సరాల క్రితం 'జార్జ్‌ఫ్లాయిడ్' మరణానికి కారణం జాతి వివక్షతే అని తేటతెల్లమైంది. చెప్పేది ఒకటి చేసేది మరొకటి అనే విధానానికి స్వస్తి చెప్పినప్పుడే అమెరికా మరింత తేజోవంతంగా వెలుగొందుతుంది. లేకపోతే ఇప్పటికే అమెరికాఅంటే చాలా దేశాల్లో వ్యతిరేక భావాలు కలిగి ఉన్నాయి. చైనా, ఉత్తర కొరియా, రష్యా వంటి అనేక దేశాలు అమెరికా విధానాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ధనం, బలం ఉందని నేనే పెద్దన్న అనే నియంతృత్వ భావనలు విడనాడితేనే ఆ దేశ భవిష్యత్తు బాగుంటుందనిపాలకులు గ్రహించాలి. ముఖ్యంగా ఆ దేశ ప్రజల్లో, పిల్లల్లో శాంతి, ఓర్పు, సహనం అవగాహన కల్పించాలి. సామాజిక మాధ్యమాల్లో హింసాప్రవృత్తి విడనాడే విధానాలు అమలు చేయాలి. తుపాకీ లైసెన్స్ మంజూరు కఠినతరం చేయాలి. ఎక్కడబడితే అక్కడ, ఎవరికిపడితే వారికి తుపాకీ అందే విధానాన్ని రద్దు చేయాలి. చట్టాల్లో మార్పులు చేర్పులు చేయాలి. ఇతర దేశాల ప్రజలకు భద్రత, సౌకర్యాలు కల్పించాలి. ముఖ్యంగా నేడు అధికారంలో ఉన్న జోబైడన్ ప్రభుత్వం ఈ పెరుగుతున్న గన్‌కల్చర్‌కి చెక్ పెట్టాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తూర్పు లద్దాఖ్‌లో 26 గస్తీ పాయింట్లు కోల్పోయాం



## కేంద్రానికి లేహ్ ఎస్‌పి నివేదిక - బఫర్‌జోన్ల పేరుతో ఆక్రమణకు చైనా యత్నం

**న్యూఢిల్లీ, జనవరి 25:** తూర్పు లద్దాఖ్‌లోని మొత్తం 65 గస్తీ పాయింట్లలో 26 కోల్పోయామని అక్కడి సీనియర్ అధికారి ఒకరు ప్రభుత్వానికి గత వారం నివేదిక అందించారు. ఈ విషయాన్ని జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. ప్రస్తుతం తూర్పు లద్దాఖ్ కారాకోరం పాస్ నుంచి చుమూర్ వరకు మొత్తం 65 పెట్రోలింగ్ పాయింట్లు ఉన్నాయి. వాటిలో భారత సాయుధ బలగాలు క్రమం తప్పకుండా గస్తీ నిర్వహించాలి. కానీ, 26 చోట్లకు మన బలగాలు వెళ్లలేకపోతున్నాయ్ని అని లేహ్ ఎస్పీ పిడి నిత్య కేంద్రానికి పంపిన నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదికను ఆమె గతవారం ఢిల్లీలో జరిగిన పోలీస్ అధికారుల సదస్సులో కేంద్రానికి సమర్పించారు. ఆ సదస్సులో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా, ఎన్ఎస్ఎ అజిత్ డోబాల్ కూడా పాల్గొన్నారు. భారత్ గస్తీ నిర్వహించలేకపోతున్న భూభాగాలను కలిపేసుకునేందుకు చైనా యత్నిస్తోందని ఆ నివేదికలో హెచ్చరించారు. ఆ ప్రాంతాల్లో బఫర్‌జోన్లను సృష్టించి సరిహద్దులను వెనక్కి నెడుతోందని పేర్కొన్నారు. అంగుళం తర్వాత అంగుళం ఆక్రమించే ఈ వ్యూహాన్ని సలామీ స్లైసింగ్ అంటారని నివేదికలో పేర్కొన్నారు. బఫర్ జోన్లలోని ఎత్తైన శిఖరాల్లో కెమెరాలు అమర్చి భారత దళాల కదలికల్ని పసిగడుతోంది. బఫర్‌జోన్‌లోకి మన బలగాలు ప్రవేశించగానే చైనా బలగాలు అభ్యంతరం చెబుతున్నాయి. ఆ ప్రదేశాలు తమ భూభాగాలని వాదిస్తున్నాయి. ఆ తర్వాత మరింత బఫర్‌జోన్ ఏర్పాటుకు యత్నిస్తున్నాయని నివేదిక పేర్కొన్నది. చైనా ఏకపక్షంగా సరిహద్దులను మార్చేందుకు యత్నిస్తోందని నెలరోజుల క్రితమే భారత్ ఆరోపించిన నేపథ్యంలో ఈ నివేదిక వెల్లడి కావడం గమనార్హం. గతేడాది డిసెంబర్ 9న భారత్..చైనా బలగాలు ఘర్షణ పడ్డాయి. గల్వాన్ ఘటన తర్వాత రెండు దేశాల బలగాల మధ్య జరిగిన పెద్ద ఘర్షణ ఇదే.

# భారత్ - ఈజిప్టు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం
## అయిదు ఒప్పందాలపై ప్రతినిధుల స్థాయిలో సంతకాలు



**న్యూఢిల్లీ, జనవరి 25:** రాజకీయ, భద్రత, రక్షణ, ఎనర్జీ, ఆర్థిక రంగాలకు సంబంధించిన అంశాలపై ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంపొందించే దిశగా బుధవారం భారత్-ఈజిప్టు దేశాలు అంగీకరించాయి. గురువారం జరిగే గణతంత్ర దినోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఈజిప్టు ప్రెసిడెంట్ అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసిని ప్రధాని నరేంద్రమోడీ స్వాగతించారు. ఉభయ దేశాల మధ్య ఉగ్రవాద దళాలు సైబర్ స్పేస్‌ను దుర్వినియోగం ద్వారా అంతకంతకు ముప్పు పెరుగుతున్నదని, ఉగ్రమూకలను, వారి కార్యకలాపాలను అంతమొందించేందుకు పరస్పర సహకారాన్ని మరింతగా దృఢపరుచుకునేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయని ప్రధాని మోడీ అన్నారు. ప్రధాని మోడీ, ఈజిప్టు ప్రెసిడెంట్ ఎల్‌సిసి నేతృత్వంలో ప్రతినిధుల స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చల్లో రాజకీయ-భద్రత సహకారం, ఆర్థిక కార్యకలాపాలు, శాస్త్రీయ భాగస్వామ్యం, సాంస్కృతి రంగం, ముఖాముఖి సంబంధాలు, అలాగే ప్రాంతీయ, ప్రపంచ అభివృద్ధి అంశాలు వంటివి ఎజెండాలో ఉన్నాయి. వీటిపై విస్తృతస్థాయిలో చర్చలు జరుగుతాయి. ఈజిప్టు-భారత్ మధ్య ఉన్న యేళ్లనాటి బంధానికి ప్రతీకగా ఈసారి భారత్‌లో నిర్వహిస్తున్న జి-20 సదస్సుకు ఈజిప్టును ప్రత్యేక అతిథిగా భారత్ ఆహ్వానించిందని ప్రధాని మోడీ తెలిపారు. తమ ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కింద రాజకీయ, భద్రత, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక అంశాల్లో సుదీర్ఘకాలం కొనసాగేలా సహకార వ్యవస్థను నెలకొల్పనున్నామని ప్రధాని మోడీ అన్నారు. ప్రత్యేకంగా రక్షణ, భద్రత రంగాల్లో ఇండో-ఈజిప్టు మధ్య సహకారం అపరిమితంగా ఉంటుందని ప్రధాని మోడీ ఈ సందర్భంగా ప్రకటించారు. తమ దేశానికి భారత్ నుంచి పర్యాటకులు ఎక్కువగా రావాలని కోరుకుంటున్నామని ఆ దేశ ప్రెసిడెంట్ ఎల్‌సిసి అన్నారు. తమ రెండు దేశాల మధ్య ప్రాచీనకాలం నాటి నాగరికతలు ఉన్నాయన్నారు. ఇదిలా ఉండగా, ప్రతినిధుల స్థాయి చర్చల సందర్భంగా ఉభయ దేశాల ప్రతినిధి బృందాలు సాంస్కృతిక, యువజన వ్యవహారాల్లో సహకారం, సైబర్ సెక్యూరిటీ, ఐటి, పౌర ప్రసారాలకు సంబంధించి ఐదు ఒప్పందాలపై సంతకాలు చేశాయి. సామాన్యుల జీవితాల్లో మెరుగుదలకు తోడ్పడేలా చిన్న, మధ్యతరహా పరిశ్రమల మధ్య డిజిటల్ సంబంధాలు పెంపొందేలా ఓ శాశ్వతమైన ఏర్పాటుకు నాంది పలకాలని తాను ప్రధానమంత్రి మోడీకి విజ్ఞప్తి చేస్తున్నానని ఈజిప్టు ప్రెసిడెంట్ ఎల్‌సిసి అన్నారు. ప్రస్తుత చర్చల్లో రక్షణ రంగంలో సహకారంపై చర్చలు కొనసాగుతున్నాయని, అందుకు ఉదాహరణే తమ సంయుక్త సైనిక విన్యాసాలని ఆయన అన్నారు. అలాగే ఇక్కడి హైదరాబాద్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసార భారతి, ఈజిప్టుకు చెందిన నేషనల్ మీడియా అథారిటీ మధ్య ఒప్పందంపై ప్రతినిధుల స్థాయిలో సంతకాలు జరిగాయి. తమ దేశాన్ని సందర్శించాల్సిందిగా ప్రెసిడెంట్ ఎల్-సిసి ప్రధాని మోడీని ఈజిప్టుకు ఆహ్వానించారు. అలాగే తమ రెండు దేశాల మధ్య వైమానిక అనుసంధానం దిశగా చొరవ చూపాలని కోరారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 102
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,206

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 102 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,206కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,547మంది కోలుకోగా 1922 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,737కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,075కి చేరగా, 79,88,545 మంది వరకు కోలుకున్నారు.

# 30 మంది సిబిఐ అధికారులకు రాష్ట్రపతి సేవాపతకాలు
## రాష్ట్రపతి చేతులమీదుగా అందుకోనున్న అధికారులు

**న్యూఢిల్లీ, జనవరి 25:** గణతంత్రదినోత్సవం సందర్భంగా కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐలోని 30 మంది అధికారులు అందుకోనున్నారు. అందులోనూ చిన్నారులపై లైంగికనేరాలు, మహంత్ నరేంద్రగిరి హత్యకేసు, లాలూప్రసాద్ యాదవ్‌కేసులను దర్యాప్తుచేసిన అధికారులకు పోలీస్ పతకాలు లభిస్తున్నాయి. సిబిఐలోని ఆరురు అధికారులకు రాష్ట్రపతి పోలీస్ మెడల్ లభిస్తోంది. 24 మందికి పోలీస్ మెడల్ లభిస్తోంది. వారికి మెరిట్‌సర్వీసెస్ కింద ఈపతకాలు లభిస్తున్నాయి. ఆన్‌లైన్ చిన్నారుల లైంగిక నేరాలు, పోర్నోగ్రఫీ వంటి వాటిపై దర్యాప్తుచేసిన జాయింట్ డైరెక్టర్ విప్లవ్ కుమార్‌చౌదరికి రాష్ట్రపతి పతకం లభించింది. మరో జాయింట్ డైరెక్టర్‌శరద్ అగర్వాల్‌కు సైతం రాష్ట్రపతి పోలీస్ పతకం లభించింది. ఆర్‌జెడి సుప్రీమో లాలూప్రసాద్‌యాదవ్; జార్ఖండ్‌జడ్జి ఉత్తమ్ ఆనంద్ హత్యకేసు, రెండేళ్ల చిన్నారి మృతికేసులు పర్యవేక్షించారు. డిఐజి గగన్‌దీప్ గంభీర్ నేషనల్ హైవే అథారిటీ అవినీతికేసులు పర్యవేక్షించారు. అగస్టా వెస్ట్‌ల్యాండ్ హెలికాప్టర్ల కొనుగోళ్లు, విజయ్‌మాల్యాకేసులు పర్యవేక్షించారు. జస్టిస్ ఎస్ఎన్ శుక్లాపై నమోదయిన కేసును కూడా ఈయనే పర్యవేక్షించారు. ఇక అదనపు ఎస్‌పిలు సత్య నారాయన్‌జాట్, తంగలియన్ మ3ఆంగ్, హెడ్‌కానిస్టేబుళ్లు అదూరామ్, గౌతమ్ చంద్రదాస్‌లు కూడా రాష్ట్రపతి విశిష్టసేవాపతకాలను అందు కుంటున్నారు.

# బిజెపి ఓటమి అనివార్యమే త్రిపుర మాజీ సిఎం సంచలన వ్యాఖ్యలు

**అగర్తలా, జనవరి 25:** త్రిపురలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. త్రిపురలోని జియానియా ప్రాంతంలో నిర్వహించిన సమావేశంలో త్రిపుర మాజీ సిఎం మాణిక్ సర్కార్ బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బిజెపి ఓటమి అనివార్యమేనని, ఈ ఎన్నికల్లో కాషాయ పార్టీని ఓడించేందుకు ఓటర్లు తమ తమ ప్రజాస్వామిక హక్కును జాగ్రత్తగా వినియోగించుకోవాలని కోరారు. గత అయిదేళ్ల పాలనలో బిజెపి ప్రతిపక్షాలను సమావేశాలు సైతం పెట్టించుకునేందుకు అనుమతించలేదన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో యుద్ధానికి సిద్ధంగా ఉన్న వ్యక్తులు మాత్రమే చరిత్ర సృష్టిస్తారని మాణిక్ వ్యాఖ్యానించారు. గత 58 నెలల పాలనలో అరాచకత్వంతో వ్యవహరించిన బిజెపి ఈ సారి త్రిపురలో అధికారంలోకి రాదన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతి చర్యల్ని అవలంభిస్తోందంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి రావాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఇప్పటికే ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలో పర్యటించారన్నారు. కానీ బిజెపి పాలనా వైఫల్యాలకు గాను ఆ పార్టీని ఓడించాలని డిసైడ్ అయ్యారన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే బిజెపిని గద్దె దించేయాలంటూ ప్రభుత్వ ఉద్యోగులు, యువత, మైనారిటీలు, గిరిజనులు, అన్నివర్గాల ప్రజలు నినదిస్తున్నారని మాణిక్ సర్కార్ వ్యాఖ్యానించారు. జిరానియా సబ్‌డివిజన్‌లో సిపిఐ సంస్థాగత కార్యక్రమాలను రహస్యంగా నిర్వహించుకోవాల్సి వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

ఇక్కడ బిజెపి శ్రేణులు సిపిఐ పని ఇక అయిపోయిందని భావించాయని, కానీ ఈ రోజు జరిగిన సమావేశం వారి అంచనా తప్పని రుజువు చేసిందన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో యుద్ధానికి సిద్ధంగా ఉన్న వ్యక్తులు మాత్రమే చరిత్ర సృష్టిస్తారని మాజీ సిఎం అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను హైజాక్ చేసినందుకు బిజెపి ప్రభుత్వాన్ని పారద్రోలాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌధురి పిలుపునిచ్చారు. త్రిపురలో మొత్తం 60 అసెంబ్లీ సీట్లు ఉండగా ఫిబ్రవరి 16న ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 2న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# పాక్‌కు ఆర్థిక సాయానికి ఐఎంఎఫ్ నో..
## భారీగా పడిపోయిన విదేశీ మారక నిల్వలు

**ఇస్లామాబాద్, జనవరి 25:** పాకిస్థాన్‌కు మరోసారి ఆర్థిక సాయం అందించేందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నిరాకరించింది. తమ ఆర్థిక పరిస్థితిని సమీక్షించేందుకు సహాయక బృందాన్ని పంపాలని పాకిస్థాన్ చేసిన విజ్ఞప్తిని ఐఎంఎఫ్ తిరస్కరించింది. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ సహాయపడుతుందని ఎంతో ఆశించారు. పాకిస్థాన్ కేంద్ర బ్యాంక్ వద్ద విదేశీ మారక నిల్వలు కనిష్ఠస్థాయికి అంటే 4.343 బిలియన్ డాలర్లకు తగ్గిపోయాయి. ఆ దేశానికి అవసరమైన నిత్యావసరాలను దిగుమతి చేసుకోవడానికి ఈ నిధులు కేవలం రెండు వారాలకు మాత్రమే సరిపోతాయి.

VIJAYAWADA MUNICIPAL CORPORATION

'E' Procurement Notice No.53/VMC/CDB/2022-23, Dt.25-01-2023

1. Improvement of Footpaths at M.G.Road (4 works) Est. Rs.763.00Lakhs(14 Days)

Download/ Receipt of tenders for S.L.No.1 30.01.2023 to 13.02.2023

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.

S/d-
For COMMISSIONER
AE

# రవిశంకర్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్

**బెంగళూరు, జనవరి 25:** ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురు శ్రీశ్రీ రవిశంకర్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. బెంగళూరు నుంచి తిరుపూర్ వెళుతుండగా సత్యమంగళం అటవీ ప్రాంతంలో చాపర్ అత్యవసరంగా దిగింది. దట్టమైన పొగమంచు కారణంగా మార్గం కనిపించకపోవడంతో చాపర్‌ను పైలట్ కిందికి దించాడు. తమిళనాడులోని ఈరోడ్ జిల్లా కడంపూర్ హిల్స్ గ్రామం ఉగిన్యాంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో హెలికాప్టర్ దిగడంతో స్థానికులు అక్కడ గుమిగూడారు. ఈ హెలికాప్టర్‌లో రవిశంకర్‌తోపాటు మరో నలుగురు ప్రయాణిస్తున్నారు. అందరూ క్షేమంగానే ఉన్నట్లు సమాచారం. వాతావరణం అనుకూలించే వరకు రవిశంకర్ తన సహాయకులతో పాటు అక్కడే వేచి ఉన్నారు.

# వర్సిటీల్లో మోడీ డాక్యుమెంటరీ ప్రదర్శనపై ఉద్రిక్తతలు
## జామియా మిల్లియా, జెఎన్‌యుల్లో విద్యార్థుల నిరసనలు

**న్యూఢిల్లీ, జనవరి 25:** జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీలో బిబిసి డాక్యుమెంటరీని ప్రదర్శించేందుకుప్రయత్నిస్తున్నారన్న సమాచారం తీవ్ర ఉద్రిక్తతలను రేపింది. ఇప్పటికే కేంద్రం అన్ని సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లను బిబిసి సీరియల్‌ను ప్రసారంచేయవద్దని ఆదేశించిన సంగతి తెలిసిందే. ప్రధానిమోడీపై చిత్రించిన ఈసీరియల్ చివరకు ప్రపంచదేశాల్లో తీవ్ర చర్చనీయాంశం అయింది. దీనిపై జామియా మిల్లియా విద్యార్థులు ఈ డాక్యుమెంటరీని చూడాలనినిర్ణయించడంతో పోలీసులు రంగప్రదేశంచేయాల్సి వచ్చింది. కొందరు విద్యార్థినాయకులు బ్యానర్లు చేతపట్టి నినాదాలుచేసారు. సీరియల్‌ను నిషేధించడంపై వారుత ఈవ్రనిరసన ప్రకటించారు. వెంటనే పోలీసులు రంగంలోనికి దిగారు. టియర్‌గ్యాస్, వాటర్‌కానన్లు అక్కడికి చేరుకున్నాయి. ఆగ్నేయ ఢిల్లీలోని యూనివర్సిటీ గేట్లను మూసివేసారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులు మాత్రమే లోపలికి అనుమతించారు. ఎలాంటి అనధికారిక గుమికూడటాలను అనుమతించబోమని వర్సిటీ అదికారులు సర్క్యులర్ జారీచేసారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థినాయకులు ఈ నిరసన ప్రదర్శనలకు తావిచ్చారు. ఫేస్‌బుక్‌లో ఈ డాక్యుమెంటరీ ప్రదర్శిస్తామని హెచ్చరించారు. 2002లో గుజరాత్‌ముఖ్యమంత్రిగాపనిచేసిన హయాంలో ప్రధాని మోడీపై ఈ డాక్యుమెంటరీ తీసారు. ప్రభుత్వంలో ఈ డాక్యుమెంటరీ తీవ్ర వివాదాన్ని రేపింది. విపక్షాలు ఈ సెన్సార్‌షిప్ ఏకపక్షం అంటూ తీవ్ర ధుమారంరేపాయి. ఇదేవిధంగా జవహర్‌లాల్ నెహ్రూ వర్సిటీ విద్యార్థులు కూడా ఈ డాక్యుమెంటరీ ప్రదర్శనకు తావీయడంతో తీవ్ర ఉద్రిక్తతలు రేగాయి. ఇంటర్నెట్, విద్యుత్ సదుపాయాలను బంద్‌చేసారు. చీకట్లోనే డాక్యుమెంటరీని ఫోన్ స్క్రీన్‌లపై వాచ్‌చేసారు. వారి ల్యాప్‌టాప్‌లపైనా ఇతరులకు చూపించారు. చివరకు ఒక నిరసన ర్యాలీతో ఆందోళన విరమించారు. జెఎన్‌యు అధికారులు ఇలాటి చర్యలకు పాల్పడిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఇలాంటి చర్యలు క్యాంపస్‌లో శాంతి సామరస్యవాతావరణాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. గుజరాత్‌లో మూడురోజులపాటు 2002లో జరిగిన అల్లర్లు, హింసలో సుమారు వెయ్యి మందికిపైగా చనిపోయారు. రాష్ట్రపోలీసులు కూడా తీవ్రస్థాయి అభియోగాలను ఎదుర్కొన్నారు. గోధ్రాలో యాత్రీకులను తీసుకెళుతున్న రైలు బోగీని దహనంచేయడంద్వారా 59 మంది సజీవదహనం కావడంపై ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరాయి. దీనితో ఆనాడు ప్రతిగా జరిగిన హింసలో వెయ్యిమందికిపైగా చనిపోయారు.

# పంజాబ్‌లో ఇద్దరు మహిళా అధికారులకు
## ఒకేసారి డిజిపిలుగా పదోన్నతి



**చండీగఢ్, జనవరి 25:** పంజాబ్‌లో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి) స్థాయికి పదోన్నతి పొందిన ఏడుగురు పోలీసు అధికారుల్లో ఇద్దరు మహిళా ఐపిఎస్ అధికారులకు చోటు దక్కింది. గురుప్రీత్‌కౌర్ డియో, శశిప్రభ ద్వివేది అనే ఇద్దరు మహిళా అధికారులకు ఒకేసారి డిజిపిలుగా పదోన్నతులు లభించాయి. ఒక రాష్ట్రంలో ఇద్దరు మహిళా అధికారులకు డిజిపిలుగా ఒకేసారి పదవులు లభించడం ఇదే మొదటిసారి అన్నది గమనార్హం. 1993 బ్యాచ్‌కి చెందిన ఐపిఎస్ అధికారియైన గురుప్రీత్‌కౌర్ డియో..పంజాబ్ మహిళా పోలీస్ విభాగంలో మొదటి ఐపిఎస్ అధికారి కూడా.. గతంలో మహిళల వ్యవహారాలతోపాటు అదనపు డిజిపి బాధ్యతల్ని కూడా ఆమె నిర్వహించారు. చీఫ్ ఆఫ్ డ్రగ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్(క్రైమ్), బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అడిషనల్ డిజిపిగా ఆమె పని చేశారు. తన పదోన్నతిపై ఆమె స్పందిస్తూ..డిజిపిగా అవకాశం లభించినందుకు ఆనందంగా ఉందన్నారు. 1993 ఐపిఎస్ బ్యాచ్‌కి చెందిన శశిప్రభ ద్వివేది..2021లో పంజాబ్ లోక్‌పాల్ ఎడిజిపిగా నియమితులయ్యారు. శశిప్రభ ద్వివేది గతంలో మానవ అభివృద్ధి వనరుల ఎడిజిపిగా, స్త్రీ, శిశు వ్యవహారాల ఎడిజిపిగా, పంజాబ్ పోలీస్ ఎలెక్షన్ సెల్ అడిషనల్ నోడల్ ఆఫీసర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. తన పదోన్నతిపై శశిప్రభ ద్వివేది స్పందిస్తూ నిజాయితీగా విధులు నిర్వర్తించాలని, చట్టాన్ని గౌరవించాలని తనశాఖ ఉద్యోగులకు సూచించారు.

# ప్రపంచదేశాల్లో 67.38 కోట్లకు పెరిగిన కేసులు
## 67.50 లక్షలకు చేరిన మరణాలు


**జెనీవా, జనవరి 25:** ప్రపంచదేశాల్లో కరోనా వేరియంట్లరూపంలో విస్తరిస్తోంది. చిన్న చిన్న దేశాలకు ఈ ఉప వేరియంట్లు మరింతగా ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 67.38 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.50 లక్షలమంది చనిపోయారు. మరో 44,271 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.58కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.13 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తోనే సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.01 లక్షల మంది చనిపోయారు. మరో 6780 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.30 కోట్లమందికికరోనాసోకి 15.93 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 11.79 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.05 లక్షలమంద ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.21 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.26 లక్షలమంది చనిపోయారు. మరో 17.244 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.65కోట్లకుపైగా నమోదుకాగా మరో 14. లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.76 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.46 లక్షలమందిచనిపోయారు. మరో 10,253 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.56 కోట్లకుపైగానమోదుకాగా మరో 6.40 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,474 మందిచనిపోయారు.

# కాంగ్రెస్‌ను వీడిన ఎకే ఆంటోనీ తనయుడు



**న్యూఢిల్లీ, జనవరి 25:** ప్రధాని మోడీపై బిబిసి తీసిన డాక్యుమెంటరీ తీవ్ర వివాదానికి దారి తీసింది. ఈ డాక్యుమెంటరీని వ్యతిరేకిస్తూ పోస్ట్ చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత ఏకే ఆంటోనీ తనయుడు అనిల్ బుధవారం పార్టీకి రాజీనామా చేశారు. తాను చేసిన ట్వీట్‌ను వెనక్కి తీసుకోవాలంటూ వచ్చిన ఒత్తిడి నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. బిబిసి డాక్యుమెంటరీకి సంబంధించిన లింకులన్నింటిని బ్లాక్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే సామాజిక మాధ్యమ సంస్థలకు ఆదేశాలు ఇచ్చింది. దీనిని సెన్సార్‌షిప్ అంటూ విపక్షాలు తప్పుపడుతున్నాయి. నిజాలు ఎప్పటికైనా బయటకు వస్తాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా వ్యాఖ్యానించారు. ఈ సమయంలో గాంధీ కుటుంబసన్నిహితుడు ఏకే ఆంటోనీ తనయుడు అనిల్ ఆంటోనీ నుంచి మోడీకి అనూహ్య మద్దతు లభించింది. బిజెపితో అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ, రాజ్యాంగ సంస్థలపై బిబిసి అభిప్రాయాలు వెల్లడించడం మన సార్వభౌమత్వాన్ని అణగదొక్కడం కిందికే వస్తుందంటూ తీవ్రంగా స్పందించారు. 2002 గుజరాత్ అల్లర్ల కేసులో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న మోడీ ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఆయనకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవంటూ సిట్ ఇచ్చిన క్లీన్‌చిట్‌ను సుప్రీంకోర్టు సమర్థించిన విషయం విదితమే. ఇక అనిల్ చేసిన ట్వీట్‌పై కాంగ్రెస్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయింది. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేశారు.

27వ వర్ధంతి
26 జనవరి 2023



డాక్టర్ బి.వి. రావు
~ 1935 - 1996 ~


"ప్రతిఫలాపేక్ష లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన వాడు జననమరణచక్రం నుండి విముక్తుడై, అనుబంధనాలలో అతీతమైన ఉత్తమ స్థితిని పొందగలడు..."

భగవద్గీత. 2వ అధ్యాయము, 51వ శ్లోకము

లక్షలాది కోళ్ళ పెంపకందారుల కుటుంబాలలో ఆనందం నింపిన కర్మయోగికి ఆయన 27వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము మరియు ఆయన ఆశయాలకు పునరంకితమవుతున్నాము.

V H GROUP
వేంకటేశ్వర హేచరీస్ గ్రూప్
NECC
NATIONAL EGG CO-ORDINATION COMMITTEE

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

గురువారం, జనవరి 26, 2023



# ఆర్సెట్ అర్హత అభ్యర్థులకు జెయన్టీయులో అడ్మిషన్లు ప్రారంభం



**కాకినాడ సిటీ, జనవరి 25,(ప్రభాతవార్త)**
ఆంధ్రప్రదేశ్ రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ – 2022 (ఏపి ఆర్సెట్)లో అర్హత సాధించిన అభ్యర్థులకు మంగళవారం నుండి నాలుగు రోజుల పాటు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ విభాగం ఆధ్వర్యంలో జెఎన్ యుకె ప్రాంగణంలో జెఎన్ యుకె సెనేట్ హాలులో నిర్వహిస్తున్న అడ్మిషన్ల ప్రక్రియ బుధవారం కొనసాగింది. ఈ నేపథ్యంలో బుధవారం నిర్వహించిన అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా 60 మందికి ప్రవేశాలు కల్పించినట్లు డైరెక్టర్ అడ్మిషన్స్ ప్రొ.కె. పద్మరాజు తెలిపారు. వివిధ కారణాల రీత్యా హాజరుకాలేకపోయిన అభ్యర్థులకు ఈనెల 27, 28 తేదీలలో ప్రవేశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు, రెక్టార్ ప్రొ.కె.వి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్. సుమలత, ఆర్%డ%డి డైరెక్టర్ ప్రొ.వి. రవీంద్ర, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొ.కె. పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ ఫ్లెక్సీలు వద్దు
# క్లాత్ ఫ్లెక్సీ లే ముద్దు

- నేటి నుండి నిషేధం తప్పదంటున్న ప్రభుత్వం
- ఆందోళనలో యాజమాన్యాలు కార్మికులు
- ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలంటున్న ప్రతిపక్షాలు
- హైకోర్టులో తేలనున్నప్లాస్టిక్ ఫ్లెక్సీల భవితవ్యం

- మిగతా 12 లో..

# రాజమహేంద్రవరంలో ఘనంగా 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం




**రాజమహేంద్రవరం జనవరి 25, ప్రభాతవార్త బ్యూరో**
జిల్లాలో 18 ఏళ్ళు నిండిన యువత ఓటరుగా నమోదై తమ ఓటు హక్కును కలిగి ఉండాలని జిల్లా కలెక్టరు డా. కె. మాధవీలత పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో 13 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి ఓటరు దినోత్సవ కార్యక్రమ వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు ముఖ్యఅతిధిగా పాల్గొనగా, జిల్లా జాయింట్ కలెక్టరు తేజ్ భరత్, మున్సిపల్ కమీషనర్ కె. దినేష్ కుమార్ లు హాజరయ్యారు. జిల్లాలోని ఓటరు నమోదు అధికారులు,సిబ్బంది, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డా. కె. మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ముందుగా తమఓటు నమోదు చేసుకోవాలన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ మనం దేశంలోనే ఉందన్నారు. విజయవంతమైన ప్రజాస్వామ్యానికి పునాది పటిష్టమైన ఎన్నికల ప్రక్రియ అని, అందుకు కారణం ఓటు హక్కు కలిగి ఉండడమే అన్నారు. ఇప్పుడు సంవత్సరానికి నాలుగు సార్లు 18 ఏళ్లు నిండిన అర్హులైన యువత ఓటు నమోదును ఎన్నికల కమిషన్ సులభతరం చేసిందన్నారు. ప్రశ్నించడం కన్నా ముందు మన ఓటరు నమోదు కావాలన్నారు. ఎన్నికల సమయంలో మనం ఓటు వేసి మంచి వారిని ఎన్నుకున్న తరువాత ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి వస్తుందన్నారు. ఓటరు నమోదు ప్రక్రియ నిరంతంగా ఉంటుందని, ఈ విషయం పై ప్రతి ఒక్కరికి ఓటరు గా నమోదుకు అవగాహన కల్పించాలన్నారు. ఓటరు గా ఉన్నావారు వారియొక్క ఓటును ఓటరు జాబితాలోగాని ఆన్ లైన్ పోర్టల్ లో గాని చూసుకోవడం వలన ఎన్నికల సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. ఇతర ప్రాంతాలకు వలసి వెళ్లినా లేదా ట్రాన్స ఫర్ అయిన, అడ్రసు, పేరు మార్పులు ఉన్నా ధరఖాస్తు చేసుకొని సరిచేసుకోవాలన్నారు. రాబోయే ఏడాది ఎన్నికల సంవత్సరం కావున 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు ను నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ

తరువాయి 7వ పేజీలో



# గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా

**కాకినాడ జనవరి 25, ప్రభాతవార్త బ్యూరో**
74వ గణతంత్ర దినోత్సవాన్ని కాకినాడ జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా అన్నారు. బుధవారం ఉదయం కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టరు కృతికా శుక్లా..ఎస్పీ ఎం. రవీంద్రనాథ్ బాబు ఇతర పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడిన పబ్లిక్ గ్యాలరీని జిల్లా కలెక్టరు కృతికా శుక్లా, ఎస్పీ ఎం. రవీంద్రనాథ్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో సీఎస్ఆర్ ఫండింగ్ కింద దాదాపు రూ.20 లక్షలతో వీఐపీ, సాధారణ ప్రజల కోసం రెండు గ్యాలరీలు నిర్మించడం జరిగిందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే వంటి వేడుకల సందర్భాల్లో అతిథులకు, సాధారణ ప్రజానీకానికి మంచి సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో శాశ్వతంగా ఉండే విధంగా రెండు గ్యాలరీల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. వర్షాకాలంలో కూడా ఎటువంటి ఇబ్బందులు

తరువాయి 7వ పేజీలో

# అమలాపురం అల్లర్ల కేసు ఎత్తివేతకు రంగం సిద్ధం.?

- సనేమిరా అంటున్న మంత్రి విశ్వరూప్..
- సర్దుకోవాలంటున్న అధిష్టానం..





**కోనసీమ బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త:** అమలాపురం అల్లర్ల కేసు ఎత్తివేతకు రంగం సిద్ధమవుతోంది.. రెండు

తరువాయి 7వ పేజీలో

# ఎమ్మెల్సీ రేసులో చెల్లుబోయిన.!





**కుడిపూడికి హుళక్కే.నా..?**
కోనసీమ బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త: శాశనమండలి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆశావాహుల సందడి మొదలయ్యింది.. కులాల బేరీజు వేసుకుంటూ ఆయా నేతలు అధిష్టానంపై ఒత్తిడి ప్రారంభించారు. ముఖ్యంగా శెట్టిబలిజ కులస్తులనుంచి మున్సిపల్ వైస్ ఛైర్మన్, తుని నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాసరావు ముందువరుసలో ఉన్నారు. ఇటీవల చోటుచేసుకున్న అమలాపురం అల్లర్ల నేపథ్యంలో శెట్టిబలిజ కులం కొద్దిగా పార్టీకు దూరమయ్యిందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని కోనసీమలో శెట్టిబలిజలకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యం అధిష్టానంకు రావడంతో ఆశావహులు ఉరుకులు పరుగులెత్తుతున్నారు. అందులో భాగంగానే మంత్రి విశ్వరూప్‌కు అత్యంత సన్నిహితుడు,

మంత్రి చెల్లుబోయిన వేణుకు బంధువు అయిన చెల్లుబోయిన శ్రీనివాసరావు ఈపోరులో

తరువాయి 7వ పేజీలో

# మాపథకాలపై మీ ఫొటోలెంటీ...

## కేంద్ర సహాయమంత్రి అసహనం





**కడియం, జనవరి 25( ప్రభాతవార్త):**
ప్రధానమంత్రి మోడీ సారధ్యంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, సంక్షేమ రాజ్యమే ధ్యేయంగా ప్రతి పౌరుడికి లబ్ధి చేకూరాలని లక్ష్యంతో ఎంతో పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు
కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ దేవుసింహ్ చౌహాన్. బుధవారం కడియం ఎంపీడీవో కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఎలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ అధ్యక్షత వహించగా, వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ సత్యప్రసాద్ మండలంలో నెలకొన్న పలు సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కేంద్ర మంత్రి దేవుసింహ్ చౌహన్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనులను రాష్ట్రం తమ పనులుగా ప్రచారం చేసుకుంటుందని ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. కిలో రూపాయికి అందించే బియ్యం లో కేవలం రెండు రూపాయలు

తరువాయి 7వ పేజీలో

## రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే గొల్లపల్లి, పరిపాలన అధికారి మునిస్వామి



**యానాం జనవరి 25,ప్రభాత వార్త :**యానాం నియోజకవర్గం యానాం 74వ రిపబ్లిక్ డే వేడుకలను జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణంలో నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఉదయం 9.40 నిమిషాలకు ప్రాంతీయ పరిపాలన అధికారి ఆర్ మునిస్వామి జాతీయజెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించనున్నారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ హాజరు అనంతరం వివిధ పోలీసు విభాగాలైన సాధారణపోలీసు, రిజర్వుడు బెటాలియన్, హెూమ్ గార్డులు, ఎన్సిసి తదితర విభాగాలనుంచి గౌరవ వందనం స్వీకరించనున్నారు. బాలయోగి క్రీడా ప్రాంగణంలో ఇప్పటికే త్రివర్ణపతాకాలతో, రంగురంగు బెలూన్లతో అందంగా తీర్చిదిద్దారు. రాజ్యాంగం అమలులోనికి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నూతన జిల్లాలో తొలి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్


**రాజమహేంద్రవరం జనవరి 25, ప్రభాతవార్త బ్యూరో**
గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించాలని , అందరం కలిసి విజయ వంతం చేద్దామని జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన గణతంత్ర దినోత్సవ వేడుకలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, నూతనంగా జిల్లా ఏర్పాటు చేసిన తరువాత తొలిసారి గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపు కుంటున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ను ఆవిష్కరించి, జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇవ్వడం జరుగుతుందన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతం అవడంతో అందరం కలిసి పనిచేయాలని సూచించారు. పోలీస్,

తరువాయి 7వ పేజీలో




# మాతాశిశు మరణాల రేటు తగ్గించేలా చర్యలు : కలెక్టర్ శుక్లా

**అమలాపురం కలెక్టరేట్, జనవరి 25, ప్రభాతవార్త.**
మాతాశిశు మరణాలు తగ్గించేందుకు వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ లో బుధవారం ఇరు శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశు మరణాల రేటును తగ్గించడంలో వైద్యులు కీలకంగా వ్యవహరించి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మహిళ గర్భం దాల్చిన నాటి నుండి ఏఎన్ఎం సంబంధిత వైద్యాధికారి ప్రతి నెల క్రమం తప్పకుండా గర్భిణీ ఇంటికి వెళ్లి వైద్య సేవలు అందించడం తోపాటు, సుఖ ప్రసవ%శీ% నిర్వహించు కునేటట్లు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఒకొక్క వైద్యుడు 15 మంది గర్భిణీలకు ఆరోగ్య పరిరక్షణ సేవలు అందించి దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీలు కాన్పు నిర్వహణ సందర్భంలో చనిపోయినట్లయితే చనిపోవడానికి



గల కారణాలను అన్వేషించి నివేదిక సమర్పించాలన్నారు. ఇకపై తరచుగా ఆసుపత్రులలో తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తనిఖీలకు వెళ్లిన సందర్భంలో పెనాయిల్ వాసన తప్ప వేరే వాసన రాకూడదని పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని కలెక్టర్ శుక్లా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర, డి సి హెచ్ ఎస్ పద్మశ్రీ రాణి, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామసచివాలయ మహిళా పోలీస్‌గా జిఎన్ఎస్.శిరీష



**శంఖవరం జనవరి 25 ప్రభాతవార్త** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇచ్చే ప్రతిభ అవార్డులకు శంఖవరం మండలకేంద్రంలోని గ్రామసచివాలయం-1 మహిళా పోలీస్ జిఎన్ఎస్.శిరిష ఎంపికయ్యారు. పెద్దాపురంలోని జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె ఈఅవార్డును ఉన్నతాధికారుల ద్వారా స్వీకరించనున్నారు. ఈమెకు అవార్డు రావడంపట్ల సహచర మహిళా పోలీసులు పిఎస్ఎస్. కళాంజలి, నాగమణి, గౌతమి, చిన్నారి, రజియాసుల్తానా, సచివాలయ కార్యదర్శి శ్రీరామచంద్రమూర్తి, జేఏబీసి రమణమూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ దివాకర్, డిజిటల్ అసిస్టెంట్ జనార్ధన్, సర్వేయర్ సురేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీనివాస్ లు హర్షం వ్యక్తం చేశారు. రానున్న మరింతగా పనిచేసి ప్రజలకు సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఓటు దేశ ప్రగతికి తొలి మెట్టు - ఒమ్మి రఘురామ్



**జగ్గంపేట జనవరి 25 ప్రభాతవార్త** ఓటు హక్కు ప్రతి ఒక్కరు తప్పక వినియోగించుకోవాలని, ఓటు దేశ ప్రగతికి తొలిమెట్టని వివేకానంద విద్యాసంస్థల ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ అన్నారు, బుధవారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు కున్న ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఓటరు దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 25 న నిర్వహిస్తారని 1950 జనవరి 25 న కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేయబడిందన్నారు. ఆ రోజు నుంచి 2011 వ సంవత్సరం జాతీయ ఓటరు దినోత్సవం గా అమలు చేస్తూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి వయోజనులు ఓటరుగా నమోదు అయ్యేలా చైతన్య పరుస్తూ ఓటరులుగా భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ప్రకారం నమోదు చేస్తారన్నారు, రాజ్యాంగంలో 21 సంవత్సరాలకు ఓటు హక్కు ఇచ్చారని, 1988లో ఆ వయో పరిమితి 18 సంవత్సరాలుగా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు,ఓటు వేసేటప్పుడు ఏవిధమైన ప్రలోభాలకు లోగకూడదని, జాతి,మత, కుల, ప్రాంత, లింగ భేదాలు లేకుండా ఓటుహక్కు వినియోగించుకోవాలని పిల్లలకు అవగాహన కల్పించి ఇంటి దగ్గర పెద్దలకు చెప్పాలన్నారు, కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు గా నానాజీ



**రౌతులపూడి జనవరి 25(ప్రభాతవార్త ):** మండలంలోని ములగపూడి గ్రామానికి చెందిన పసగడుగుల నానాజీ ని జాతీయ చేనేత ఐక్య వేదిక కాకినాడ జిల్లా అధ్యక్షుడు గా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రుసింగప్ప ఉత్తర్వులు ఇచ్చారు.చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా నానాజీ తెలిపారు. నానాజీ నియామకం పట్ల వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జిగిరెడ్డి శ్రీను, డిసిసిబి డైరెక్టర్ పులి మధు, రౌతులపూడి గ్రామ సచివాలయ 2 కన్వీనర్ అల్లు సత్యనారాయణ, అల్లు సాయి, అశోక్ తదితరులు అభినందనలు తెలిపారు.


## నియోజకవర్గానికి ఎంపీ నిధులు లేవా

### భాజపా స్టేటకౌన్సిల్ మెంబెర్ నీరుకొండ



**సీతానగరం జనవరి 25 ప్రభాతవార్త.** రాజమహేంద్రవరం ఎంపీగా మీ పరిధిలో ఉన్న రాజనగరం నియోజకవర్గానికి గత మూడేళ్ళలో ఎన్ని ఎంపీ నిధులు కేటాయించారో తెలపాలని భాజపా స్టేట్ కౌన్సిల్ మెంబెర్ నీరుకొండ వీరన్నచౌదరి అన్నారు. సీతానగరం గ్రామంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ గత మూడేళ్ళ కాలంలో రాజానగరం నియోజకవర్గంలో అభివృద్ధిలో కానీ ప్రధాన్యతలో కానీ రాజానగరాన్ని పూర్తిగా విస్మరించారని మీ ఎంపీ నిధుల ద్వారా ఏమి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు లేక అసలు ఎంపీ నిధుల కేటాయింపు జరుగలేదా నియోజకవర్గ ప్రజలకు తెలపాలని ఒక్కసారికూడా ఇటువైపు చూడకుండా ప్రజలు రహదారిపై తీవ్ర ఇబ్బందులు పడుతూన్నా పట్టించుకోకపోవడం సరికాదని ఈ నియోజకవర్గ ప్రజలు కూడా మీకు గెలుపులో భాగస్వాములు కావున వారి అవసరాలను మీ పరిధిలో నెరవేర్చాల్సిన అవసరాన్ని మీరు గుర్తించాలని అన్నారు. మీ ప్రభుత్వం ఏర్పడి ప్రజాప్రతినిధులు గా శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు అంతా యువకులుగా గొప్పగొప్ప ఆలోచనలు ఉన్న మీరు సాటి యువకులను అత్యుత్తమ మార్గంలో ప్రయాణించేలా చర్యలు చేపట్టి జిల్లాకు దేశవ్యాప్తంగా ఉన్న మంచిపేరును మరింతగా పెంచదానికి ఇదే జిల్లాలో ఉన్న ఎమ్మెల్యే గా ఉన్న హోంమంత్రి సహకారం తీసుకుని యువతను సక్రమ మార్గంలో ప్రయాణించేలా యువకులైన ప్రజాప్రతినిధులుగా మార్గదర్శకత్వం వహించాల్సి ఉందని నీరుకొండ వీరన్నచౌదరి అన్నారు.

## తొంభైయెనిమిది శాతం హామీలు అమలు చేసాం : ఎమ్మెల్యే జక్కంపూడి.



**సీతానగరం జనవరి 25 తర్వాత వార్త.** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కాలంలో ఇచ్చిన హామీల్లో తొంభైయేనిమిది శాతం హామీలను అమలు చేశామని వైసీపీ జిల్లా ఆదక్షులు, రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. సీతానగరం, వంగలపూడి, రఘుదేవపురం గ్రామాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొని చీపురుపల్లి గ్రామంలో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలలో పంపింది శాతం అందువల్లే పలు గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన వారు వైఎస్ఆర్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు అన్నారు పార్టీలో అంకితభావంతో పనిచేసిన వారికి తగిన గుర్తింపు వస్తుందని అన్నారు నవరత్నాలు సచివాలయ వ్యవస్థ వాలంటరీ వ్యవస్థ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో పూర్తి పారదర్శకత ఏర్పడిందన్నారు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గత మూడేళ్లుగా ప్రత్యేక పథకాలతో ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మరింత చేరువయ్యారని రాబోయే రోజుల్లో ఇతర సౌకర్యాలు కల్పన తదితర అంశాల్లో మరింతగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, జడ్పిటిసి చల్లమల్ల వెంకటలక్ష్మి కన్వీనర్ గంట శ్రీను, సర్పంచ్ గోపిశెట్టి అనురాధ త్రిమూర్తులు, పిచ్చి కల రవికుమార్ అధికారులు పాల్గొన్నారు.

# మన సంక్షేమం.. మన చేతుల్లోనే...

## పిఠాపురం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి



**పిఠాపురం, జనవరి 25, ప్రభాతవార్త :** పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం స్థానిక ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిలుగా సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి, కాకినాడ డిప్యూటీ కలెక్టర్ కె సుబ్బారావు లు హాజరు అయ్యారు. తొలిత కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించిమాట్లాడారు. అలాగే ఓటు విశిష్టత,విలువను విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులచే ఓటు వేయడము లాంటిది మరొకటి లేదని , నేను తప్పక ఓటు వేస్తానని ప్రమాణం చేయించారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి మాట్లాడుతూ సమాజంలో ఉన్న మన అందరి సంక్షేమం మన చేతుల్లో ఉందని ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటూ ఓటు యొక్క విలువను చాటి చెప్పాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఉన్న బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరైనా ఓటరుగా నమోదు కాకపోతే నమోదు చేసుకునేందుకు సలహాలు సూచనలు అందించాలన్నారు. ప్రతి ఒక్కరి పుట్టిన రోజుకు ఎలాంటి ప్రత్యేకత ఉంటుందో అదేవిధంగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఎన్నికల సంఘం 1950 జనవరి 25న ఏర్పడిన సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కాకుండా ఉండకూడదనే నినాదంతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు



నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, మతం, జాతి, కులం, వర్గం, బాషా వంటి ప్రలోబాలకు గురికాకుండా ఎన్నికలలో నిర్భయముగా ఓటు వేయాలని సూచించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగం కావాలని తెలిపి ఉన్నారు. నేటి సమాజంలో నాయకులు ఎన్నుకునేటప్పుడు మంచి చెడులను ఆలోచించి మంచి చేసేవారిని ఓటు ద్వారా ప్రోత్సహించాలన్నారు. గత రాజుల పాలనలో వారసత్వ రాజకీయాలు తోపాటు పాలించేందుకు వారసులను రాజులుగా నియమించేవారన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం ప్రతి ఒక్కరు ఓటు హక్కు ద్వారా మంచి నాయకుని ఎంచుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందన్నారు. ఓటర్లుగా నమోదు కానీ ప్రతి ఒక్కరిని ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. కార్యక్రమములో జడ్జి చేతుల మీదుగా 10 నుండి 15 ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్ ఓటర్లను సాలువాతో సన్మానించారు. అలాగే కొత్తగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు అందజేశారు. అదేవిధంగా ఎలెక్షన్ సంబంధించి సేవలందించిన వారికి ఉత్తమ సేవల ప్రశంసా పత్రములను, జ్ఞాపకలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ గూడా వైస్ ఛైర్మన్ కె.సుబ్బారావు, పిఠాపురం తహశీల్దారు పి త్రినాధరావు, మున్సిపల్ కమిషనర్ యం.రామమోహన రావు, ఏజిపి యస్. నాగేశ్వర రావు, ఎలెక్షన్ డిప్యూటీ తహశీల్దారు, ఆర్. ఐ, వీఆర్వోలు, బి ఎల్ వోలు తదితరులు పాల్గొన్నారు.

## మానవ వనరుల అభివృద్ధిలో విద్యార్థులు చురుకైన పాత్ర పోషించాలి

### సాంకేతిక సలహాదారు రామారావు



**రాజానగరం జనవరి 25 ( ప్రభాత వార్త )** మానవ వనరుల అభివృద్ధి లో విద్యార్థుల చురుకైన పాత్ర వహించాలని నూతన ఆవిష్కరణ ద్వారా సమాజ అభివృద్ధికి దోహదపడాలి అనే ప్రముఖ సాంకేతిక సలహాదారులు మేకల రామారావు అన్నారు బుధవారం ఐ.ఎస్.టి.ఎస్ మహిళా యంత్రవిద్య కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహకారముతో ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారి మార్గదర్శకత్వంలో కళాశాల నందు నూతన ఆవిష్కరణల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు, ఉత్పత్తి రంగంలో పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులను ఎంతో ప్రోత్సహించటం, ప్రేరేపించటం ద్వారా కొత్త ఆలోచనలతో పనిచేయడానికి వారికి ఇన్నోవేషన్ సంస్కృతిని పెంపొందించడానికి పయోగపడుతుందన్నారు ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణ ద్వారా సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను తయారు చేయాలని ఆయన అన్నారు, విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులకు ఇన్నోవేషన్ కౌన్సిల్ సహాయపడుతుందన్నారు, ప్రొఫెసర్ డాక్టర్ రాజశ్రీ రావు మాట్లాడుతూ ఎంటర్ప్రెన్షిప్ స్టార్ట్ అప్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థులు సాంకేతిక రంగంలో సృజనాత్మాకతను జోడించి నూతన ఆవిష్కరణను చేయొచ్చు అన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి,ఇన్నోవేషన్ సెల్ సభ్యులు, మత్తి నాగేశ్వరావు కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యలు పరిష్కారానికే గడగడపకు మన ప్రభుత్వం

### -ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



**గండేపల్లి జనవరి 25 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం పి నాయకంపల్లి గ్రామంలో సర్పంచ్ మల్లిరెడ్డి అన్నపూర్ణ తనయుడు మల్లిరెడ్డి పాపారావు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే చంటిబాబు ముఖ్యఅతిథిగా హాజరై ఇంటింటా పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడమే కాకుండా ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని జగనన్న పాలన ఏ విధంగా ఉంది అని అడిగి తెలుసుకున్నారు.ప్రజల సమస్యలు పరిష్కారానికే గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అని అన్నారు.జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు అందించిన జగనన్న విద్యాభారతి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ళ దొరబాబు, కందుల చిట్టిబాబు, అడబాల ఆంజనేయులు, నిమ్మలపూడి శ్రీహరి, ముత్యాల రవి, ఉండవల్లి జమ్మీ , దమ్ము అప్పారావు, గోరత ప్రసాద్ తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## రామకృష్ణ సేవా సమితి సేవలు అందరికీ స్ఫూర్తిదాయకం



**అనపర్తి జనవరి 25 ప్రభాతవార్త :-** అనపర్తి జిబిఆర్ కాలేజీ నందు శ్రీ స్వామి వివేకానంద జయంతి 2023 సందర్భంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి అనపర్తి వారు అందజేసే జీవన సాఫల్య పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా నలుగురు ప్రముఖులను ఎన్నుకొని వారికి బహుమతి ప్రధానోత్సవం చేస్తున్న శ్రీ రామకృష్ణ సేవాసమితి వారిని అభినందించారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో సమాజానికి నిస్వార్థంగా స్థానిక శ్రీ రామకృష్ణ సేవా సమితి అందిస్తున్న సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి అన్నారు. బుధవారం స్థానిక శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ముందుగా వివేకానంద సెంటర్లో వివేకానంద విగ్రహానికి పలువురు ప్రముఖులు పుష్పాలు సమర్పించి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే సత్తి బెలూన్ గాలిలోకి వదిలి జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం జిబిఆర్ విద్యాసంస్థల ఓపెన్ ఆడిటోరియంలో సమితి అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా స్వామి వినిశ్చలానంద జి మహారాజ్ మాట్లాడుతూ సంక్షిప్త భారతావనిగా కీర్తించే వివేకానందుని ఆశయాలను యువత ఆచరణలో ఉంచాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. శాంతాబయో టెక్నిక్ వ్యవస్థాపకులు డాక్టర్ కె వరప్రసాద్ రెడ్డి, జస్టిస్ సివి నాగార్జున రెడ్డి, డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు, డాక్టర్ శోభ రాజు మాట్లాడుతూ దేశ వారసులకు వివేకానంద భావజాలాన్ని అందిస్తున్న సేవలను ప్రశంసించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత 21 ఏళ్ళుగా సమితి నిర్విరామంగా సమాజానికి సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హైకోర్టు సీనియర్ న్యాయవాది నల్లమిల్లి శివారెడ్డి, మేడపాటి రామలింగారెడ్డి, తేతల ఉపేంద్ర రెడ్డి, తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), ఎం దుర్గాప్రసాద్, సమితి ఉపాధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి, తేతలి సుందర రామారెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), కార్యదర్శులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, మల్లిడి సురేంద్ర రెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి (లెఫ్ట్), ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరంలో ఘనంగా 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం

సందర్భంగా నూతనంగా ఓటరు నమోదు అయిన విద్యార్థులకు జిల్లా కలెక్టరు చేతుల మీదుగా ఎపిక్ కార్డులు పంపిణీ చేసారు. అనంతరం జిల్లా స్థాయిలో వివిధ కళాశాలలు, పాఠశాలల్లో వ్యాసరచన, వ్యకృత్వ పోటీలు నిర్వహించిన విజేతలుగా గెలుపొందిన విద్యార్థులుకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జాయింట్ కలెక్టరు, మున్సిపల్ కమీషనర్ పలువురు సీనియర్ సిటిజన్స్ కు శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎలక్షన్ టీడీలు, బూత్ లెవెల్ అధికారులకు మెమెంటోలను అందించారు. తొలుత కార్యక్రమంలో 13 జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తమదైన శైలిలో ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, పలువులు ఓటు నమోదు ప్రక్రియ పై సందేశాలు ఇచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టరు తేజ్ భరత్, మున్సిపల్ కమీషనర్ కె. దినేష్ కుమార్ లు, జిల్లాలోని ఓటరు నమోదు సిబ్బంది, వివిధ కళాశాలల, వివిధ మండలాల రెవెన్యూ అధికారులు, పట్టణ విద్యాశాఖ అధికారి దిలీప్ కుమార్, పలువులు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

తలెత్తకుండా ఈ గ్యాలరీలు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ గణతంత్ర దినోత్సవానికి వీటిని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అతి తక్కువ సమయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ గ్యాలరీల నిర్మాణ పనులు చేపట్టి ఈ రోజు ప్రారంభించుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఈ నెల 26న గురువారం జరగనున్న జిల్లాస్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఆమె తెలిపారు. జిల్లా ఎస్పీ ఎం రవీంద్రనాథ్ బాబు మాట్లాడుతూ.. వీఐపి, పబ్లిక్ గ్యాలరీల నిర్మాణ విషయంలో ప్రత్యేక చొరవ చూపి, సహకరించిన కలక్టర్ కృతికా శుక్లా గారికి... జిల్లా పోలీసులందరి తరపున కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామన్నారు. గురువారం పరేడ్ గ్రౌండ్లో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుక పరేడ్ రిహార్సల్ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ వేడుకలను దృష్టిలో ఉంచుకుని భద్రతపరంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఓ.ఎన్.జి.సి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అసెట్ మేనేజర్ ఆదేశ్ కుమార్ శర్మ, ఓ.ఎన్.జి.సి. హెచ్ఆర్ విభాగపు అధిపతి డి.మాలిక్, అడిషనల్ ఎస్పీ పి శ్రీనివాస్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి.సత్యనారాయణ, కాకినాడ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ యం.అంబికా ప్రసాద్, ట్రాఫిక్ డిఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఎత్తివేతకు రంగం సిద్ధం.?

మూడు రోజుల్లో దానికి సంబందించిన జీవో జారీ చేయనున్నట్లు తెలుస్తోంది.. మంగళవారం, బుధవారాల్లో రెండు దఫాలు జరిగిన చర్చల్లో కొంత మంది వ్యతిరేకించినప్పటికీ రాజకీయ కోణంలో ఎత్తివేయాలన్న ఆలోచనకు ప్రభుత్వం వచ్చింది. ఉభయగోదావరి జిల్లాల ఇంఛార్జి, పార్లమెంటు సభ్యులు మిధున్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎంపీ విజయసాయిరెడ్డిలతో కోనసీమ ప్రజాప్రతినిధులు, పలువురు ముఖ్యనాయకులతో ఈ చర్చ లు సాగాయి.ఒక దశలో ముప్పై మందిని ఉంచి మిగిలిన వారిని కేసులనుంచి తొలగించాలన్న ప్రతిపాదన చాలా సేపు జరిగింది అయితే మొత్తం కేసులు ఎత్తివేస్తేనే రాజకీయ మైలేజీ ఉంటుందని పలువురు చేసిన సూచనకు అధిష్టానం ఓకే చేసినట్లు తెలిసింది. ఈ విషయంలో పలు సార్లు మంత్రి విశ్వరూప్ కేసులు ఎత్తివేతపై వ్యతిరేకించినట్లు తెలిసింది. ఇళ్లలు కాల్చివేస్తే కేసులు ఎత్తివేయాలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు కోరిన విధంగా జిల్లా ఏర్పడింది .. దాని వల్ల వచ్చే పర్యవసానాలకు పార్టీని బంధన చేయవద్దు.. జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలంటూ నాయకులు నిర్ణయానికి రావడంతో ఎత్తివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. గత ఏడాది మే 24వ తేదీన అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఏర్పాటు వ్యతిరేకిస్తూ సాగిన విధ్వంస కాండపై అప్పట్లో పోలీసులు ఆరు కేసులు నమోదు చేశారు. దాదాపు 19 సెక్షన్లతో 320 మంది పైన కేసులు నమోదయ్యాయి. ఇందులో ముఖ్యంగా మంత్రి విశ్వరూప్‌కు చెందిన రెండు గృహాలు, శాశనసభ్యుడు పొన్నాడ సతీష్‌కుమార్‌కు చెందిన ఒక గృహంపై దాడికి పాల్పడిన సంఘటన అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. సుమారు 200 మంది నిందితులను పోలీసులు సెంట్రల్ జైలుకు తరలించారు. వారు బెయిల్‌పై విడుదల అయ్యేందుకు సుమారు మూడు నెలలు సమయం పట్టింది. ఈ కేసుల్లో కొంతమంది సంబంధం లేని వ్యక్తులను ఇరికించారన్న ఆరోపణలు వెలువడ్డాయి. ఇదిలా ఉండగా రాజకీయంగా అమలాపురం అల్లర్లు మూడు కులాల మధ్య కుంపట్లు రాజేసింది.. సోదర భావంతో మెలిగే దళిత, శెట్టిబలిజ, కాపు కులాల మధ్య ఈ సంఘటన అగ్గిని రగిల్చింది. ఇది క్రమేపి వైకాపా పార్టీపై మబ్బులు కమ్ముకోవడంతో అధిష్టానం చికిత్స చేపట్టింది. దీనిపై పలు దఫాలు వివిధ సర్వే సంస్థలతో సర్వే చేయించారు. అమలాపురం అల్లర్లు ప్రభావం చూపుతున్నాయని భావించిన పెద్దలు కేసులు ఎత్తివేయాలనే ఆలోచనకు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా దళితులు అంబేడ్కర్ జిల్లా ఇచ్చిన నేపథ్యంలో తమ వెంటే ఉంటారన్న భావన, కాపులు ముఖ్యంగా అత్యధికశాతం జనసేనకు మళ్లే అవకాశం ఉన్నందున అండగా నిలిచే శెట్టిబలిజను దూరం చేసుకోవడం సమంజసం కాదని భావించారు. నెల రోజుల క్రితం ఈకేసుల్లో ఉన్నవారిపై రౌడీషీట్లు ఓపెన్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించినప్పుడు రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ అడ్డుతగిలి వాటిని తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అప్పటినుంచి ఎత్తివేసే అవకాశాలున్నాయని వార్తలు వెలువడ్డాయి. పలు మార్లు కాపు నాయకులు తోట త్రిమూర్తులు, జక్కంపూడి రాజాలతో పాటు మంత్రి వేణు తదితర నేతలు ఈ విషయాన్ని అధిష్టానం దృష్టిలో పెడుతూనే ఉన్నారు. రెండు రోజులుగా సాగిన చర్చలు ఓ కొలిక్కి రావడంతో కేసులు ఎత్తివేసేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. వీటిపై దళిత సంఘాల ప్రతిస్పందన ఎలా ఉంటుందో వేచి చూడాల్సి ఉంది..

## మాపథకాలపై మీ ఫొటోలేంటీ...



కడియం మండలం కడియపులంకలో మోటార్ సైకిల్ పై పయనిస్తూ...స్థానికరోడ్లు పరిశీలించిన కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి శ్రీ దేవ్ చిన్హా చౌహాన్

మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, మిగతా 35 రూపాయలు కేంద్ర ప్రభుత్వ వాటానేఅన్నారు. ఉపాధి హామీ పథకం, హౌసింగ్ పథకాలతో పాటు పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతుకు 6000 రూపాయలు అందిస్తున్నామన్నారు. విద్యా వైద్య రంగానికి పెద్ద పీట వేస్తున్నామని, మాతా శిశు సంరక్షణ పథకం చేపట్టి గర్భిణీ స్త్రీల నుండి పిల్లలకు ఆరు సంవత్సరాల వచ్చే వరకు అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి పైపులైన్ కలెక్షన్ ఇస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని అందించే పలు నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని ఇది ఏమాత్రం సబబు కాదన్నారు. నిర్దేశించిన పథకాలకు మాత్రమే ఆయా సొమ్ములను ఖర్చు చేయాలని, పథకాలు దారి మల్లడం ద్వారా నిజమైన లబ్ధిదారుడు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. గ్రామ సౌభాగ్యమే దేశ సౌభాగ్యమని భావించి ఫైనాన్స్ కమిషన్ ద్వారా పంచాయతీలకు నేరుగా నిధులు మళ్ళించడం జరుగుతుందన్నారు.95 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలయ్యే పథకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా ప్రచారం చేసుకోవడం ఏమాత్రం సరి కాదన్నారు. అంతకుముందు ఆయనకు ఎంపీపీ సత్య ప్రసాద్, ఎంపీడీవో రత్నకుమారి బొకే అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రికి ఎంపీపీ సత్యప్రసాద్ దుస్సావాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సోము వీర్రాజు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి శివన్నారాయణ, రాష్ట్ర కార్యదర్శి పైడి వేణు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, రాజమండ్రి పార్లమెంటరీ ఇంచార్జ్ బొమ్మల దత్తు, రాజమహేంద్రవరం రూరల్ భారతీయ జనతా పార్టీ ఇన్ చార్జ్ ఆకుల శ్రీధర్, మండల అధ్యక్షులు కొక్కలపూడి వెంకటేశ్వరరావు, దాంరెడ్డిపల్లి సర్పంచ్ ముద్రగడ జమ్మి, కడియపుసావరం సర్పంచ్ చెక్కపల్లి మురళి, తాసిల్దార్ సుజాత, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ద్వారకా దేవి బొమ్మల దత్తు, పులిసెట్టి సత్తిబాబు, గారపాటి తాతబ్బాయి, చిక్కాల శ్రీనివాసరావు, మంచిని దుర్గారావు, గుర్రాల రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకలు ఘనంగా నిర్వహించాలి

రెవెన్యూ, మునిసిపల్ కార్పొరేషన్, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ తదితర శాఖల ద్వారా చేపట్టిన కార్యాక్రమాల పురోగతి పై వివరాలు తెలుసుకున్నారు. ప్రాథమికంగా తొమ్మిది శాఖలకు చెందిన వాహన శకటాల ప్రదర్శన ఏర్పాటు చెయ్యడం పై ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. జనవరి 26 న జిల్లా స్థాయి జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం లో తప్పనిసరిగా ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది హాజరు కావాలన్నారు. జిల్లా విద్యా శాఖాధికారి ఎనిమిది స్కూల్స్ తరపున సాంస్కృతిక ప్రదర్శన లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన జిల్లాలో తొలిసారిగా గణతంత్ర దినోత్సవ వేడుకలు మొత్తం కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యడంలో బాధ్యత తీసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు ప్రోటోకాల్, వివి ఐపి గ్యాలరీ, మీడియా గ్యాలరీ ల సిట్టింగ్ ఏర్పాట్లు, అల్పాహార, ప్రముఖులకు ఆహ్వానం వివరాలు తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ లో అంతరాయం లేకుండా జెనరేటర్ ఏర్పాటు చేయాలన్నారు. అగ్ని మాపక శాఖ ఫైర్ సేఫ్టీ భద్రత కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో అందరూ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రేసులో చెల్లుబోయిన.!

ముందున్నారు. మంగళవారం పార్టీ పెద్దలను కలిసి తమ విజ్ఞాపనను ఆయన అందజేశారు. అదేవిధంగా మాజీ శాశన సభ్యుడు దివంగత కుడిపూడి చిట్టబ్బాయి తనయుడు భరత్‌భూషన్ కూడా తన అభిమతాన్ని కుటుంబ సభ్యులతో వెళ్లి వ్యక్తపరిచారు. అయితే రాష్ట్ర శెట్టిబలిజ సంఘ నాయకులు కుడిపూడి సూర్యనారాయణరావు ఈవిషయంలో వెనుకంజలో ఉన్నారు. గతంలో ఆయన శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఆశించినప్పటికీ అదికాస్తా పశ్చిమగోదావరి జిల్లాకు జారిపోయింది. అప్పటినుంచి ఆయన పార్టీలో చురుకుగా లేరు. ఈ నేపథ్యంలో మిగిలిన నాయకులు దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా ఎమ్మార్పీఎస్‌కు ఒక స్థానం కల్పించాలన్న అధిష్టానం ఆలోచనతో ముగ్గురు ఆశావహులు ముందుకు వచ్చారు. కోనసీమ నుంచి బొమ్మి ఇజ్రాయేల్, మండపేట, రామచంద్రపురం నుంచి మరో ఇద్దరు ఉన్నారు. కోనసీమ లోని ఎస్సీ నియోజకవర్గాల్లో వీరికి స్థానం కల్పించే అవకాశం లేకపోవడంతో ఎమ్మెల్సీ ఇచ్చి సంతృప్తి పరచాలన్న ఆలోచనకు వైకాపా వచ్చింది. ఇదే జరిగితే కోనసీమలోని శెట్టిబలిజ నేతలకు చుక్కెదురు అవుతుంది. రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఈ జిల్లాకు కేటాయించే అవకాశం లేదు.

# ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం



**ముమ్మిడివరం జనవరి 25 ప్రభాతవార్త**

ప్రజాస్వామ్యంలో ఉంటే వజ్రాయుధమని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓట్ల నమోదు అధికారి జీవి సత్యవాణి పేర్కొన్నారు జాతీయ వాటర్ దినోత్సవం సందర్భంగా ముమ్మిడివరం రెవిన్యూ , పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జాతీయ వాటర్ దినోత్సవం నిర్వహించారు స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో తాసిల్దార్ ఎడ్ల రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో సత్యవాణి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు 18 సంవత్సరాల నుండి వారు అందరికీ రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని ఈ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు తాసిల్దార్ కార్యాలయం నుండి జడ్పీ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారం చేసి ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా వ్యాసరచన వకృత్వ రంగోలి పోటీలు నిర్వహించి పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సమకూర్చిన సర్టిఫికెట్స్ బహుమతులు విద్యార్థులకు అందించారు కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారికి ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న వారిని తాసిల్దార్ రాంబాబు సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షులు కర్నేడి వెంకటేశ్వరరావు ఎలక్షన్ అధికారి నాగ శీను ఇన్చార్జి హెచ్ఎం రామలక్ష్మి సిహెచ్ శ్రీనివాసరావు కేబివి కిషోర్ జి నాగు అనుపిండి సూరిబాబు బిఎల్వోలు విఆర్వోలు పాల్గొన్నారు అలాగే మహిళా కళాశాలలో జాతీయ వాటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గణేశుల బ్రహ్మానందం ఎడ్ల వీరాస్వామి జగతా సురేష్ పాల్గొన్నారు అలాగే చిన్న కొత్తలంకలో జాతీయ వాటర్ దినోత్సవం ఘనంగా జరుపుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొత్తూరి ఉమారాణి సుబ్రహ్మణ్య వర్మ పిటీవీ వర్మలతో పాటు పలువురు పాల్గొన్నారు

# 26 నుండి ఫ్లెక్సీల నిషేధం

**ముమ్మిడివరం జనవరి 25 ప్రభాతవార్త**

ఈనెల 26వ తేదీ నుండి ప్లాస్టిక్ ఫ్లెక్సీలు 120 మైక్రాన్ కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సింగిల్ యూజ్ వస్తువులను నిషేధించినట్లు ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ జి లోవరాజు పేర్కొన్నారు ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం సానిటరీ విభాగం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశానికి ఆయన అధ్యక్షుడు అయిన మాట్లాడారు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉత్తర్వులు ప్రకారం ప్లాస్టిక్ వస్తువుల వినియోగం నిషేధించబడిందని పట్నంలో గల ఫ్లెక్సీ బోర్డులను ఫ్లెక్సీలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలన్నారు రాజకీయ పార్టీల ప్రతినిధులు చాంబర్ ఆఫ్ కామర్స్ వారు ఫ్లెక్సీ ప్రింటర్స్ ప్రజలకు ఆయన ఆయన విజ్ఞప్తి చేశారు 26 దాటిన తర్వాత ఫ్లెక్సీలు ప్లాస్టిక్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వీధి వ్యాపారుల షాపులు వద్ద గాని కనిపిస్తే టాస్క్ ఫోర్స్ కమిటీ పర్యవేక్షణలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం జరిమానా విధించడం జరుగుతుందన్నారు అలాగే పెనాల్టీ విధించడంతోపాటు ట్రేడ్ లైసెన్స్ రద్దుచేసి షాపులు సీట్ చేస్తామన్నారు నగర పంచాయతీ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# వెంకాయ్యమ్మ మృతి తీరని లోటు



**అమలాపురం రూరల్, జనవరి 25, (ప్రభాత వార్త):** వ్యవసాయ కూలీల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు, వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకురాలు గుత్తాల వెంకాయ్యమ్మ మృతి ఎప్పటికి తీరని లోటని దళిత ఐక్యవేదిక సీనియర్ నాయకులు మెండు రమేష్ బాబు అన్నారు. అమలాపురం రూరల్ మండలం తాండవపల్లి గ్రామంలో బుధవారం ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ సర్పంచ్ పరమట శరత్ బాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు, బొంతు రవికుమార్, కైరం సత్తిబాబు, కుంచే రాము తదితరులున్నారు.





# పి.గన్నవరంలో జాతీయ ఓటర్ల దినోత్సవం

**పి గన్నవరం జనవరి 25 (ప్రభాతవార్త)** లోని గ్రేస్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు పాల్గొని ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారా దేశ పౌరులందరికీ సమానంగా ఇవ్వబడిన హక్కు ఓటు హక్కు అని అన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారందరూ తప్పనిసరిగా ఓటును నమోదు చేయించుకుని ఓటు హక్కును పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో తాడి శ్రీ వెంకటాచార్య, డిప్యూటీ తహసిల్దార్ గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పోతవరం మండల ప్రాథమిక పాఠశాల వద్ద మమతా స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు కోరుకొండ జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో ఎంపీపీ అంబటి భూలక్ష్మి పాల్గొని విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా ఓటు హక్కు పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడలి కొండయ్య, ఎంపీటీసీ పులపర్తి రాజారావు, మమతా స్వచ్ఛంద సేవాసమితి నాయకులు నల్లా పెదకాపు, గోసంగి వెంకటేష్, నేలపూడి రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**సఖినేటిపల్లి, జనవరి 25,ప్రభాత వార్త:**

మండల కేంద్రమైన సఖినేటిపల్లి లోని పాలెం 57వ పోలింగ్ బూత్ లో బుధవారం సీనియర్ ఓటరైన పెద్దింటి జగన్నాథాచార్యులను బూత్ లెవెల్ ఆఫీసర్ మరియు మహిళా సంరక్షణ కార్యదర్శిని మైలాబత్తుల. అనీల కుమారి దుశ్శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయిని విజయలక్ష్మి, కొండేటి దుర్గా రమణ, కొండేటి మణిశ్రీ,పరసా నాగమణి, సాలా కరుణ,పద్మావతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన ఓటర్లచే ప్రమాణస్వీకారం చేయించారు.

# ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జేసి



**సఖినేటిపల్లి,జనవరి 25, ప్రభాతవార్త:**

జనవరి 28 నుండి ఫిబ్రవరి 6 వరకు జరగనున్న అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య తిరు కళ్యాణోత్సవాల ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన్ చంద్ బుధవారం పరిశీలించారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వి సత్యనారాయణ, ఎంపీడీవో జి భీమారావు, ఎస్సై అడపా ఫణి మోహన్,డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ భాస్కర్, స్థానాచార్యులు వింజమూరి రంగాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయినవిల్లి వినాయకునికి సప్తనదీజలాలతో అభిషేకం





**అయినవిల్లి, జనవరి 25 ( ప్రభాత వార్త ) :**

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి.! నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధింకరు.!! సప్తనదీజలాల అభిషేకం ప్రతీ సంవత్సరం లాగానే బుధవారం మాఘ శుద్ధ సప్తమి పర్వదినమున భారతదేశములో జీవనదులు అయినటువంటి గంగ, యమున, గోదావరి, సరస్వతి, నర్మద, సింధు, కావేరి నదుల యొక్క జలములతో శ్రీ స్వామి వారికి అభిషేకము చాలా విశేషముగా జరిగింది. వ్యాసమహర్షి భారతమును రచించినపుడు విద్యాబలంగల శ్రీ విఘ్నేశ్వరుని వ్రాయమని కోరడమైనది. అందున ఆ గ్రంథాన్ని అత్యంత వేగవంతముగా వ్రాయుట జరిగింది. విద్యారంభే అను శ్లోకములో వినాయకుని పూజ చేయుట జరిగింది. శ్రీస్వామి వారి కరుణా కటాక్షముతో విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉత్తమమైన ఉత్తీర్ణత సాధించుటకు ప్రతి సంవత్సరం శ్రీ స్వామి వారికి లక్ష దూర్వములతో పూజించి లక్ష కలములను శ్రీ స్వామి వారి పాదముల చెంత ఉంచి ఆ కలములను విద్యార్థిని విద్యార్థులకు ఉచితముగా వితరణ చేయనున్నారు.రూ.550ల ఆ పై విరాళములు ఇచ్చు దాతలు యొక్క గోత్రనామాలతో పూజ జరిపించి ఏకాక ప్రసాదముగా కలములను తపాలా ద్వారా పంపించబడుతాయని ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో సప్తనదీ జలాలతో స్వామివారికి రుద్రాభిషేకము, చదువుల పండుగ మహోత్సవాలు పండితుల వేదఘోషల మధ్య బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా పరీక్షల సీజన్‌కు ముందు అయినవిల్లి ఆలయంలో అత్యంత వైభవంగా నిర్వహించే లక్ష పెన్నుల పూజ, సప్తనదీ జలాభిషేకం నిర్వహించారు ఆలయ అధికారులు.గణపతి కల్పం, గరిక పూజ, లక్ష్మీ గణపతి హోమం కార్యక్రమాలతో మూడురోజుల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మహాన్యాసం, ఏకాదశ రుద్రాభిషేకం, విఘ్నేశ్వర స్వామి పదాల చెంత లక్ష కలములసమర్పణ, సరస్వతీ గాయత్రీ హోమం జరుపారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు సప్తనదీ జలాలలో అభిషేకం నిర్వహించారు. ఈనెల 30న విద్యార్ధినీ, విద్యార్థులకు లక్ష కలముల వితరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ నంబూరి వెంకన్న బాబు రాజు, ట్రస్ట్ బోర్డు సభ్యులు , ఆలయ అర్చకులు, వేలాది మంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ భీమా అందజేత



**అమలాపురం టౌన్, జనవరి 25 ప్రభాతవార్త .**

అమలాపురం పట్టణం మున్సిపల్ 12వ వార్డ్ లో నివాసం ఉంటున్న కుచ్చుశ్రీను ఇటీవల మరణించారు మృతి ని భార్య కుచ్చుకుమారి ని పరామర్శించి వై. యస్. ఆర్ భీమా తక్షణ సహాయంగా రూ. 10 వేలు 12వ వార్డ్ కౌన్సిలర్ కట్టొజు సన్నయ్య దాసు మరియు 12వ వార్డ్ ఇంచార్జ్ కట్టొజు రాము అందజేశారు భీమా పరిహారం మిగతా మొత్తం నేరుగా నామిని గా ఉన్న మృతిని భార్య కుచ్చుకుమారి కి బ్యాంక్ ఖాతాలో జమచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టణ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు షేక్ కాజాబాబు జిల్లా వక్ఫ్ బోర్డ్ మెంబర్ కర్రర్ ఉసెన్, గున్నేపల్లి భీమాశంకర్, కట్టొజు దొరబాబు, చిక్కాల రవిశంకర్, సచివాలయం సిబ్బంది నాగమణి, శేఖర్ వార్డ్ వాలంటీర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి..

## శాస్త్రవేత్త డాక్టర్ గోవర్ధనరావు..



**అంబాజీపేట, జనవరి 25, ప్రభాతవార్త..**

కొబ్బరితోటలను తీవ్రంగా నష్టపరుస్తున్న గ్యానోడెర్మా, నల్లమచ్చ తెగుళ్లను నివారించేందుకు సమగ్ర సస్య రక్షణ యాజమాన్య పద్ధతులు పాటించాలని అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రం తెగుళ్ల విభాగ శాస్త్రవేత్త డాక్టర్ వి.గోవర్ధనరావు అన్నారు. మండలంలోని గంగలకుర్రు అగ్రహారంలో పార్వతీపురం మన్యం జిల్లా రావేప్ విద్యార్థులు కొబ్బరితోటలను ఆశించే తెగుళ్లపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గోవర్ధనరావు మాట్లాడుతూ కొబ్బరిలో తెగుళ్లను సకాలంలో గుర్తించి శాస్త్రవేత్తల సూచనలు, యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల మేలు జరుగుతుందన్నారు. అనంతరం క్షేత్ర స్థాయిలో కొబ్బరి తోటలను ఆశించిన గ్యానోడెర్మా, నల్లమచ్చ తెగుళ్లను గుర్తించేలా రావేప్ విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు.



## ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో

# ఆర్థిక సాయం అందజేత

**కాట్రేనికోన జనవరి 25 ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కాట్రేనికోన పంచాయతీ ఒకటవ వార్డ్ సంత మార్కెట్ ప్రాంతానికి చెందిన పుట్టే వెంకన్న ఇటీవల మోటర్ సైకిల్ మీద నుంచి ప్రమాదవశాత్తు కింద పడి తలకి బలమైన గాయం తగిలింది. డాక్టర్ లు బ్రెయిన్ కి ఆపరేషన్ చేయాలి అన్నారు .ఇప్పటి వరకు జరిగిన ట్రీట్మెంట్ తో చావు బ్రతుకుల మధ్య కొట్టిమిట్టులాడుతూ జీవిస్తున్నాడు. ఇంకా రెండు ఆపరేషన్స్ చేయాలని డాక్టర్ లు తెలిపారు .వెంకన్న కు ఇద్దరు ఆడపిల్లలు. తండ్రి అనారోగ్యం తో బాధపడుతూ ఉన్నారు ఆడపిల్లలు భవిష్యత్తు అతని మీదనే ఆధారపడి ఉంది.పేద కుటుంబం దాతల సాయం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో ఈ విషయాన్ని ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ తెలుసుకొని పుట్టే వెంకన్న కు చికిత్స నిమిత్తం 15 వేల రూపాయలు ఆర్థిక సాయం స్థానిక సర్పంచ్ గంటి సుధాకర్ గారి చేతుల మీదగా బుధవారం సాయంత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్గనైజెషన్ సభ్యులు నాగబత్తల జాను, బూసి రాంబాబు, ముడిదుడ్డి రాము,.ప్రసాద్,రాజేష్, వరప్రసాద్,సిద్దు,.అప్పారావు, నారాయణ రాజు, స్థానిక వైసీపీ నాయకుడు కముజు సర్వేష్ తదితరులు పాల్గొన్నారు

# ఓటు.. ప్రతీ పౌరుని హక్కు..

## ఓటే ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు..

## అంబాజీపేటలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం..



**అంబాజీపేట, జనవరి 25, ప్రభాతవార్త..**

ఓటు ప్రతి పౌరుని హక్కు అని, 18 ఏళ్లు నిండిన వయోజనులు ఓటరుగా పేరు నమోదు చేయించుకోవడం బాధ్యతగా గుర్తిరిగి ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని ఎంపీడీవో ఐ.రత్నరాజు అన్నారు. అమ్ముకోవద్దని, నమ్ముకుందామని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఐ.రత్నంరాజు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో ఆర్ఐ ఎండీ.ఇబ్రహీం అధ్యక్షతన జాతీయ ఓటర్ల దినోత్సవ%శీ%ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, ఓటును అమ్ముకోవద్దని,నమ్ముకుందామని పిలుపునిచ్చారు.ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఓటు హక్కు పై, ప్రజాస్వామ్య వ్యవస్థ పై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ మంచిగంటి సత్యవతి ను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టా పార్వతి, ఉప సర్పంచ్ సుంకర పేరయ్యానాయుడు,సూదాబత్తుల రాము, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, ఉపాధ్యాయులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. వక్కలంకలో సర్పంచ్ వాసంశెట్టి రేవతి, వైఎస్సార్సీపీ నాయకులు వాసంశెట్టి పెదబాబుల ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ యనమదల వెంకటేశ్వరరావు, యల్లమెల్లి దానియేలను ఘనంగా సత్కరించారు.

# డ్రాయింగ్ పోటీ విజేతలకు బహుమతి ప్రధానం చేసిన భాజపా నేతలు



**కాకినాడ రూరల్, జనవరి 25 (ప్రభాతవార్త) :** రూరల్ మండలం ఇంద్రపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం డ్రాయింగ్ పోటీల విజేతలకు భారతీయ జనతా పార్టీ నాయకులు బహుమతులు అందజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపుమేరకు పరీక్ష పై చర్చ కార్యక్రమం లో భాగంగ అసెంబ్లీ ఇన్చార్జ్ కవికొండల భీమ శేఖర్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షురాలు పితాని లీలావతి జిల్లా ట్రెజరర్ చోడిశెట్టి రమేష్ సహకారంతో ఇంద్ర పాలెం జడ్పీ హైస్కూల్ వద్ద విద్యార్థులతో డ్రాయింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు సర్టిఫికెట్స్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పరీక్షలను విద్యార్థులు ఒత్తిడి లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్ష రాసేందుకు సిద్ధంగా ఉండాలని దానికి మన ప్రధాని నరేంద్ర మోడీ ఉత్సాహభరితమైన వాతావరణం లో వారిలో స్ఫూర్తిని నింపి ఆత్మస్థైర్యాన్ని కలిగించి విధంగా గత ఏడు సంవత్సరాలుగా పరీక్ష పై చర్చ కార్యక్రమాన్ని నరేంద్ర మోడీ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈనెల 27న నరేంద్ర మోడీ 8వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా ఉన్నత పాఠశాలలలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా విద్యార్థుల తో ఇంట్రాక్ట్ అవ్వే కార్యక్రమం జరుగుతుందని స్కూల్ హెచ్ ఎమ్ పూర్తి సహకారం అందించాలని రంబాల కోరారు.. ఈ కార్యక్రమంలో యువమోర్చా జిల్లా అధ్యక్షులు అనపర్తి వెంకటేష్ మండల అధ్యక్షుడు కాళ్ల ధనరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు కే చిన అప్పాజీ,ఉన్నత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 26న రైతు ట్రాక్టర్ల ర్యాలీ..

## రైతుసంఘాల సమన్వయ సమితి



**అమలాపురం టౌన్ ,జనవరి 24 ప్రభాతవార్త**

రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26వ తేదీ న రైతు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రైతు సంఘాల సమన్వయ సమితి రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని జరిగే ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయాలని రైతుసంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో అమలాపురం ప్రెస్ క్లబ్ నందు రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు. ఈరౌండ్ టేబుల్ సమావేసానికి రైతుసంఘాల సమన్వయ సమితి చైర్మన్ యాళ్ళ బ్రహ్మానందం అధ్యక్షతన జరిగింది. రైతు సంఘం రాష్ట్ర నాయకులు దేగా ప్రభాకర్, రైతుపరిరక్షణ సమితి కన్వీనర్ కె సత్తిబాబు, కోకన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, టిడిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మట్టా మహలక్ష్మీ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ అదికార ప్రతినిధి ముషిని రామకృష్ణారావు ,కోనసీమరైతు పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అయితా బత్తుల సుభాషిణి ,రైతు సంఘం నాయకులు చెల్లిబోయిన కేశవశెట్టి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పచ్చిమాల వసంతకుమార్, వేగిరాజు వెంకట్రాజు , జనసేన పార్టీ నాయకులు డిఎస్ ఎన్ కుమార్ , రైతుసంఘం ఉపాధ్యక్షులు జంపన ప్రసాదరావు , రైతుసంఘం నాయకులు చెల్లిబోయిన తాతారావు , గొపాలకృష్ణ లు మాట్లాడారు. రిపబ్లిక్ డే సందర్భంగా అమలాపురం టిటిడి కళ్యాణ మండపంనుండి ఉదయం 10గంటలకు ట్రాక్టర్ ర్యాలీ ప్రారంభమౌతుందని కలెక్టరేట్ వరకూ సాగుతుందని పెద్దఎత్తున రైతాంగం ర్యాలీలో పాల్గోనాలని కోరారు.

# శ్రీ ఎస్వీ కళాశాల విద్యార్థికి సిల్వర్ మెడల్ కైవసం



**అమలాపురం టౌన్, జనవరి 25 ప్రభాతవార్త.**

శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థికి వెయిట్ లిఫ్టింగ్ మరియు పవర్ లిఫ్టింగ్ లో సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ, రాజమండ్రీ లో జరిగిన వెయిట్ లిఫ్టింగ్,పవర్ లిఫ్టింగ్ పోటీలో యూనివర్సిటీ స్థాయిలో ద్వితీయ మరియు తృతీయ బహుమతి సాధించిన శ్రీ వేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్, అమలాపురం విద్యార్థి గుత్తుల కార్తికేయను కళాశాల యాజమాన్యం సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ కె . వి ఆర్.ఎన్ నరసింహారావు, ప్రిన్సిపాల్ కె. ఎస్ .వి. ఎన్ మనోహర్ అభినందించారు ఈ కార్యక్రమం లో కాలేజీ ఏ .ఓ కరాటం ప్రవీణ్, కే.శ్రావణ్ దీలిప్ ఆద్యాపకులు యాలంగి వరప్రసాద్, బి.శ్రీనివాస్,చోడే జాన్ పాల్, సంసొన్, కె. వెంకటేష్, శ్రీ లక్ష్మీ, అనురాధ, కె. సత్య పాల్గొన్నారు.

# రోడ్ ప్రమాదాల నివారణకు అవగాహన



**అమలాపురం టౌన్, జనవరి 24 ప్రభాతవార్త.**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎ.పి రోడ్ సేఫ్టీ ఎన్ జి ఓ తూర్పు రీజనల్ చైర్మెన్ అరిగెల వెంకట రామారావు కోనసీమ ఆంధ్రప్రదేశ్ రోడ్ సేఫ్టీ ఎన్ జి ఓ ఆటో చిన్నకారులు నడుపు వాహనం దారులకు బుధవారం అవగహన కల్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రోడ్ భద్రత పై వారోత్స వాలు సందర్భంగా రోడ్ ప్రమాదాల నివారణకు, డ్రైవర్లుకు , ప్రజలకు, .ప్రమాద నివారణకు మినిస్ట్రీ అఫ్ రోడ్ ట్రాన్స్పోర్ట్, హై వే వారి ఆదేశాలు మేరకు అవగాహన కార్యక్రమాలు, కర పత్రాలు ద్వారా ప్రచారం చేస్తున్నామని చెప్పారు. వాహనం దారులకు రోడ్ ప్రమాదల నివారణకు కు తీసుకోవలిసిన భద్రత గురించి వివరించారు ఈకార్యక్రమంలో ఎన్ జి ఓ సభ్యులు పాల్గొన్నారు

# ఇంచార్జ్ తాహసిల్దార్ గా కిషోర్ బాబు బాధ్యతలు స్వీకరణ



**కొత్తపేట జనవరి25 ప్రభాతవార్త:**

ప్రస్తుతం ఆలమురు తహసిల్దార్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న జి.లక్ష్మీపతి పదోన్నతి పై పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పదోన్నతిపై వెళ్లారు. దీంతో ప్రభుత్వం ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు కొత్తపేట మండల తాహసిల్దార్గా విధులు నిర్వహిస్తున్న జి.డి.కిషోర్ బాబును ఇంచార్జ్ తహశీల్దార్గా నియమించడంతో మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్ పోస్టులు కేటాయింపులో భాగంగా లక్ష్మీపతిని పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా (వర రామచంద్రపురం యూనిట్-1) నియమించిందన్నారు. ఖాళీ అయిన ఆ స్థానంలో ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నాను అన్నారు. అలాగే ప్రజా సమస్యలలో భాగంగా రెవెన్యూ పరిధిలో ఉండే ప్రతి సమస్యను ఉన్నతాధికారులు, క్రింది స్థాయి ఉద్యోగుల సహాయ సహకారాలతో సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

# విద్యార్థులకు ఎన్నికల గూర్చి నమూనా నిర్వహణ



**కొత్తపేట జనవరి25 ప్రభాతవార్త:**జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా స్థానిక సిధ్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠాశాలలో ఘనంగా నిర్వహించారు,ముందుగా విద్యార్థులందరికీ నమూనా పోలింగ్ బూత్ ఏర్పాటు చేసి ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలి అనే విషయాన్ని అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తపేట మండల రెవెన్యూ ఆఫీసర్ కిషోర్ బాబు ఫాల్గొని విద్యార్థులకు ఓటరు దినోత్సవం గూర్చి వివరణ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సత్యనారాయణ ,డైరెక్టర్ నారాయణరావు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మామిడికుదురు.జనవరి25 ప్రభాతవార్త.**

మండలంలోని పాసర్లపూడి కొండాలమ్మ చింత సెంటర్లో మంగళవారం రాత్రి జాతీయ రహదారి 216 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్లు శ్రీనివాస్(48) అనే వ్యక్తి మృతి చెందినట్లు నగరం ఎస్.ఐ.షేక్ జానీబాషా తెలిపారు. యలమంచిలి మండలం చిన్నపాలెం గ్రామానికి చెందిన శ్రీనివాస్ అమలాపురం వెళ్ళి తిరిగి వస్తుండగా కొండాలమ్మ చింత వచ్చే సరికి వెనుకనుండి లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతుని కుమారుడు వినయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ.బుధవారం తెలిపారు.

# ఓటు.. పౌరుడి అస్తిత్వానికి ప్రతీక

## కళాశాల చైర్మన్ డి.వి.వి.ఎస్.



**మామిడికుదురు.జనవరి25 ప్రభాతవార్త.**

ఓటు.. హక్కు అనేది పౌరుడి అస్తిత్వానికి ప్రతీకని దీప్తి విద్యా సంస్థల చైర్మన్ డి.వి.వి.సత్యనారాయణ అన్నారు. మామిడికుదురు దీప్తి డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో జాతీయ సేవా పథకంలో భాగంగా బుధవారం ఆయన విద్యార్థులతో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అలాగే 18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, నిజాయితీగా ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ స్థితి, గతులను మార్చే శక్తి ఓటుకు ఉన్నదని.. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రిన్సిపాల్ మోకా రంగారావు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ అధికారులు వాసంశెట్టి నాగరాజు, అడబాల ఈశ్వరరావు, కోడూరి వెంకటేష్, కడలి మురళి శ్రీనివాస్, వనిమిశెట్టి త్రినాథ్, గాడి సతీష్ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాన్ తృతీయ వార్షికోత్సవం వేడుకలు



**అమలాపురం టౌన్, జనవరి 25 ప్రభాతవార్త.**

ఇస్కాన్ తృతీయ వార్షికోత్సవం వేడుకలు సందర్భంగా మాచిరాజు వారి వీధిలో ఇస్కాన్ కార్యాలయానికి సౌత్ ఆఫ్రికా, కెన్యా దేశాల్లో ప్రచారం చేస్తున్న శ్రీ త్రిదండి రామ గోవింద స్వామి మహారాజ్ విచ్చేశారు, ఈ సందర్భంగా వారు శ్రీ కృష్ణ లీలలు పై ప్రసంగం మరియు సందేశం ఇచ్చారు..మరియు హరినామ సంకీర్తన జరిగింది. భక్తులు కార్యక్రమానికి విచ్చేసి శ్రీ జగన్నాథ స్వామి సంపూర్ణ అనుగ్రహాన్ని పొందారు.అలాగే అన్నదాన ప్రసాదం వితరణ జరిగింది.

# ప్లాస్టిక్ ఫ్లెక్సీలు వద్దు- క్లాత్ ఫ్లెక్సీ లే ముద్దు

- నేటి నుండి నిషేధం తప్పదంటున్న ప్రభుత్వం
- ఆందోళనలో యాజమాన్యాలు కార్మికులు
- ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలంటున్న ప్రతిపక్షాలు
- హైకోర్టులో తేలనున్నప్లాస్టిక్ ఫ్లెక్సీల భవితవ్యం



**కాట్రేనికోన జనవరి 24 ప్రభాతవార్త:**

కాట్రేనికోన జనవరి 25 ప్రభాతవార్త: మనిషి జీవితంలో ఫ్లెక్సీలు ఒక భాగంగా మారిపోయాయి మనిషి పుట్టింది మొదలుకొని చావు వరకు ఫ్లెక్సీ వెంటాడుతూనే ఉంది రాజకీయ నాయకులు తమ స్వాగత సత్కారాలకు శంకుస్థాపనలు సమావేశాలకు వీటి అవసరం చెప్పనక్కర్లేదు అయితే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఫ్లెక్సీ తయారీదారులు వినియోగదారులపై పర్యావరణ పరిరక్షణ లో భాగంగా నిషేధం అనే బాంబును పేల్చింది 2027 నాటికి ఆంధ్రప్రదేశ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తయారు చేస్తామని ఇందులో భాగంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధించి క్లాత్ మిక్సీ లను వినియోగించాలని విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్య మంత్రి స్వయంగా ఒక ప్రకటన చేశారు 2022 సెప్టెంబర్ ఒకటి నుండి ఈ నిషేధం అమలు చేయాలని ప్రభుత్వం భావించింది అయితే ఫ్లెక్సీ యాజమాన్యాల ఆందోళనతో 2022 నవంబర్ 1 వరకు గడువు పెంచింది మరోసారి యాజమాన్యాల వినతితో 2023 జనవరి 26 వరకు గడువు పెంచింది ఇప్పుడు సమయం దగ్గర పడింది దీంతో ఫ్లెక్సీ యాజమాన్యం కార్మికుల లో ఆందోళన నెలకొంది ఈసారి కచ్చితంగా నిషేధాన్ని అమలు చేయవలసిందేనని ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉంది సంబంధిత శాఖ అధికారులు ఫ్లెక్సీ యజమాన్యులకు చేస్తున్న హెచ్చరికలు ఎందుకు సాక్షిభూతాలుగా నిలుస్తున్నాయి నిషేధం అమలయితే కార్పొరేషన్లు మున్సిపాలిటీలు పంచాయతీలు ఫ్లెక్సీ తయారీదారులు వినియోగదారులపై కొరడా జూలించే అవకాశం ఉంది దీనిలో భాగంగా అపరాధ రుసుం విధించడంతోపాటు ఇతర చర్యలు తీసుకునే అవకాశం లేకపోలేదు లి ఆందోళనలో ఫ్లెక్సీ యాజమాన్యాలు కార్మికులు: బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని కొంతమంది అప్పులు చేసి మరి కొంతమంది ఫ్లెక్సీ మిషన్లు ఇతర సామాగ్రి కొనుగోలు చేసుకుని కార్మికులను ఏర్పాటు చేసుకుని అద్దె షాపుల్లో నిర్వహిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు అయితే జీవో నెంబర్ 65 ద్వారా ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వీరి పాలిట గుదిబండగా మారింది ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 150 ఫ్లెక్సీ తయారీ యూనిట్లు ఉన్నట్లు సమాచారం వీటిపై ప్రత్యక్షంగా పరోక్షంగా వందల మంది ఆధారపడి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు ప్రభుత్వం నిర్ణయం వల్ల తాము నష్టపోతున్నామని యూనిట్లను నిర్వహించలేమని వీరు ఆందోళన చెందుతున్నారు లక్షలాది రూపాయలు అప్పులు చేసి కొనుగోలు చేసిన మిషన్లు నిరుపయోగంగా మారిపోతాయని క్లాత్ ఫ్లెక్సీల తయారీకి ఇవి పనిచేయవని దీంతో మరలా అప్పులు చేసి కొత్త మిషన్లు కొనుగోలు చేయవలసి ఉంటుందని వీరు చెప్పుకొస్తున్నారు మూలిగే నక్కపై తాటి కాయ పడ్డట్లు కరోనా తర్వాత తమ వ్యాపారాలు సరిగ్గా సాగడం లేదని ఇప్పుడు నిషేధం మరింత చీకట్లోకి నెట్టేస్తుందని వీరు ఆందోళన చెందుతున్నారు

### వాటికి వీటికి తేడా ఏమిటి:

ప్లాస్టిక్ ఫ్లెక్సీలు స్థానంలో క్లాత్ ఫ్లెక్సీలను తయారు చేసే యంత్రాలను కొనుగోలు చేయవలసి ఉంటుంది వీటి ఖరీదు రూ 25 లక్షలు పైబడి ఉంటుంది ప్లాస్టిక్ ఫ్లెక్సీ తయారీకి అడుగు ఒక్క ఇంటికి రూ 10 నుండి రూ 20 వరకు ఉండగా క్లాత్ ఫ్లెక్సీ తయారీకి అడుగు ఒక్క ఇంటికి రూ 30 నుండి రూ 60 వరకు ఉండే అవకాశం ఉంది నిర్వహణ ఖర్చు అధికంగా ఉంటుంది అది కూడా వినియోగదారులపై పడుతుంది ప్లాస్టిక్ ఫ్లెక్సీ లో ఉండే నాణ్యత క్లాత్ ఫ్లెక్సీలో ఉండకపోవచ్చు దీని తయారీ సమయం కూడా ఎక్కువగా ఉంటుంది తద్వారా వినియోగదారులు దీనిపై మోజు చూపే అవకాశం లేకపోవచ్చు దీంతో తమ వ్యాపారాలు మరింత దిగజారి అప్పుల్లో కూరుకుపోయే అవకాశం ఉందని తయారీదారుల వాదన వీటిపై ఆధారపడ్డ తమ బతుకు రోడ్ల పాలు అవుతుందని కార్మికుల రోదన.

### ప్రత్యామ్నయం చూపించాలి:

ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పర్యావరణ పరిరక్షణ లో భాగంగా కాదనలేమని అయితే ఫ్లెక్సీ యాజమాన్యాలు నష్టపోకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూపించి అనంతరం నిషేధం అమలు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి కొత్త మిషన్ల కొనుగోలుకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు సదరు యాజమాన్యాలకు అందించాలని కోరుతున్నాయి

### కోర్టులో తేలనున్న ఫ్లెక్సీ భవితవ్యం

ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తూ ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 65ను సవాల్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఫ్లెక్సీల సంఘం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసింది దీనిపై అభ్యంతరాలు ఉంటే తెలపాలంటూ సదరు న్యాయస్థానం సంబంధిత అధికారులను కోరింది ఈనెల 23 వరకు గడువు ఇచ్చింది కానీ సంబంధిత అధికారులు మరో వారం రోజులు గడువు అడిగారని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఫ్లెక్సీ యాజమాన్యం సంఘ అధ్యక్షులు కల్వకొలను ఉమా తెలియజేశారు 24వ తేదీ మంగళవారం అమలాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఫ్లెక్సీ యజమానులకు సమావేశాన్ని నిర్వహించారని 27వ తేదీ నుండి కచ్చితంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీలను తయారు చేస్తే ఒక్క అడుగుకు రూ వంద రూపాయలు అపరాధ రుసుము విధిస్తామని చెప్పడంతో అసలు విధివిధానాలు తెలియజేస్తే ఆ ప్రకారం నడుచుకుంటామని తెలియజేయడంతో సదరు అధికారి తను వద్ద సరైన సమాచారం లేదని చెప్పారని ఉమా అన్నారు పొల్యూషన్ బోర్డ్ కూడా ఇందులో భాగస్వాములుగా ఉంటారని అనడంతో వారితో కూడా సమావేశం ఏర్పాటు చేయాలని సదరు అధికారిని కోరినట్లు ఆయన చెప్పారు మరో రెండు రోజుల్లో ఈ విషయమై హైకోర్టు తన తీర్పును వెలువరించే అవకాశం ఉందని ఉమ వివరించారు

## వైసీపీ పాలనలో తిరోగమనంలో రాష్ట్రం



**అల్లవరం, జనవరి 25, ప్రభాత వార్త:** వైసీపీ అరాచక పాలనలో రాష్ట్రం తిరోగమనంలో ప్రయాణిస్తుందని టిడిపి అమలాపురం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ అయితా బత్తుల ఆనందరావు విమర్శించారు. అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలో సీతారామపురం, రామేశ్వరం లో అల్లవరం మండల అధ్యక్షుడు దెందుకూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. అమలాపురం మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జి అయితాబత్తుల ఆనందరావు పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం వలన వారికి కలిగిన సమస్యలను అడిగి తెలుసుకుని ప్రోగ్రామ్ ఫారం పై రాసుకున్నారు. తెలుగుదేశం పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించాలని, పెరిగిన ధరలు తగ్గాలన్న, రోడ్లు బాగుపడాలన్నా, యువతకి ఉద్యోగాలు రావాలన్న మళ్ళీ చంద్రబాబు ముఖ్య మంత్రిగా మన రాష్ట్రానికి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మంతెన సురేష్ రాజు, వేగిరాజు వెంకటరాజు,మల్లుల పోలయ్య , పొలమూరి ధర్మపాల్, కడలి వెంకటేశ్వరరావు, చింతా శ్రీనివాస్ ,గోసంగి స్టాలిన్ బాబు, వడ్డీ సుభాషిని, అధికారి బాబ్జి, కోపనాతి తాతాజీ, గుబ్బల నాగేశ్వరరావు, పోతుల నాగరాజు, మామిడిశెట్టి శ్రీనివాసరావు, ముత్తాబత్తుల రాంబాబు , తోట నరసింహారావు, కాంగ్రేగుల వీర వెంకట సత్యనారాయణ, ముత్యాల బాబీపాల్గొన్నారు.

## బోడసకుర్రులో జాతీయ ఓటర్ల దినోత్సవం



**అల్లవరం, జనవరి 25, ప్రభాతవార్త:** బోడసకుర్రు గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన జాతీయ ఓటర్ల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ను సత్కరించారు. గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు ,పాలకవర్గ సభ్యులు కారాడి నాగలక్ష్మి,పొట్టుపోతు పోచమ్మ, చింతా శ్రీను, ఓలేటి పరమేశ్వరరావు, ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను, వీఆర్వో గెద్దాడు సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు మట్టపర్తి షణ్ముఖ రామ్, సచివాలయం ఉద్యోగులు వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎంపీ అనురాధ



**అల్లవరం, జనవరి 25, ప్రభాత వార్త:** అల్లవరం మండలంలోని మొగళ్లమూరు, తూర్పులంక, అల్లవరం, రెల్లుగడ్డ గ్రామాలకు చెందిన 60 మంది మహిళలకు ఓఎన్జీసీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్లను అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ బుధవారం పంపిణీ చేశారు. మొగళ్లమూరులోని ఎంపీ క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీ అనురాధ మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదిగేందుకు చేత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఓఎన్జీసీ సహకారంతో అందించిన కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొనుకు గౌతమి, ఎంపీపీ ఇళ్ల శేషారావు, వైస్ ఎంపీపీ వడ్డీ గంగా, ఎంపీటీసీ పులుసుగంటి రాజేశ్వరి, సర్పంచ్ లు రాయుడు విష్ణు, రాపాక విజయలక్ష్మి, బర్రె సీతారత్నం, సాధనాల నాగమణి, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ సుబ్రమణ్యంకు సతీవియోగం...



**అమలాపురం రూరల్ , జనవరి 25, (ప్రభాత వార్త):** అమలాపురం మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి సతీవియోగం కలిగింది. బండారులంక గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి భార్య ధనలక్ష్మి (60) బుధవారం తుది శ్వాస విడిచారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ధనలక్ష్మి మృతితో బండారులంక గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. ఆమె మృతికి సంతాప సూచికంగా బట్టల షాపులను స్వచ్ఛందంగా మూసివేశారు. ధనలక్ష్మి మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

## వైసీపీ నాయకుడు చంద్రరావుకు ఘన నివాళులు



**అయినవిల్లి, జనవరి 25 ( ప్రభాత వార్త )** : అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు గన్నవరపు చంద్రరావు హఠాన్మరణంతో వారి కుటుంభసభ్యులను బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు చీకురుమెల్లి వెంకటేశ్వరరావు అయినవిల్లి గ్రామంలో చంద్రరావు స్వగృహానికి వెళ్ళి బుధవారం వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు.వారి పవిత్ర ఆత్మకుశాంతి కలగాలని భగవంతుని కోరుకుంటూ వారి కుటుంభానికి మనోధైర్యం ఉండాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అయినవిల్లి కొప్పనాతి శ్రీరామచంద్రమూర్తి తదితరులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## టాక్స్ చెల్లించని వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ రద్దు చేస్తాం

**కత్తిపూడి ఎం వి ఐ బి శ్రీనివాస్**



**శంఖవరం జనవరి 25 ప్రభాత వార్త.** వాహనమునకు సంబంధించిన టాక్స్ 30/06/2022 తరువాత చెల్లించలేదో వారికి కమిషనర్ ఆఫీసు నుండి షోకాజు నోటీసులు పంపించడం జరిగిందని కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ తెలిపారు బుధవారం ఆయన మాట్లాడుతూ నోటీసు అందుకున్న ఏడు రోజుల లోపల వాహన యజమానులు రోడ్డు టాక్స్ కట్టని యెడల వారి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ రద్దు చేయడం జరుగుతుంది. ఇలా టాక్స్ కట్టని వాహనములు కత్తిపూడి యూనిట్ ఆఫీస్ పరిధిలో సుమారుగా 315 వరకు ఉన్నాయని. జనవరి 31 వరకు స్పెషల్ డ్రైవ్ చేయడం జరుగుతుంది, ఈ డ్రైవ్ లో వాహనం గాని పట్టుబడితే రెండు రెట్లు జరినామా విధించబడుతుందన్నారు. కావున టాక్స్ కట్టని వాహనదారులందరూ జరినామా బారిన పడకుండా వాలంటరీగా టాక్స్ కట్టుకొని రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ క్యాన్సిల్ అవ్వకుండా చూసుకోవాలని ఆయన కోరారు ఆయన వెంట కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు



## హైవేపై లైట్లు వెలగక పోవడం వల్లే రోడ్డు ప్రమాదాలు

**-రోడ్డుపై బైఠాయించిన నీలాద్రిరావుపేట గ్రామస్తులు**

**గండేపల్లి జనవరి 25 (ప్రభాతవార్త):** హైవేపై లైట్లు వెలగకపోవడం వల్లే అనునిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరగడంతో ఆగ్రహానికి గురైన గ్రామస్తులు సర్పంచ్ ములంపాక సురేష్ బాబు ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించారు. హైవే అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేదని హైవేని ఆనుకుని నీలాద్రిరావుపేట, జడ్ రాగంపేట గ్రామాలు ఉండటంతో రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం హైవే అధికారులు వచ్చి సమస్య పరిష్కరించే వరకు రోడ్డుపై నుండి లేచేది లేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో స్థానిక ఎస్సై గణేష్ కుమార్ ఆందోళనకారులను వారించి హైవే అధికారులతో మాట్లాడి ఒకటి రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు ధర్నా విరమించారు. రోడ్డుకు ఇరువైపులా సుమారు ఐదు కిలోమీటర్ల ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.

## జ్వరంతో మృత్యువాత పడుతున్న పందులు

### మాంసం అమ్మకాలు నిలిపివేత

### వ్యాది నిర్ధారణ కు పరీక్షలు



**అమలాపురం,జనవరి25, ప్రభాతవార్త.** జ్వరం,శ్వాస కోశ సమస్యలతో పందులు వందలకొలది మృత్యువాత పడుతున్నాయి. డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో గత రెండు వారాలుగా ఆయాసంతో ఊపిరాడక, కొట్టు మిట్టాడుతూ చనిపోతున్న పందుల నుంచి రక్తం వస్తోండడంతో కలకలం రేపుతోంది.అమలాపురం పట్టణంలో కొద్ది రోజులు గా ఒకదాని తర్వాత ఒకటి వరసగా పందులు చనిపోతున్న ఘటన నేపథ్యంలో పందులు పెంపకం దారులు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు.మున్సిపల్ అధికారులు సమాచారం ప్రకారం దాదాపుగా 200 పందులు చనిపోయనట్లు నిర్ధారణ కాగ , పందుల పెంపకం దారులు చెప్పిన వివరాల ప్రకారం రెట్టింపు పైమాటే. పందులు చనిపోవడంపై అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. కమీషనర్ వొమ్మి అయ్యప్పనాయుడు పశు వైద్యాధికారుల దృష్టి కి తీసుకువెళ్ళారు.చనిపోయిన పందులను సహాయ సంచాలకులు డా ఎల్ విజయారెడ్డి పోస్ట్ మార్టం నిర్వహించారు. రక్తం, కొన్ని అవయవాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్ కు ,పశువ్యాది నిర్ధారణ కేంద్రంకి పంపించారు.పంది మాంసం అమ్మకాలు నిషేధం విధించారు.అలాగే పట్టణంలో మిగిలిన పందులను ముందు జాగ్రత్త చర్యలు గా వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు. నివేదికలు వచ్చాకే వ్యాది నిర్ధారణ అవుతుందని అదికారుల చెబుతున్నారు.నోటి వెంట, వెనుక నుంచి కూడా రక్తం కారడాన్ని గుర్తించి నట్లు పశు వైద్యులు విజయారెడ్డి తెలిపారు. శరీరం రేగి వుందని అయితే ఇవి రక్త విరోచనాలా ,ఇతర వైరస్ వ్యాదులా ,లేదా ఏదైనా విష పదార్థాల వలన అన్నది నివేదిక ద్వారా గుర్తించడం జరుగుతుందని జిల్లా పశు సంవర్ధకశాక అదికారి డా జైపాల్ అన్నారు.


















Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

## వైఎస్సార్సీలో బయటపడ్డ విభేదాలు
# సామినేని, వెల్లంపల్లి నడుమ లడాయి




**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా వైకాపాలో వర్గ విభే దాలు బయట పడుతున్నాయి. విజయవాడలో కార్య కర్తల ముంగిట నువ్వు పోటు గాడివా? మేనగా డివా! లాంటి మాటలతో పరస్పర సింహా పంజలు చేసుకున్నారు. విజయవాడలో కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించిన ఆకుల శ్రీనివాసరావు 2014 ఎన్నికల్లో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు పోటీ చేసారు.అప్పుడు బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన వెల్లంపల్లి ఆకుల పోటీలో లేకపోతే గెలిచేవాడినే ప్రచారం జరిగింది.దాంతో ఈ ఇద్దరి మధ్య రాజకీయ పోసుగులేదు. సుదీర్ఘకాలం కాంగ్రెస్‌లో ఉన్న ఆకుల శ్రీనివాసరావు జీవీఎల వైకాంగ్రెస్‌కు దగ్గర య్యారు. ఆయన కుమార్తె వివాహం త్వరలో జరుగనున్నది.రాజకీయాల మాట ఎలా ఉన్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుకు బంధుత్వం ఉంది.ఆ దనువుతో భాను ఆకుల శ్రీను తీసుకుని సీఎం జగన్ వద్దకు వెళ్ళారు.శ్రీనివాస్ తన కూతురు వివాహానికి రావాలని జగన్ కోరారు.అయితే ఇదే అంశంపై సామినేని,వెల్లంపల్లిపై వాగ్వాదం చోటుచేసుకుంది.తనకు తెలియకుండా తనపై పోటీ చేసిన ఆకులను సీఎం వద్దకు తీసుకుని వెళ్ళడమేమిటనేది వెల్లంపల్లి వాదన. ఆకుల శ్రీను తనకు బంధువని, అంత కాకుండా దివంగత వైఎస్సాఆర్‌కు దగ్గరని,ఇందులో రాజకీయాల ప్రస్తావన ఎందుకని భాను వాదన,అయితే ఈ అంశంపై వెల్లంపల్లి తీవ్ర మనస్తాపానికి గుర య్యారు.ఆయన విషయాన్ని తీవ్రంగా తీసుకున్నారు.మొదట ఈ ఇద్దరి నాయకుల మధ్య సమన్వయంతో సాగినా తరువాత అదుపు తప్పింది.అయితే అనంతర పరిణా మాల్లో వెల్లంపల్లి.సామినేని ఒకరికొకరు సమాధాన పడినట్లు సమాచారం. అందు బాటులో ఉన్న కథనాలను అనుసరించి సామినేని, వెల్లంపల్లి మంచి సన్నిహితులు.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం
## మరో ఐదుగురికి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం, కల్‌రోడ్‌పల్లి వద్ద డివైడర్‌ను ఢీకొట్టిన టవేరా, సంఘటనా స్థలికి ఎఎస్పీ కులశేఖర్



**చంద్రగిరి, జనవరి 25 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం పాలైన విషాదకర దుర్ఘట బుధవారం కల్‌రోడ్‌పల్లి వద్ద జరిగింది. మండల పరిధిలోని పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి కల్‌రోడ్‌పల్లి వద్ద టవేరా వాహనం డివైడర్‌ను ఢీకొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెం దగా చికిత్స పొందుతూ మరొకరు సునీల్ మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో నలుగురు గాయాలపాలవగా, వీరిలో మరొకరి పరిస్థితి విషమంగా వున్నట్లు సమాచారం. మహారాష్ట్ర షోలాపూర్ నుండి తిరుమల శ్రీవారి దర్శ నార్థం రిషీకేష్, మయూర్, అజయ్, రోహన్, అంబదాస్, శ్రీనర్కేకర్, అం తయ్య, సునీల్, రాహుల్ 9మంది భక్త బృందం ఈ నెల 23న బయలుదేరి వచ్చారు. తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకుని బుధవారం కాణిపాకం వెళుతుండగా అతివేగంతో డివైడర్‌ను ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో అంతర్ ఆనంత్ తెంబుకర్, మయూర్ మట్టమతి, రిషీకేష్ చందన్, అజయ్ నంగనాద్ లుత్తే, సునీల్‌మృతి చెందారు. ప్రమాదం జరిగిన తీరును గమనిస్తే హృదయం ద్రవించక మానదనే రీతిన కారు ముందు భాగం ఛిద్రమయ్యింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న ఎఎస్పీ కులశేఖర్, డిఎస్పీ నరసప్ప, సిఐ ఓబులేష్, ఎస్ఐ హిమబిందు సంఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను 4 అం బులెన్స్‌ల ద్వారా తిరుపతికి రుయాకు తరలించారు. పోలీసులు కేసు నమో దు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం: ఆదోని యువతి మృతి



**ఆదోని, జనవరి 25:** అమెరికాలోని సియాటిల్ నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు యువతి ప్రాణాలు కోల్పోయింది. వేగంగా వచ్చిన పోలీస్ కార్ ఢీకొట్టడంతో యువతికి తీవ్రగాయాలయ్యాయి. యాక్సి డెంట్ విషయం తెలిసి అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని, యువతిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందు తూ తుదిశ్వాస వదిలింది. ఈ ప్రమాదంలో చనిపోయిన యువతిని ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలుజిల్లా ఆదోనికి చెందిన కందుల జాహ్నవిగా గుర్తించారు. ఈ మేరకు ప్రమాదం విషయాన్ని జాహ్నవి కుటుంబసభ్యులకు అధికారులు సమాచారం అందిం చారు. సియాటిల్‌లో ఉంటున్న కందుల జాహ్నవి, సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో థామస్ స్ట్రీట్‌లో నడుచుకుంటూ వెళుతోంది. ఇంతలో వేగంగా దూసుకొచ్చిన పోలీస్ వాహ నం ఆమెను ఢీకొట్టింది. దీంతో జాహ్నవికి తీవ్ర గాయాలయ్యాయి. అం బులెన్స్‌లో ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తుండగా, జాహ్నవి మరణిం చింది. కాగా ఈ ప్రమాదానికి కారణమైన అధికారి 2019నుంచి విధులు నిర్వహిస్తు న్నాడని సియా టిల్‌పోలీసులు చెప్పారు. అయితే అతని వివరాలను మాత్రం బయట పెట్టలేదు. యాక్సిడెంట్ ఎలాజరిగిందనే విషయాన్ని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# గుడిమల్లం, తొండమనాడు దేవాలయాలను సందర్శించిన వల్లభ వెంకట విశ్వనాథం స్వామి

**శ్రీకాళహస్తిరూరల్, జనవరి 25 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి నియో జకవర్గం ఆధ్యాత్మిక నిలయంగా విరాలజిల్లుతుంది. చారత్రిక,పురావస్తు ప్రాధాన్యత కల్గిన పలు దివ్యక్షేత్రాలు ఈ నియోజకవర్గంలో ఉన్నాయి. శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలంలో శైవ, వైష్ణవ ఆలయాలున్నాయి.ఈ నేపథ్యంలో ఈ రెండు ఆల



తొండమనాడు ఆలయంలో స్వామి వల్లభ విశ్వనాధం స్వామి

యాలను పర్యాటక కారిడార్‌లో అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసు కుంటున్నాయి.ఈ ఆలయాలను బుధవారం ఉత్తరభారత దేశంలోని న్యూఢిల్లీ కేం ద్రంగా ఆశ్రమాలను నిర్వహిస్తున్న వల్లభ వెంకట విశ్వనాధం స్వామి తిరుమలేశుని దర్శనానికి వచ్చారు. ఆయనకు శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి సపరిచర్యలు అందించారు. తరువాత తన నియోజకవర్గంలోని చారిత్రా త్మక ఆలయాలను సందర్శించాలని కోరారు. ఆయన అభ్యర్థన మేరకు శ్రీపాద వల్లభ వెంకట విశ్వనాధం స్వామి తన శిష్యబృందంతో వచ్చారు. శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్ పురంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత వెం కటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆయనకు ఆలయం వద్ద భారీ స్వాగతం ఏర్పాటు చేసారు.ఓ వైపు వైకాపా శ్రేణులు,మరో వైపు గ్రామస్థులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. స్వామిని పూల మాలలు, వర్షం కురిపించారు. కాగా ఆలయ మర్యాదలతో వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా స్వామి ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఆలయం అతి పురాతనమైనదని దీనిని తొండమాన్ చక్రవర్తి నిర్మించారని వివరించారు. అంతేకాక ప్రస్తుతం టిటిడి ఈ ఆలయాన్ని అభివృద్ధి పరుస్తున్నారని వివరించారు. ఆలయాల అభివృద్ధి, పారి శుద్ధ్యం, నిర్వహణ చక్కగా ఉందని స్వామి అభినందించారు.

# పోడు పట్టాల కోసం గిరిజనుల ర్యాలీ



రాజవొమ్మంగి తహాశీల్దారుకు పోడు అర్జీలను ఇచ్చి, వివరిస్తున్న గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడి రామారావు

**రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త:** అర్హులై అర్జీలు చేసుకున్న గిరిజనులకు కొండపోడు పట్టాలు ఇవ్వలేదంటూ అల్లూరి జిల్లా రంపచొడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో బుధవారం మూడు పంచా యతీలకు చెందిన గిరిజన భారీ ర్యాలీ తరలివెళ్ళి తహాశీల్దారు కార్యాలయం ముందు నిరసన చేసారు. గిరిజనుల ఐక్యత వర్ధల్లాలి, వన్ ఆఫ్ సెవిన్టీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయా లంటూ నినాదాలు చేసారు. మండలంలో గల లోదొడ్డి, వంచంగి, మారేడుబాక పంచాయతీలోగల గిరిజనులు పోడు సాగు చేసుకుంటూ హక్కుపత్రాలకు ఇచ్చిన దరఖాస్తులు కన్పించలేదన్నారని గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు తహాశీల్దారు వై.వి. సుబ్ర మణ్యాచారి వివరించారు. మరలా దరఖాస్తులు కన్పించినా ఫలితం లేద న్నారు. సాగు చేయని వారికి పట్టాలు ఇచ్చారని రామారావు అన్నారు. పోడు సాగు పరిశీలన చేయడానికి జిల్లా అటవీశాఖాధికారి అనుమతులు కావాలని తహాశీల్ధారు రామారావుకు తెలిపారు. రంపచోడవరం ఐటిడిఏ పిఓకు అర్జీలను పంపుతామన్నారు. అనంతరం రామారావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ వన్‌ఆఫ్ సెవిన్టీ చట్టంపై సుప్రీంకోర్టు విచారణను వెనక్కి తీసుకోవాలని అన్నారు. వన్‌ఆఫ్ సెవిన్టీ చట్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులు పక్షాన పిటీషన్ వేయాలన్నారు. పోరాడి సాదించుకున్న గిరిజన చట్టాలు జీవోలు తీర్పులు పేరుతో కనుమరుగయిపోతున్నాయని, జీవో నెంబరు 3 అలాగే జరిగిందని రామారావు ఆరోపించారు. ఈకార్యక్రమంలో తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు, చికిలింత సర్పంచ్ కోండ్ల సూరిబాబు, కొండపల్లి సర్పంచ్ కుంజం జగన్నాధం, గిరిజన సంఘ నేతలు కాళ్ళ రాజబాబు, పెయ్యల పాపారావు, జర్తా రాజబాబు, పొత్తూరి సత్యనా రాయణ, పి.రాంబాబు, పాండవుల సత్యనారాయణ, భారీ ఎత్తున గిరిజనులు పాల్గొన్నారు.

# కడపలో లోకేష్‌కు ఘనస్వాగతం

**కడప వైద్యవిభాగం, జనవరి 25, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు కడప విమానాశ్రయంలో టీడీపీ నాయకులు ఎమ్మెల్సీ బీటెక్ రవి, టీడీపీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, కమలాపురం పుత్తా నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు ఉక్కు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జమ్మలమడుగు భూపేష్‌రెడ్డి, మైదుకూరు పుట్టా సుధాకర్ యా దవ్, కార్యకర్తలు పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం విమా నాశ్రయం గేటు వద్ద భారీ గజమాలతో పుత్తా నరసింహారెడ్డి గన స్వాగతం పలికారు. అనంతరం



మదీనా ఇంజినీరింగ్ కాలేజీ వద్దకు రాగానే కడపలో ప్రముఖ డాక్టర్ కృష్ణకిశోర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ప్రజలు దారి పొడవునా నీరాజనాలు పలికారు. సర్కిల్ వద్ద ప్రముఖ సీనియర్ టీడీపీ నాయ కులు లక్ష్మీరెడ్డి 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి, మన్మోహన్‌రెడ్డి, రఘునాథరెడ్డిల కుటుంబ సభ్యులతో క్రేన్ సహాయంతో భారీ గజమాలతో శాలువా కప్పి గుమ్మడి కాయతో దిష్టి తీసి వీర తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి దారి పొడవునా కార్యకర్తలు, అభిమానులు జైజైలు పలుకుతూ మోడమీదపల్లె ఆర్చీ వద్ద పాలెంపల్లె సుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు కలిసి క్రేన్ సహాయంతో భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. దేవుని కడప చేరుకున్న లోకేష్‌కు కడప టీడీపీ నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాలతో స్వాగతం పలి కారు. అనంతరం దేవుని కడప ఆలయంలో శ్రీలక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో అర్చ కులు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి దేవుని కడప ప్రజలకు అనువాదం చేస్తూ కడప పెద్ద దర్గాకు చేరుకున్నారు. పెద్ద దర్గాలో పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్తనలు నిర్వహించారు. పీఠాధిపతులను కలిసి ఆశీ ర్వాదాలు తీసుకున్నారు. అక్కడి నుంచి నగరంలోని పురవీధుల్లో మరియాపురం రోమ న్ క్యాథలిక్ కేథడ్రల్ చర్చిలో బిషప్ ఫాస్టర్లతో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ప్రభువు ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభి మానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# దొరికిన లడ్డూ కౌంటర్ దొంగలు
## 24గంటల్లో ఛేదించిన తిరుమల పోలీసులు



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై భక్తులకు లడ్డూప్రసాదాలు విక్రయించే 36వనంబర్‌కౌంటర్‌లో నగదు చోరీచేసిన కేసులో ఇద్దరు దొంగలను తిరుమల 1టౌన్ పోలీసులు పట్టుకున్నారు. సిసి కెమెరాల్లో రికార్డయిన పుటేజీ ఆధారంగా లడ్డూకౌంటర్‌లో నగదును చోరీచేసిన పాత నేరస్తులు తిరుపతి దామినేడుకు చెందిన సీతాపతి, అతినికి సహకరించిన చందులను బుధవారంఉదయం అరెస్టుచేశారు. చోరీజరిగిన 24గంటల్లో సిసి కెమెరాల పుటేజీ ఆధారంగా నిందితులను అరెస్టుచేయడంపై తిరుమల అద నపు ఎస్పీ మునిరామయ్య, 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి మీడియాకు తెలిపారు. తిరుమల లడ్డూకౌంటర్లలో కొత్తగా విధుల్లో చేరిన కార్పొరేషన్ సిబ్బంది అజాగ్రత్త కారణంగా చోరీ జరిగింది. లడ్డూలు విక్రయించగా వచ్చిన నగదు 2,47,250 రూపాయలు నగదును పాతనేరస్తుడు సులభంగా చోరీ చేసుకెళ్ళిపోయాడు.దీనిపై అందిన ఫిర్యాదుతో తిరుమల 1టౌన్ సిఐ పి. జగ న్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు చిన్నికృష్ణ, సుధాకర్ సిబ్బంది తిరు మల లో దర్యాప్తుచేశారు. ఇద్దరూ అర్చకనిలయం సమీపంలో ఉండగా పట్టుకుని, వారినుంచి చోరీకి గురైన నగదును స్వాధీనం చేసుకున్నారు. కాగా పాతనేరస్తుడు సీతాపతిపై గతంలో తిరుమల,అలిపిరి, తిరుచానూరు పోలీసులు 8వరకు కేసులునమోదు చేయడం,జైలు నుంచి బెయిల్‌పై బయటకు రావడంతో ఈ చోరీ చేశాడు. 24గంటల్లో కేసు ఛేధించి నగదురి కవరీచేసిన తిరుమల 1టౌన్ పోలీసులను అదనపు ఎస్పీ మునిరామయ్య అభినందించారు.

# శ్రీవారిసేవలో సుజయానిధి తీర్థస్వామి



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం కర్నాటక ములబాగల్ శ్రీపాదరాజమఠం పీఠాధిపతి 1008 సుజయానిధితీర్థస్వామి దర్శించుకున్నారు. శిష్యులతో కలసి వచ్చిన స్వామికి ఆలయం వద్ద చిన్నమర్యాద చేసి స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రూ.80లక్షలతో బర్డ్‌ఆస్పత్రిలో అత్యాధునిక రక్తపరీక్షల కేంద్రం



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న బర్డ్ ఆస్పత్రి, పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రికి వచ్చే రోగులకు రక్తపరీక్షలు నిర్వహించేందుకు 80లక్షల రూపాయలతో అత్యాధునిక నూతన కేంద్రీయ రక్తపరీక్షల కేంద్రాన్ని ఏర్పాటుచేసింది. ఇందులో హిమటాలజీ, సేరాలజీ, కోయాగులేషన్, బయోకెమిస్ట్రీ వంటి రక్తపరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఈ అత్యాధునిక కేంద్రీయ రక్తప రీక్షల కేంద్రాన్ని బుధవారం ఉదయం టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్విమ్స్, రుయా, బయట ఆస్పత్రుల నుంచి వచ్చే రోగులకు కూడా తక్కువ ఖర్చుతో రక్తపరీక్షలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో పెథలాజికల్, మైక్రో బయాలాజికల్ టెస్టులు కూడా చేయడానికి అవసరమైన అత్యాధునిక పరికరాలు ఏర్పా టుచేయనున్నట్లు చెప్పారు. తిరుపతి బర్డ్ ఆస్పత్రిలో ప్రతిరోజూ 400 ఓపి, 20 సర్జరీలు నిర్వహిస్తున్నా మన్నారు. ప్రతిరోజూ 5 ట్రామా ప్రమాదాలకు గురైన వారు కేసులు, ప్రతినెలా కోలి యోసిస్(గూని ఆపరేషన్లు)5, సెరిబ్రల్ పాలసీ, పోలియో వికలాంగులకు 200నుండి 250వరకు ఆపరేషన్లు చేస్తున్నట్లు ఇఓ వివరించారు. బర్డ్‌లో అత్యాధునిక పరికరాలతో కూడిన రక్తనిధికేంద్రం పూర్తిస్థాయిలో ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. అత్యధికంగా ప్రతిరోజూ 40నుండి 45 యూనిట్ల బ్లడ్ స్విమ్స్, రూయా, మెటర్నటీ బయట ఆస్పత్రులకు అందిస్తున్నట్లు ఇఓ ధర్మారెడ్డి తెలిపారు. అనంతరం పద్మావతి చిన్నపిల్లల హృదయలయంలో ఇటీవల గుండె మార్పిడి చేయించుకున్న రోగిని ఇఓ ధర్మారెడ్డి పలకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓ సదాభార్గవి, బర్డ్ ఆస్పత్రి ప్రత్యేకఅధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి, పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ఇఇ కృష్ణారెడ్డి ,వైద్యులు పాల్గొన్నారు.

# మేలుజాతి దేశవాళి గోవుల అభివృద్ధి: టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** దేశీయగోవుల పాల ఉత్పత్తిని పెంచేందుకు, మేలుజాతి దేశవాళీ గోవులను జన్యుపరంగా అభివృద్ధి చేసేం దుకు టిటిడి చేపట్టిన పిండ మార్పిడి దోహదపడుతుందని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలలో సంతానోత్పత్తి సామర్థ్యం ఉన్న గోవులకు మేలుజాతి స్వదేశీ గోజాతుల పిండాలను మార్పిడి చేసి,కృత్రిమ గర్భధారణ కలిగించి ,ఆశించిన ఫలితాలు పొందేందుకు పిండమార్పిడి విధానం దోహదపడుతుందన్నారు. దీనివల్ల అంతరించిపోతున్న భారతీ గోజాతుల పరిరక్షణ, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇందుకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని పశువైద్య వర్సిటీఅందించాలని ఇఓ ధర్మారెడ్డి కోరారు. ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.పద్మనాభరెడ్డి , టిటిడి జెఇఓ సదాభార్గవి, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ్‌రెడ్డి, ఎస్వీపశువైద్యవర్సిటీ డీన్. పిండమార్పిడి ప్రాజెక్టు ఇన్‌ఛార్జి ఆచార్య వీరబ్రహ్మయ్య, రిజిస్ట్రార్‌రవి, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ ఆచార్య వెంకటనాయుడు పాల్గొన్నారు.

# ఏటి ఉత్సవానికి విస్తృత ఏర్పాట్లు
## పరిశీలించిన చైర్మెన్ అంజూరి తారక శ్రీనివాసులు



సద్యోముక్తి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 25 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసం మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు సిద్దమౌతుంది.ఈ మేరకు అధికారులు చకచకా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈ ఏడాది ఇటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉత్సవాలను జనరంజకంగా నిర్వహించుటకు అధికారులను పరుగులు తీయిస్తున్నారు.ఫిబ్రవరి 5న జరిగే ఉత్స వాలకు భారీ ఎత్తున జనం తరలి వస్తారని భావించి చర్యలు తీసుకుంటున్నారు. వేలాది మంది చక్రస్నానానికి హాజరౌతారనే అంచనాలతో ఇక మీదట శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేపట్టారు. ఇక నదిలో ప్రతి ఏడాది సద్యోముక్తి ఉత్సవంలో మహిళా భక్తులు ఉత్సవాల్లో తోపులాట చోటు చేసుకుంటుంది.ఈ సమస్యపై అవగాహన ఉన్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తు న్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. బుధవారం ఏర్పాట్లను చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలసి సమీ క్షించారు. మహాశివరాత్రికి ముందు వచ్చే పెద్ద ఉత్సవం ఏటి ఉత్సవం,సద్యోముక్తి ఉత్సవం, త్రిశూల స్నానం అని పిలుస్తారు.ఈ ఉత్సవం మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలకు సంకేతం.ఈ రోజు పంచమూర్తుల ఉరేగింపు కన్నుల పండువగా నిర్వ హించటం ఆనవాయితి.ఈనేపథ్యంలో జరిగే 'ఏటి ఉత్సవానికి' భారీ ఎత్తున ఏర్పా ట్లు చేపట్టారు.ఈ కార్యక్రమంలో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఇ మురళీ ధర్‌రెడ్డి,ఎఇఇలు కిషోర్,రాజేశ్వరి,వర్క్ఇన్స్ పెక్టర్‌ప్రతాప్,సూర్యప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా,విభజన హామీల కోసం కేంద్రాన్ని నిలదీస్తాం
## 8 యేళ్లు గడిచినా ఎపి గురించి పట్టించుకోని కేంద్రం
## వైఎస్సార్సీ ఎంపిలు రాజీనామా చేయాలి
## అనంత నుంచి శ్రీకాకుళం వరకు బస్సు యాత్ర : రామకృష్ణ



బుధవారం జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో :** .తాము అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తామని, విభజన హామీలు నెరవేరుస్తామని పార్లమెంట్ సాక్షిగా నమ్మబలికి ఓట్లు దండుకున్న బిజెపి నాయకులు అధికారంలోకి వచ్చి 8 ఏళ్లు గడిచినా రాష్ట్రానికి ఇసుమంతైనా ప్రయోజనం చేకూర్చలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కేంద్రంపై విరుచుకు పడ్డారు. ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలు అమలు పరచాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర యంలో అనంతపురంజిల్లా నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం వరకు చేపట్టిన బస్సు యాత్రను రామకృష్ణ బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రామకృష్ణ సహా ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చలసాని శ్రీనివాస్, సిపిఎం రాష్ట్ర నాయకుడు ఓబులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్; స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరు సీతారామరాజు మేనల్లుడు సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరనయ్యారు. ముందుగా జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ 8 ఏళ్ల పై చిలుకు అధికారంలో ఉన్నప బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఏపిలో తమని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు కోరడం సిగ్గుచేటన్నారు. సోము వీర్రాజు సిగ్గు లజ్జ లేకుండా మాట్లాడుతున్నాడని రాష్ట్రానికి ఏమి చేశారని బిజెపికి అధికారం ఇస్తారని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాలను చేకూర్చడంలో వైసీపీ ప్రభుత్వ ఘోరంగా విఫలమైందని సిఎం జగన్ రాష్ట్రప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 25 మంది ఎంపిలను గెలి పిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని చెప్పిన సీఎం జగన్‌కు నేడు 31 మంది ఎంపిలు ఉన్నా ఏమి చెయ్యలేక పోయారని అంటూ ఘాటుగా విమ ర్శిం చారు. వైసీపీ ఎంపిలందరూ చికెన్ బిర్యాని తిని పాం ర్లమెంట్‌హౌజ్‌లో నిద్రపోతున్నారా అంటూ సిపిఐ రామకృష్ణ వ్యంగ్యాస్త్రాలు సాధించారు. రాష్ట్రం నుంచి ఢిల్లీ వెళ్లిన వైసీపీ ఎంపిలు ఒక్కరు కూడా ప్రత్యేక హోదాపై ఎందుకు మాట్లాడటం లేదని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై మాట్లా డటానికి చేతకాని పక్షంలో ఏపికి చెందిన పార్లమెంట్ సభ్యులందరూ రాజీనామా చెయ్యాలని సిపిఐ రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాతోపాటు రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని విద్యార్థి యువజన సంఘాలు చేప ట్టిన సమరయాత్రకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్సన్‌బాబు, శివారెడ్డి, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్ బాబు, రాజేంద్ర, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజు, ప్రొఫెసర్ సదాశివానందరెడ్డి, పిడిఎస్‌యు నాయకుడు రాజశేఖర్, రాష్ట్రప్రధాన కార్యదర్శి భాస్కర్, డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న, విఎస్‌విఐ రాష్ట్ర కార్యదర్శి నరేష్, బిసిఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు సాకే నరేష్, బిసి ఎస్సీ, ఎస్టీ మైనార్టీ నాయ కులు సురేష్, ఎఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు వేమన్న, ఎఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృద్వి, విఎస్‌ఐవి రాష్ట్ర అధ్య క్షుడు రామన్న, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కుళ్లాయ్‌స్వామి, చిరంజీవి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు ఆనంద్, సంతోష్‌కుమార్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి వీరేంద్రప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, ఎఐఎస్ఎ జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఆలం, తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవాలకు విద్యుత్ దీపాలతో ముస్తాబైన సిఎం జగన్ కార్యాలయం

# గణతంత్ర దినోత్సవాలకు ఏర్పాట్లు సిద్ధం

**విజయవాడ, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి :** విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం 73వ గణతంత్ర వేడుకల కోసం సిద్ధమైంది. గవర్నర్ విశ్వ భూషణ్ హరిచందన్, సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాపలువురు హైకోర్టు న్యాయమూర్తులు, మంత్రులు, సిఎస్ డాక్టర్ సమీర్‌శర్మ, డిజిపి సవాంగ్ తదితరులు ఈ వేడుకలకు హాజరు కాను న్నట్లు సమాచారం ఇందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు,జిల్లా కలెక్టర్ ఈ ఏర్పాట్లు స్వయంగా పరిశీలిస్తున్నారు,కోవిడ్‌ను దృష్టిలో పెట్టుకుని... ఈ సారి జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

26వ తేదీ ఉదయం ప్రారంభమయ్యే వేడుకల్లో ప్రదర్శించేందుకు గాను పలు ప్రగతి శకటాలను సిద్ధం చేస్తున్నారు. వ్యవసాయ, పశుసంవర్ధక, ఆరోగ్యశ్రీ, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, కోవిడ్, గ్రామ-వార్డు సచివాలయాలు, పాఠశాల విద్య, స్త్రీ-శిశు సంక్షేమం, గ్రామీణ పేదరిక నిర్మూలన,గృహనిర్మాణం, సర్వేఅండ్ సెటిల్‌మెంట్,పరిశ్రమలు, అటవీ, పర్యాటక- సామాజికశాఖల శకటాలను ప్రదర్శించనున్నారు. ఈ వేడుకల్లో చేసే కవాతు (పెరేడ్) కోసం రెండురోజులుగా పోలీస్ ప్రత్యేక బృందాలు రిహార్సల్స్ చేస్తున్నాయి. గణతంత్ర దినోత్సవాల సందర్భంగా విజయవాడ శివారుల్లోని తాడేపల్లిలోని సీఎం నివాసగృహాన్ని విద్యుత్తుదీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు.

# అధికారంలో ఉన్నప్పుడు యువతను ముంచి ఇప్పుడు యువగళం పేరుతో పాదయాత్రా?

## సిఎం జగన్‌తో పోల్చుకోలేవు నారా లోకేష్ - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఫైర్

**అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో:** అధికారంలో ఉన్నప్పుడు ప్రజల గొంతు, యువకుల గొంతునొక్కి ఇప్పుడేమో యువగళం పేరుతో వస్తున్న పప్పు ఎప్పటికీ నిపు కాలేరని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం సిండికేటన్‌నగర్‌లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. నక్కపులిని చూపి వాత పెట్టుకున్నట్లుగా గతంలో వైఎస్ జగన్ చేపట్టిన పాదయాత్రను చూసి ఈ రోజు లోకేష్ చేస్తున్నారు. జగన్ పాదయాత్రలో కిలోమీటర్ల పొడవునా లక్షలాది మంది జనాలు కనిపించారు. పదివేల మందిని పోగేసి వారిని లక్షల మందిగా చూపించుకోవాలన్నదే చంద్రబాబు ఆలోచన. మీ రక్తదానం ఇంకా తీరలేదా..? రక్త దాహం తీర్చుకోవడానికి అనుమతులు లేని పరిస్థితుల్లోనూ పాదయాత్ర చేస్తామంటున్నారు. చట్టాన్ని గౌరవించండి. గతంలో చట్టసభల్లో ఉన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన కుటుంబం నుంచి వచ్చారు. చట్టాలను చేసిన మీరే ఈ రోజు చట్టాలను వ్యతిరేకించడం, ఉల్లంఘుజంచడంతో యువతకు ఏమి సంకేతమిస్తారు. యువత గొంతు ఇదేనని చెప్పబోతున్నారా..? యువతను మోసం చేసిన మీరు మళ్లీ యువగళం అని పేరు ఎలా పెట్టుకుంటారు. రామారావు, తెలుగు దేశం పార్టీకి, టీడీపీ కార్యకర్తలకు మీరు చేసిన ద్రోహాలపై ఆత్మ విమర్శలు చేసుకుని ప్రజల్లోకి రావాలి, ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతనే ప్రజల్లోకి రావాలని అని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశ్వారు. సభలు నిర్వహించుకోవడానికి ప్రభుత్వం వ్యతిరేకం కాదు. అయితే నిర్వహణలో నిబంధనలకు లోబడి నిర్వహించుకోమని చెబుతోంది. ఆ నిబంధనలు అతిక్రమించడం వల్లేనే మొన్న కందుకూరులో కానీ, గుంటూరులో కానీ సామాన్య ప్రజల ప్రాణాలు కోల్పోయారు. మరిన్ని ప్రాణాలు పోకూడదనే ఉద్దేశ్యంతో నియమ, నిబంధనలకు లోబడి సమావేశాలు పెట్టుకోవాలని ప్రభుత్వం చెబుతోందని ఎమ్మెల్యే చెప్పారు. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు యువతకు ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన హామీని బుట్టదాఖలు చేసి యువతను నిలువునా మోసగించారు. హిందూపురం నుంచి లోకేష్ గతంలో సైకిల్ యాత్ర చేపట్టాడు. 30 కిలోమీటర్ల ప్రయాణం చేసేందుకు 3 రోజులు పట్టింది. ఆ తర్వాత నావల్ల కాదని చేతులెత్తేశాడు. ఆయన ఎప్పుడూ ప్రజల ద్వారా ఎన్నుకోబడింది లేదు. ఫెయిల్యూర్ క్యాండెట్ అన్నారు. ఆయనను నాయకుడు అనేందుకు కూడా లేదు. రామారావు మనవుడిగా లోకేష్‌కు ఉనికి ఉంది. అదే రామారావుకు వెన్నుపోటు పొడిచిన కుటుంబం నుంచి వచ్చిన ఆయన ఏమి గళం ఎత్తుతారు అని ప్రశ్నించారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల విజేతలు శ్రీకాకుళం జట్లు

## అలుగోలు లో ముగిసిన కబడ్డీ పోటీలు - జెడ్‌పి చైర్మన్ శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందజేత

**నెల్లిమర్ల, జనవరి 25 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం అలుగోలు ఉన్నత పాఠశాలలో గత మూడు రోజుల పాటు జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ -17 బాలబాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో బాలుర, బాలికలు రెండు విభాగాల్లోనూ శ్రీకాకుళం జిల్లా జట్లు విజయకేతనం ఎగుర వేసి ప్రథమ బహుమతులు సాధించాయి.



కాగా బాలుర విభాగంలో ద్వితీయ స్థానాన్ని విజయనగరం జట్టు సాధించగా, తృతీయ స్థానాన్ని ప్రకాశం జిల్లా జట్టు దక్కించుకుంది. అలాగే బాలికల విభాగంలో వరుసగా శ్రీకాకుళం, కర్నూలు, చిత్తూరు జట్లు ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచాయి. ఆ పాఠశాల ఆవరణలో బుధవారం జరిగిన ముగింపు వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు , ఎంఎల్‌సి ఇందుకూరు రఘురాజు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్‌పి చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. నైపుణ్యం ఉన్న క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు ఉంటాయని అన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు సారికి వైకుంఠంనాయుడు, పతివాడ సత్యనారాయణ, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్ కౌశిక్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి లెంక వెంకటరమణ, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధి పతివాడ శ్రీనివాసరావు, ఎంఇఒ ఎ.కృష్ణారావు, పాఠశాల హెచ్‌ఎం నల్లా జగదీశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ సూర్యారావు వివిధ పాఠశాలలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదరణ కలిగిన నాయకుడు జగన్ టిడిపి, జనసేన యాత్రలంటే భయపడేవాళ్లు లేరు

## ఎమ్మెల్సీ తలశిల రఘురాం

**సచివాలయం. జనవరి 25. ప్రభాతవార్త.** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రకు, లోకేష్ చేపడుతున్న పాదయాత్రకు సారూప్యం చూపడం అత్యంత దారుణమని ఎమ్మెల్సీ తలశిల రఘురాం అన్నారు. వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్సీ తలశిల రఘురాం మాట్లాడుతూ 67 ఎమ్మెల్యే, 8 ఎంపీ సీట్లు గెలుచుకొని, అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా, వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న వైఎస్ జగన్ ఆనాడు ప్రజా సంకల్పయాత్ర చేశారన్నారు. అయితే పాదయాత్ర పేరుతో రోడ్డెక్కుతున్న లోకేష్ యాత్రను ఏ విధంగా చూడాలని ప్రశ్నించారు. దొడ్డిదారిలో ఎమ్మెల్సీగా ఎన్నికైన లోకేష్ గత ప్రభుత్వంలో కీలక శాఖలకు మంత్రిగా ఉండి కూడా, గత ఎన్నిక్కల్లో ఘోరంగా ఓడిపోయారన్నారు. అలాంటి నాయకుడి పాదయాత్రను అసమర్ద నాయకుడి పాదయాత్రగానే చూడాలని విమర్శించారు. ఆనాడు జగన్ ప్రజా సంకల్పయాత్రకు కూడా అనేక నిబంధనలు పెట్టి, వాటన్నిటినీ అనుసరించాలని, ఆమేరకు అన్ని రకాల అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారన్నారు. ఇవాళ కూడా దాదాపు అవే నిబందనలతో లోకేష్ పాదయాత్రకు అనుమతి ఇచ్చారన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ నేతలు వాటినే బూతద్దంలో చూపుతూ రాష్ట్రంలో ఏదో పెద్ద ఉపద్రవం జరిపోతుందని అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నిజానికి ప్రభుత్వం కావాలనుకుంటే కొన్ని షరతులు పెట్టొచ్చు. ఇటీవల కందుకూరు, గుంటూరు సభల్లో టిడిపీ వలన తప్పిదాలు జరిగి అమాయకులు బలయ్యారన్నారు. కావాలంటే వాటిని చూపి కొత్తగా షరతులు పెట్టొచ్చు. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదన్నారు. టిడీపీ, జనసేన యాత్రలంటే ఇక్కడ భయపడేవాళ్లు ఎవరూ లేరన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో సీఎం జగన్‌పై ప్రజాదరణ మరింత పెరిగిందని ఎమ్మెల్సీ తలశిల రఘురాం అన్నారు.

# ఎస్సీ, ఎస్టీల హృదయం తెలిసిన నేత జగన్ పవన్‌కళ్యాణ్ దివాళా కోరుతనం

## - మంత్రి ఆదిమూలపు సురేష్



**గుంటూరు, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రలోఎస్సీ, ఎస్టీల ప్రజానీకం గుండె తెలిసిన నేత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మంత్రి ఆలమూలపు సురేష్ అన్నారు. బుధవారం వైకాపా కేంద్ర కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రం సంక్షేమం దిశగా ముందడుగు వేస్తోందన్నారు. 22 రాష్ట్రాంలకంటే మిన్నగా ఎపి ఉందన్నారు. ఈమేరకు కేంద్ర గణాంకాలు కూడ తెలియజేశాయన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమన్నారు. దళితులు అంతటా రాణించేలా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను మరో పదేళ్లు పొడిగించాలన్న ప్రభుత్వ నిర్ణయంతో పేద ఎస్సీ, ఎస్టీకుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తోందన్నారు. తమ గుండె తెలిసిన నేత జగన్ అని, అందుకే ఆచటాన్ని అండగా చేశారన్నారని చెబుతున్నారన్నారు. దళితులు అన్ని రంగాల్లో రాణించేలా వారికి ఆర్థిక, విద్యాపరంగా వెసులుబాటును కల్పిస్తూ సమాజంలో అసమానతలు తొలగించాలనే లక్ష్యంతో వైకాపా ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఎల్లోమీడియాలో తెదేపాకు కొమ్ముకాస్తూ మా ప్రభుత్వంపై నిత్యం విషం చిమ్ముతున్నాయన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి భావిస్తారని అన్నారు. రాష్ట్రంలో ఎస్టీల సంక్షేమానికి నాడు తెదేపా ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది. ఈ మూడున్నరేళ్ల కాలంలో మా ప్రభుత్వం ఎంత వ్యయం చేసిందనేది ఒకసారి పరిశీలించాన్నారు. 2014-19 మధ్య 5ఏళ్లలో గిరిజనులకు చేసిన ఖర్చు రూ.12,487 కోట్లు అని, వైకాపా ప్రభుత్వ హయాంలో 2019-23 మధ్య ఈ మూడున్నరేళ్ల గిరిజనుల సంక్షేమానికి చేసిన వ్యయం 15,589 కోట్లు అన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధికోసం ఆస్థాయిలో వ్యయం చేశామన్నది వాస్తవమని, దీనిపైఎలాంటి ఆడిట్‌కైనా మేం సిద్ధమని, మీరు రెడీయేలా అని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో జనాభా దామాషాకు మించి ఎస్సీ, ఎస్టీల కోసం ఖర్చుచేస్తున్నామన్నారు. వైకాపా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రగతికి కట్టుబడి ఉందని, ఈ చట్టం ఆధారంగా ఇంకా పటిష్టంగా ఏ విభాగంలో దామాషా ప్రకారానికి మించి ఖర్చు చేయటానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎల్లో మీడియా పత్రిక పిచ్చిరాతలను పట్టుకుని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ రెండో ఎక్కం అప్పగించినట్టు మాట్లాడతారన్నారు.

# వైఎస్సార్సీ తిరిగి అధికారంలోకి రాదంటే రాదు: పవన్ కళ్యాణ్

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అవినీతి,అరాచక ప్రభుత్వం పతనమయ్యే సమయం దగ్గర పడిందని జనసేన పార్టీ అధ్యక్షుడు,చలనచిత్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ అన్నారు.రాష్ట్రంలో ప్రజా సా ్వమ్యానికి విలువ లేకుండా పోయిందన్నారు.ఏపీలో జగన్ ప్రభుత్వం తిరిగి అధికారంలో రానేరాదన్నారు. భారతీయ జనతా పార్టీతో రాష్ట్రంలో తమ స్నేహబంధం కొనసాగుతుందన్నారు.సీఎం జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పడే ఓటు చీలకుండా అన్ని పార్టీలు అవగాహనకు రావాలన్నది తమ అభిమతమన్నారు.ఈ విషయంలో తమ మి త్రపక్షంతో చర్ి ంచే నిర్ణయాలు తీసుకుంటా మన్నారు. బిజెపితో కలిసి సాగాలన్నదే తమ నిర్ణయం అన్నారు.ఆయన వారాహి వాహనం ద్వారా రాష్ట్రంలో త్వరలోనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేయనున్నారు.ఈ వారాహి వాహనాన్ని సిద్ధం చేసుకున్న పవన్ అన్ని దేవాలయాల వద్ద వెహికిల్‌కు పూజలు చేయిస్తున్నారు.ఇందులో భాగంగా ఆయన విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీకనక దుర్ ్గమ్మవారిని దర్శించుకున్నారు. వాహనానికి పూజలు జరిపించారు.ఆయన స్వయంగా దుర ్గమ్మకు పూజలు జరిపించారు.ఈ సందర్భంగా ఆలయాధికారులు,అర్చక స్వాముల నుంచి ఘన స్వాగతం లభించింది.ఆలయ ఇవో భ్రమరాంబ,అర్చకులు ఆయనకు అమ్మవారి చిత్రపటం అందజేసారు.పట్టు వస్త్రం కప్పారు. అమ్మవారికి పవన్ పసుపుకుంకుమ, గాజులు, వస్త్రం అందజేసారు. పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమం అనంతరం జెఎస్పీ కేంద్ర కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమయ్యారు.ఈ సందర ్భంగా ఆయా ప్రాంతాల్లో ఆయన



ఉద్వేగంగా మాట్లాడుతూ చెడుకు అంతం తప్ప దన్నారు.విజయవాడలో దుర ్గగుడిలో తనకు సంప్రదాయక రీతిలో సహకరించిన ఆలయ కార్య నిర్వాహణాధికారి, అర ్చకులకు, పోలీసులకు, ఇతర అధికారులకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలోని రాక్షస పాలన అంత చేయడమే వారాహి ముఖ్య లక్ష్యమన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,అన్ని వర్గాలకు మేలు జరగాలని తాము అమ్మవారి ఆశ్ీస్సు లు కోరానన్నారు.విజయవాడలో ఆయన జై భవాని నినాదంతో ప్రసంగం ప్రారంభించారు.తెలుగు రాష్ట్రాలు ఐక్యంగా ఉంటేన అభివృద్ధి సాధించ గలమన్నారు. రాజకీయాల్లోకి యువతరం రావాల న్నారు. రాష్ట్రంలో అత్యంత విచ్చిన్న కరమైన రీతిలో ప్రభుత్వ పాలన సాగిస్తుందన్నారు.సంక్షేమ కార్యక్రమాలన్ని ప్రచారం కోసం మాత్రమే నన్నారు. రాష్ట్రంలో ఈ నాలుగేళ్ళలో జరిగేది మిటన్నారు. అందరిని మాటలతో మోసగించారు. కౌలు రైతులను ఆదుకుంటామని చెప్పి మోసగించారన్నారు.తాను ప్రజల మధ్యకు నిర్భయంగా నిశ్స ంకోచకంగా వస్తానన్నారు. నిజాలు మాట్లాడుతుంటే వైకాంగ్రెస్ నేతలు తట్టుకోలేక నోటికి వచ్చినట్లు మాట్లాడుతు న్నారన్నారు. దోపిడీలు,. దౌర్జన్యాలు ఈ ప్రభుత్వంలో సాధారణంగా మారాయన్నారు. సొంత బాబాయినే చంపుకున్న రాజకీయ నేత లున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. న్యాయ వ్యవస్థంటే గౌరవం లేదు,ప్రజాస్వామ్యం అంటే పడదు,నోటికి వచ్చినట్లు న్యాయ వ్యవస్థను తిడతారు.ప్రజాస్వామ్యాన్ని కాల రాస్తారు. ఎవ్వరెన్ని అడ్డంకులు పెట్టినా తాము వారాహిలోనే ప్రజల మధ్యకు వస్తామన్నారు. తమకు ప్రజాస్వామ్యం పట్ల ,రాజ్యాంగం పట్ల గౌరవం ఉందన్నారు. వారాహిలో తమ యాత్ర అందుకు అనుగుణంగా జరుగుతుందన్నారు.ఏపీ ప్రభుత్వానికి అభద్రతా భావం పట్టుకుందన్నారు. అందుకే జీవో నెంబరు1 తెచ్చిందన్నారు.రాజకీయ కారణాలతోనే ఏపీలో వారాహికి అనుమతి నివ్వలేదన్నారు. భారత రాష్ట్ర సమితి ఏర్పాటును ఆహ్వానిస్తున్నామన్నారు. ఏపీలోను, తెలం గాణా లోను తమ పార్టీ పోటీ చేస్తుందన్నారు .రెండు రాష్ట్రాల్లోను పొత్తులపై దృష్టి పెడతామన్నారు.

# ఉపాధి కల్పన ఆర్థికాభివృద్ధి ఎస్టీ కార్పొరేషన్ లక్ష్యం

## ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్

**జగ్గయ్యపేట, జనవరి 25, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యారంగానికి ముఖ్యంగా గిరిజన సంక్షేమానికి అంకితభావంతో కృషిచేస్తోందని, ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధి కల్పన, ఆర్థికాభివృద్ధి సాధించటమే లక్ష్యంగా ఎస్‌టి కార్పొరేషన్ పరిశ్రమిస్తుందని ఏపి రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి బుధవారం విచ్చేసిన శంకర్‌నాయక్ తొలుత ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను నివాసానికి వెళ్ళి ఆయన సతీమణి విమలాభానును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంధ్ర, కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులతో కలిసి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, బాలుర వసతి గృహాలను సందర్శించి మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని పరిశీలించి బాలలతో కలిసి భోంచేశారు. ఈసందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిచ్చి ఆయా వర్గాల అభ్యున్నతిని అత్యున్నత స్థాయికి చేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. పేదవారు విద్యకు దూరం కాకూడదని నాడు-నేడు కార్యక్రమం ద్వారా గిరిజన పాఠశాలలు, వసతి గృహాలలో అత్యాధునిక సౌకర్యాల కల్పన జరుగుతుందన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా ఆంగ్ల భాష అవసరం అవుతుందని గమనించే ముఖ్యమంత్రి ప్రభుత్వ పరంగా ఇంగ్లీష్ మీడియ బోధనకు ప్రాధాన్యత నిచ్చారన్నారు. గతంలో జాతీయ స్థాయిలో ఒకటే ఎస్‌టి కమిషన్ ఉండేదని సిఎం జగన్మోహనరెడ్డి చొరవతో ఎస్‌టి కమిషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటుచేసి గిరిజనులకు ప్రయోజనాలను పెంపొందించారని అన్నారు. అనంతరం గురుకుల పాఠశాలలో 8, 9, 10 తరగతి విద్యార్థుల పాఠ్యాంశాలను పరిశీలించి తెలుగు, ఇంగ్లీషు, సోషల్ పాఠాలను విద్యార్థులతో చదివించి వారి పరిజ్ఞానాన్ని పరీక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధనలు చెయ్యాలని సూచించారు. తదనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుతెన్నులను పరిశీలించారు. వసతిగృహంలో నిరూపయోగంగావున్న ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం రుక్మాంగదయ్య, తహసీల్దార్ సిహెచ్.ఓ నాగేశ్వరరావు, ఎంఇఓ ధారావత్ రవీంద్ర, వైఎస్ఆర్‌సిపి జగ్గయ్యపేట ఎస్‌టి విభాగం అధ్యక్షులు లాహోరి బద్దునాయక్, కౌన్సిలర్ వట్టెం మనోహర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు. జగ్గయ్యపేటకు విచ్చేసిన మాజీ బిసిసిఐ సెలక్షన్ కమిటి చైర్మన్ ప్రసాద్, మాజీ బిసిసిఐ సెలక్షన్ కమిటి చైర్మన్, ఇండియన్ క్రికెట్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆపరేషన్స్ డైరెక్టర్ ఎంకె ప్రసాద్ బుధవారం జగ్గయ్యపేటకు విచ్చేయగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పలువురు కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఇండియన్ క్రికెట్‌కు ప్రసాద్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. భవిష్యత్‌లో మరింత మంది యువ క్రికెటర్ల వీరి శిక్షణలో ఇండియన్ క్రికెట్ టీమ్‌లో క్రీడాకారులు కావాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ వట్టెం మనోహర్, వైసిపి నాయకులు తన్నీరు నాగేంద్ర, విద్యాసాగర్ మెమోరియల్ క్రికెట్ కోచ్ రాజేంద్రప్రసాదు కూడా పాల్గొన్నారు.

# ఈ ఏడాది ఆఖరునాటికి మొత్తం రైల్వే జోన్ విద్యుదీకరణ

## అభివృద్ధి పథంలో దక్షిణ మధ్య రైల్వే - జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, జనవరి 25 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వేలో పనిచేసే సిబ్బంద, వివిధ వర్గాల సమిష్టి కృషి ఫలితంగా తమ రైల్వేజోన్ అభివృద్ధి పథం వైపు పురోగమస్తు అద్వితీయమైన పనితీరును కనబరుస్తున్నదని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వెళ్లడించారు. మహోన్నతమైన భారతదేశ 74వ గణతం త్ర దినోత్స వాన్ని పురస్కరించుకుని రైల్వే వినియోగదారులకు, సిబ్బందికి ఆయన తన సందేశాన్ని పంపారు. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవతసర డిసెంబర్ నాటికి, దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రారంభం నాటి నుంచి గతంలోఎన్నడూ విధంగా అత్యధికంగా వంద మిలియన్ టన్నుల సరుకు రవాణా చేసి నూతన రికార్డులను నెలకొల్పడం ద్వారా రూ.10వేలకోట్ల రూపాయల ఆదాయంతో పాటు 189 మిలియన్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా మరో రూ.3వేల782 కోట్ల రూపాయల ఆదాయాన్ని అర్జించామన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం 2వేల 860 హాలిడే ప్రత్యేక రైళ్లను, అదనంగా మరో 9వేల 390 వివిధ రైళ్లకు అదనపు బోగీలను ఏర్పాటు చేసి గమ్యస్థానాలను సురక్షితంగా చేరేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అలాగే ఐదు చోట్ల ఎఫ్ఓబిలను, మరో తొమ్మిది రైల్వే స్టేషన్లలో లిఫ్టులను, రెండు స్టేషన్లలో ఎక్స్‌లేటర్‌లను ఏర్పాటు చేశామని అన్నారు. పార్సిల్, తదితర వనరుల ద్వారా వచ్చిన ఆదాయం కలిపి మొత్తం రూ.13వేల 787 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్ ్జంచిందన్నారు. ఇది గత ఏడాదితో పోల్చితే 35 శాతం అధికం అన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా 48 లెవెల్ క్రాసింగ్‌లను తొలగించి ప్రత్యామ్నాయంగా ఆర్‌యుబి, ఆర్‌ఓబిలను నిర్మయించామన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 198 కిలోమీటర్ల డబ్లింగ్ త్రిప్లింగ్ రైలు మార్గాలను నెట్‌వర్క్‌కు అనుసంధానం చేశామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో జోన్ పరిధిలో 574 కిలోమీటర్లను విద్యుదీకరణ చేస్తుండగా, ఈ ఏడాది ఆఖరు నాటికి తమ జోన్ పరిధిలో వందశాతం విద్యుదీకరణ పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు జోన్ వ్యాప్తంగా 45 ఏళ్లను డీజిల్ నుంచి విద్యుత్ ట్రాక్షన్‌గా మార్చామన్నారు. రానున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే జోన్ పరిధిలో రైలు మార్గం పనులను పటిష్ట పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే 1743 రూట్ కిలోమీటర్ల స్వర్ణ చతుర్భుజి, స్వర్ణ వికర్ణీ, అధిక రద్దీగల మార్గాలలో రైళ్లను గంటకు 130 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడుపుతున్నామని తెలిపారు.

# దొంగనోట్ల చలామణిలో కర్ణాటకలో పట్టుబడ్డ వైఎస్సార్సీ మహిళా నేత

## ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు కుచ్చు టోపీ

**కడప క్రైం, జనవరి 25, ప్రభాతవార్త:** అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్‌గా ప్రొద్దుటూరు పట్టణం తయారైంది. అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు అడ్డగోలుగా అక్రమ సంపాదనలో తమదైన శైలిలో దూసుకు పోతున్నారు. ఇసుక దందా మొదలుకొని క్రికెట్ బెట్టింగ్‌లు, మట్కా, భూకబ్జాలకు పాల్పడుతూ తమదైన శైలిలో కార్యకలాపాలు కొనసాగిస్తూ లక్షలు ఘడిస్తూ ప్రతిపక్ష పార్టీ నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇందుకు నిదర్శనం అధికార పార్టీకి చెందిన మహిళా నేత గత 3 రోజుల క్రితం కర్నాటక రాష్ట్రం బెంగళూరులో దొంగనోట్లు చలామని చేస్తూ పట్టుబడిన వైనం ఇందుకు తార్కాణంగా నిలుస్తోంది. అంతేకాకుండా గతంలో కూడా ఈ మహిళా నాయకురాలు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ రూ.15 నుంచి 20లక్షల వరకు వసూలు చేసిన సంఘటనలు కూడా లేకపోలేదు. అప్పట్లో ఈ విషయమై ప్రొద్దుటూరులో ప్రతిపక్ష, ప్రజా సంఘాలు బహిరంగంగానే విమర్శలు గుప్పించాయి. ఈ తతంగమంతా అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతూ ప్రజా ధనాన్ని లూఠీ చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నా వారిలో ఏమాత్రం చీమకుట్టినట్లు కూడా లేదని బుధవారం ప్రొద్దుటూరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఏకంగా పత్రికా సమావేశంలోనే దుయ్యబట్టారు. ఇప్పటికైనా అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇలాంటి అక్రమాలకు పాల్పడకుండా వీటిని నియంత్రించే దిశగా సంబంధిత అధికారులను కోరుతున్నారు.



ఐక్యత చాటుతున్న దృశ్యం

# ఎపికి ప్రత్యేక హోదా సాధించి తీరాలి

## విద్యార్థి యువజన బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన, విభజన హామీల అమలు యువత విద్యార్థుల భవిష్యత్తు కోసమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పివికెకె ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుపై బస్సు యాత్ర ప్రారంభించిన యువజన విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థినీ విద్యార్థులతో బహిరంగ సభ నిర్వహించారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ రా ష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చలసాని శ్రీనివాస్, సిపిఎం రాష్ట్ర నాయకుడు ఓబులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, పుట్టపర్తి జిల్లా కార్దయర్శి వేమయ్య యాదవ్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరు సీతారామరాజు మేనల్లుడు సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువజన విద్యార్థి సంఘాలు, ప్రత్యేక హోదా సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు య ఆత్ర విజయవంతం కావాలని రామకృష్ణ ఆకాంక్షించారు. యువత విజృంభణకు కేంద్రం దద్దరిల్లాలని విద్యార్థుల్లో జోష్ నింపారు. తమ భవిష్యత్ కోసం యువత విద్యార్థులు రోడ్డెక్కిన ఘటన కేంద్రానికి తెలియజేయాలన్నారు. యువజన విద్యార్థి సంఘాల పోరాటానికి కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సి ఉందేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు జాన్సన్‌బాబు, శివారెడ్డి, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు లెనిన్‌బాబు, రాజేంద్ర, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజు, ప్రొఫెసర్ సదాశివానందరెడ్డి, సీపీఎం నాయకుడు రామిరెడ్డి, పిడిఎస్‌యు నాయకుడు రాజశేఖర్, ఆయా పార్టీల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిఎస్‌పి చైతన్య, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై విరుచుకుపడిన జెసి ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో ఎమ్మెల్యే నా కొడుకు తరం వచ్చినా ఏమి చేయలేరు పంచె విప్పి కొడుతారు, రేయ్ చైతన్య పర్సనల్‌గా పోతున్నా, నిరూపించు కాళ్ల పట్టుకుని క్షమాపణ చెపుతా అంటూ టిడిపినేత, తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి నిప్పులు చెరిగారు. తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, తాడిపత్రి డిఎస్‌పి చైతన్యపై బండబూతులతో విరుచుకుపడ్డారు. అనంతపురం లోని లక్ష్మీనగర్‌లోని స్వగృహంలో బుధవారం విలేకరుల సమావేశంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆవేశంగా మాట్లాడారు. ఏమి చేయాలో ఏమి చేయకూడదో నాకు తెలుసు నేను చదువుకున్న వాణ్ణి, ముప్పై లక్షలు ఎవరు తీసుకున్నారు, ఎవరికి ఇచ్చారో తేల్చండి అని జె.సి సవాల్ చేశారు. నన్ను ఎన్‌కౌంటర్ చేస్తావా నీ బతుకెంత నీది ఎమ్మెల్యేది బతుకే కాదు అంటూ జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. ఆంజనేయస్వామి మాన్యం భూమి, జె.సి అశ్మిత్‌రెడ్డి భూమి ఎక్కడ వుందో జాగ్రఫీ తెలియదు, మీవి బతుకులు కాదు, మీ మీద మాట్లాడి వేస్ట్ ఇది నా కంఠశోష అని జె.సి ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యా నించారు. రాజకీయంగా ఎదుర్కోకుండా మా వాళ్లపై కేసులు పెడతావా.. చైతన్య భద్రం.. నువ్వేమీ చేయలేవు..నిన్ను ఏమి అనాలో నా లాగా అందరూ ఫైట్ చేయలేరు, రాష్ట్ర ఇంటెలి జెన్సీ డిఐజి సునీల్‌కుమార్ ఏమి జరిగిందో గుర్తించుకోండి..చీఫ్ సెక్రటరీలనే పక్కన పడేశారు అని జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు.

# ఇంద్రకీలాద్రి దుర్గమ్మ హుండీలు లెక్కింపు

**ఇంద్రకీలాద్రి, జనవరి 25, ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఓంకారం టర్నింగ్ వద్ద ఉదయం 7.30 గంటలకు జెండా వదన కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైన స్వామి అమ్మవార్ల దర్శనార్థం జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్, మరియు రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్ నాదెండ్ల మనోహర్'లు రాగా, వారికి ఆలయ మర్యాదలతో స్వాగతించి, స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి, అమ్మవారి చిత్రపటము, ప్రసాదములు అందచేశారు. ముందుగా వారు ఘాట్‌రోడ్డు ఎంట్రన్స్‌లో ఉన్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద వారాహి వాహన పూజలో పాల్గొన్నారు. శ్రీ దుర్గమల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో గురువారం శ్రీ శుభకృతు నామ సంవత్సర మాఘ శుద్ధ పంచమిన శ్రీ సరస్వతి అమ్మవారి జన్మదినం "శ్రీపంచమి" రోజున శ్రీ దుర్గమ్మవారిని మరియు ప్రధాన ఉత్సవ మూర్తిని సరస్వతి దేవి అలంకారములో దర్శనమివ్వడం జరుగుతుందని, ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు



పాఠశాల మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత దర్శనము ఏర్పాటు చేయడమైనదని, యూనిఫారమ్ ధరించి గుర్తింపు కార్డులతో వచ్చి అమ్మవారి ముఖ మండప దర్శనము చేసుకొనవలసినదిగాను, ఒక కలము, అమ్మవారి పోటో, రక్షాకంకణం, కుంకుమ ప్రసాదం విద్యార్థిని, విద్యార్థులకు ఇవ్వబడతాయని, శ్రీ లక్ష్మీ గణపతి మందిరం వద్ద ఉత్సవమూర్తిని సరస్వతి దేవిగా అలంకరించి, పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో బుదవారం రక్షక సిబ్బంది, బ్యాంకు అధికారులు సమక్షములో స్వీయ పర్యవేక్షణలో 45 హుండీలకు గాను 38 హుండీలు లెక్కించగా 16రోజులకు గాను రూ.2,10,31,198/- లు నగదుగాను, 393 గ్రాములు బంగారం రూపకంగాను, 4 కేజీల 834 గ్రాములు వెండిరూపకం గాను, ఆన్‌లైన్ హుండీ ద్వారా రూ.70,593/-లు లభించిందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.




# ఉమన్ ప్రీమియర్‌లీగ్‌కు ఫ్రాంచైజీలు రూ.4670 కోట్ల బిడ్లు

**న్యూఢిల్లీ, జనవరి 25:** మహిళల ఐపిఎల్‌కోసం ఫ్రాంచైజీలనుంచి అనూహ్యస్పందన లభించింది. ఐదు ఫ్రాంచూజీల విజేతలు కలిపి బిసిసిఐ సైతం ఊహించనిస్థాయిలో 4669.99 కోట్లకు బిడ్లు దాఖలుచేసాయి. 2008లో పురుషులైపిఎల్‌ప్రారంభం కాగా అపుడు ఎనిమిది ఫ్రాంచైజీలకోసం దాఖలుచేసిన బిడ్లకంటే మహిళల ఐపిఎల్‌కు వచ్చిన బిడ్లమొత్తం ఎక్కువని బిసిసిఐ కార్యదర్శి జైషా వెల్లడించారు. క్రికెట్‌చరిత్రలో ఇది చరిత్రాత్మకమైన రోజన్న జైషా మహిళల ఐపిఎల్ 2008లో ప్రారంభం అయిన పురుషుల ఐపిఎల్ రికార్డులను బద్దలు కొట్టిందన్నారు. మహిళల క్రికెట్‌లో విప్లవాత్మక మార్పులకు ఇది ఆరంభం అన్న ఆయన మహిళాక్రికెటర్లను మాత్రమే కాకుండా యావత్‌క్రీడా సమాజాన్ని ఇది మార్చివేస్తుందన్నారు. ఇప్పటి వరకూ డబ్ల్యు ఐపిఎల్ అని పిలుస్తున్న ఈలీగ్‌కు బిసిసిఐ విమెన్స్ ప్రీమియర్‌లీగ్‌గా పేరుపెట్టింది. ఈలీగ్ తొలిసీజన్‌లో ఐదు ఫ్రాంచైజీలు బరిలోకి వస్తున్నాయి. ఇందుకోసం అహ్మదాబాద్, ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, లక్నో నగరాలను ఎంపికచేసారు. గౌతమ్ ఆదానికి చెందిన ఆదాని స్పోర్ట్స్‌లైన్‌ప్రైవేట్ లిమిటెడ్ అహ్మదాబాద్ ఫ్రాంచైజీని 1289 కోట్లకు దక్కించుకుంది. ముంబయి ఫ్రాంచైజీని 912 కోట్లకు ఇండియా విన్ స్పోర్ట్స్ సంస్థ రాబట్టింది బెంగళూరు ఫ్రాంచైజీని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు చెందిన రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ సంస్థ 901 కోట్లకు రాబట్టింది. ఢిల్లీ ఫ్రాంచైజీని జెఎస్‌డబ్ల్యు జిఎంఆర్‌క్రికెట్ సంస్థ 810 కోట్లకు కైవసంచేసుకుంది. లక్నోను రూ.757 కోట్లకు కాప్రి గ్లోబల్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌సంస్థ చేజిక్కించుకున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. 2008లో ఐపిఎల్ తొలి ఎడిషన్‌ప్రారంభం కాగా 8 ఫ్రాంచైజీలు కలిసి 2894కోట్లకు బిడ్లువేసాయి.15 ఏళ్ల తర్వాత ఐదు ఫ్రాంచైజీల కోసమే భారీ స్థాయిలో 4669 కోట్లు బిడ్లు దాఖలుచేయడం విశేషం. 2023నుంచి 2027 వరకూ వుమన్‌ప్రీమియర్‌లీగ్ మీడియా హక్కులను బిసిసిఐ ఇదివరకే విక్రయించింది. వయాకామ్ 18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.951 కోట్లకు ఈ లీగ్‌ప్రసార హక్కులను దక్కించుకుంది. మార్చినెలలో వుమన్‌ప్రీమియర్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. తొలిసీజన్ సక్సెస్ అయితే భవిష్యత్తులోఫ్రాంచైజీలను పెంచడంతోపాటు లీగ్‌ను విస్తరించేఛాన్స్ ఉందనిజైషా వెల్లడించారు.

# రాహుల్ అతియాలకు ఖరీదైన బహుమతులు!

**ముంబయి:** టీమిండియా స్టార్ బ్యాటర్ కెఎల్‌రాహుల్ తన చిరకాలప్రేయసి బాలివుడ్‌బ్యూటీ అతియా శెట్టిని పెళ్లిచేసుకున్న సంగతి తెలిసిందే. మహారాష్ట్రలోని ఖండాలలో జరిగిన ఈ వివాహానికి సన్నిహితులు స్నేహితులు హాజరయ్యారు. సునీల్‌శెట్టికి సన్నిహితంగా ఉండే షారూక్ ఖాన్, సల్మాన్‌ఖాన్‌లతోపాటు రాహుల్ సహ చరులు వరుణ్ ఆరోన్, ఉమేష్ యాదవ్‌లు పెళ్లికి వచ్చారు. అత్యంత అద్భుతమైన డిజైన్‌లు ఉన్న దుస్తులు ధరించిన ఈ జంట ఒక క్యాప్షన్ ఇచ్చింది. నీ వెలుగులో ఎలా ప్రేమించాలో నేర్చుకుంటా. ఈ రోజు మాకు అత్యంత విలువైనరోజు మాకెంతో ఇష్టమైన సన్నిహితులమధ్య మేం ఒక్కటయ్యాం. ఇది మా జీవితంలో మరిచిపోలేని రోజు. మీ ప్రేమ ఆశీర్వాదాలు మా ప్రయాణంలో తోడుగా ఉంటాయని అనుకుంటున్నామని రాసుకొచ్చారు. ఈ నూతన వధూవరులకు సినీ రాజకీయ క్రీడారంగ ప్రముఖులు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంఓలు చెప్పారు. పెళ్లికి వెళ్లకపోయినా టీమిండియా మాజీ కెప్టెన్లు మహేంద్రసింగ్‌ధోనీ, విరాట్‌కోహ్లీలు భారీ బహుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. వీరితోపాటు పలువురుప్రముఖులు కూడా ఖరీదైన బహుమతులు ఇచ్చారని పలుఛానెల్స్ వెల్లడించాయి. ధోనీ తనకు ఎంతో ఇష్టమైన నింజా బైక్‌ను రాహుల్‌కుగిఫ్ట్‌గా ఇచ్చారు. దీని విలువ 80 లక్షలు. ఇక కోహ్లీ రూ.2.17 కోట్లవిలువచేసే బిఎండబ్ల్యు లగ్జరీకారు బహుమతిగా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక కట్నం కింద ముంబయిలోని రూ.50 కోట్లవిలువైన విలాసవంతమైన అపార్టుమెంట్‌ను సునీల్‌శెట్టి ఇచ్చాడని పలుకథనాలు వెలువడ్డాయి. జాకీష్రాఫ్ 30 లక్షల వాచ్, సల్మాన్‌ఖాన్ 1.64 కోట్ల ఆడికారు, అర్జున్‌కపూర్ 1.15 కోట్ల విలువైన వజ్రాల బ్రాస్‌లెట్‌లు వచ్చాయి. 2019నుంచే పీకల్లోతు ప్రేమలో పడిన ఇద్దరూ చివరకు ఒక్కటయ్యారు.



# సూర్యభాయ్..ఐసిసి టి20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్

**న్యూఢిల్లీ:** భారత క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ చరిత్ర సృష్టించాడు. ఐసిసి టి20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికైన తొలిభారతక్రికెటర్‌గా సూర్యనిలిచాడు. 2022లో 31 టి20 మ్యాచ్‌లు ఆడిన సూర్య 187.43 స్ట్రైక్‌రేట్, 46.56 సగటుతో 1164 పరుగులుచేసాడు. గత ఏడాది రెండు సెంచరీలు తొమ్మిది అర్ధసెంచరీలు బాదిన మిస్టర్ 360, ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలోకొనసాగుతున్న సంగతి తెలిసిందే. భారత జట్టులో ఆలస్యంగా చోటు దక్కించుకున్న సూర్య అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదుర్కొన్న తొలి బంతికే సిక్స్‌బాది తన ఉద్దేశం ఘనంగా చాటాడు. మిగతా బ్యాటర్లుభయపడే ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో సూర్య సిక్స్ బాదడం విశేషం. 2021లో భారత జట్టులోకి వచ్చిన సూర్య 2022లో జట్టుపై తన ముద్రవేసాడు. గతంలో ఎవ్వరూ ఆడని రీతిలో తనదైన శైలి షాట్లతో ఆకట్టుకున్నాడు. క్యాలెండర్‌సంవత్సరంలో టి20ల్లో వెయ్యికిపైగా పరుగులుచేసిన రెండో ఆటగాడు సూర్యకావడం గమనార్హం. బౌలర్ ఎలాంటి వాడయినా ఎంతటి కష్టమైన బంతిని వేసినా స్టాన్స్ మార్చుకుని అలవోకగా సిక్స్‌లుబాదే సూర్య గత ఏడాది 68 సిక్స్‌లు కొట్టాడు. ఈ ఫార్మాట్ చరిత్రలో ఒక బ్యాటర్ అన్ని సిక్స్‌లు బాదడం ఇదే తొలిసారి. ఆసీస్‌గడ్డపై జరిగిన టి20 వరల్డ్‌కప్‌లోనూ సూర్య సత్తా చాటాడు. ఆరు ఇన్నింగ్స్‌లో మూడు అర్ధసెంచరీలుచేసాడు. మెగా టోర్నీలో దాదాపు 60 సగటు, 189.68 స్ట్రైక్‌రేట్‌తో 239 పరుగులుచేసాడు.టి20 ప్రపంచకప్ ముగిసాక భారత జట్టు న్యూజిలాండ్ జట్టు పర్యటనకువెళ్లగా కివీస్‌గడ్డపై సెంచరీతోమెరిసాడు. ఈ ఏడాదికూడా సూర్య శ్రీలంకతో జరిగిన టి20లో సెంచరీబాది తన ఘనతను మరోసారి చాటిచెప్పాడు.

# వన్డేర్యాంకింగ్స్‌లో సిరాజ్ అదుర్స్

## స్టార్ బౌలర్లను వెనక్కినెట్టిన నంబర్‌వన్‌బౌలర్



**దుబాయ్:** అంతర్జాతీయ క్రికెట్ మండలి విడుదలచేసి వన్డేర్యాంకింగ్స్‌లో టీమిండియా యువపేసర్ మహ్మద్ సిరాజ్ అగ్రస్థానంలో నిలిచాడు. శ్రీలంక, కివీస్‌జట్లతో జరిగిన వన్డేసిరీస్‌లో సత్తాచాటిన ఈ హైదరాబాద్ పేసర్ ట్రెంట్ బైల్ట్, హేజిల్‌వుడ్‌లాంటి స్టార్ బౌలర్లను వెనక్కినెట్టి నంబర్‌వన్‌గా నిలిచాడు. 729 రేటింగ్ పాయింట్లతో సిరాజ్ తొలిస్థానంలో ఉంటే ఆస్ట్రేలియా పేసర్ హేజిల్‌వుడ్ 727 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానంలోను, న్యూజిలాండ్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ 708 పాయింట్లతోమూడోస్థానంలోను నిలిచారు. భీకరఫామ్‌లో ఉన్న శుభ్‌మన్‌గిల్ నాలుగు వన్డేల్లో రెండుసెంచరీలు, ఓడబుల్‌సెంచరీ చేసి ర్యాంకింగ్స్‌లో టాప్‌పదిలోకి వెళ్లాడు. కివీస్‌పై తొలి వన్డేలోనే డబుల్‌సెంచరీమూడో వన్డేలో సెంచరీ బాదిన గిల్ ఏకంగా 20 స్థానాలు ఎగిసిపడి ఆరోస్థానంలోనిలిచాడు. కివీస్‌తోమూడు వన్డేల సిరీస్‌లో విఫలమయిన టీమిండియా మాజీ కెప్టెన్ కోహ్లీ ఒకస్థానం తగ్గి ఏడోస్థానానికి పడిపోగా సెంచరీబాదిన రోహిత్‌శర్మ రెండుస్థానాలు మెరుగుపరుచుకుని ఎనిమిదోస్థానానికి చేరాడు. ఈ విభాగంలో పాక్ బ్యాటర్ బాబర్ ఆజమ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. కివీస్ సిరీస్‌ను 3:0తేడాతో పట్టేసిన టీమిండియా వన్డేరాంకింగ్స్‌లో ఇంగ్లండ్‌ను వెనక్కినెట్టినసంగతి తెలిసిందే.

# వన్డేల్లో టాప్ టీమిండియా

## -ఐసిసి ట్వీట్



**ముంబయి:** న్యూజిలాండ్‌తోజరిగిన వన్డేసిరీస్‌లోభారత్ మూడు మ్యాచ్‌లు నెగ్గి క్లీన్‌స్వీప్‌సాధించింది. శ్రీలంకను కూడా అదే మార్జిన్‌తో ఓడించిన టీమిండియా వరుసగా రెండు సిరీస్‌లు క్లీన్‌స్వీప్‌చేయడంతో వన్డేల్లో అగ్రస్థానానికి చేరింది. ఇండియా నంబర్‌వన్ ర్యాంక్డ్ వన్డే అంటూ ఐసిసి ట్వీట్‌చేసింది. భారత్ చేతిలో కివీస్ రెండో వన్డేలోను ఓడినతర్వాత ఇంగ్లండ్ మొదటి స్థానంలో ఉంది. కానీ మూడో వన్డేలో ఇంగ్లండ్‌నోడించిన రోమిత్‌సేననంబర్‌వన్ స్థానానికిపోయింది. భారత్‌చేతిలో మూడు మ్యాచ్‌ల్లో ఓడిన కివీస్ నాలుగోస్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో 114 రేటింగ్‌పాయింట్లు ఉంటే రెండోస్థానంలో ఉన్న ఇంగ్లండ్ ఖాతాలో 113రేటింగ్ పాయింట్లు ఉన్నాయి.

112 రేటింగ్ పాయింట్లతో ఆస్ట్రేలియా మూడోస్థానానికి చేరుకోగా కివీస్ 111 పాయింట్లతో నాలుగోస్థానానికి పడిపోయింది. దక్షిణాఫ్రికాతో ఇంగ్లండ్ మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తే ఇంగ్లీష్‌జట్టు భారత్‌ను వెనక్కినెట్టి వన్డేల్లో అగ్రస్థానానికి చేరింది. టి20ల్లో ఇప్పటికే అగ్రస్థానంలో ఉన్న భారత్ టెస్టుల్లోను నంబర్‌వన్ పొజిషన్‌కు చేరితే ఏకకాలంలో మూడు ఫార్మాట్లలో అగ్రస్థానంలో ఉండే అవకాశం వస్తుంది. రోహిత్‌సేన లాంగ్ ఫార్మాట్‌లోకూడా అగ్రస్థానానికి వెళ్లాలంటే ఫిబ్రవరి 9న ప్రారంభం అవుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాపై 2:0తేడాతో గెలవాల్సి ఉంటుంది. నాలుగు టెస్టుల సిరీస్‌లో ఆసీస్ ఒక్క మ్యాచ్‌లో గెలిస్తే భారత్ 3:1తేడాతో ఆసీస్‌ను ఓడించాల్సి ఉంటుంది. అప్పుడు మూడు ఫార్మాట్లలోనూ నంబర్‌వన్‌జట్టుగా నిలుస్తుంది. ఈలోపు దక్షిణాఫ్రికాపై వన్డేల్లో ఇంగ్లండ్ క్లీన్‌స్వీప్‌చేయకుండా ఉండాలి. టి20ల్లోను ఇంగ్లండ్ భారత్ వనెకాలే ఉంది. భారత్‌ఖాతాలో 267 రేటింగ్ పాయింట్లు ఉంటే ఇంగ్లండ్‌ఖాతాలో 266 రేటింగ్ పాయింట్లున్నాయి. పొట్టి ఫార్మాట్‌లో నంబర్‌వన్‌స్థానానికి రావాలంటే కివీస్‌పై టి20 సీరస్‌లోను భారత్ వన్డేసిరీస్ ఫలితాన్నే రిపీట్‌చేయాల్సి ఉంటుంది.

# వాణిజ్యం

# రెడ్ జోన్‌లో అదానీ స్టాక్స్

**ముంబై, జనవరి 25:** భారత వ్యాపార దిగ్గజం దశాబ్దాలుగా స్పష్టమైన స్టాక్ మానిప్యులేషన్, అకౌంటింగ్ మోసాల్లో పాల్గొన్నట్లు హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదించింది. దీనికి తోడు అదానీ గ్రూప్ కంపెనీ షేర్లను షాట్ చేయాలని సూచించింది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక పెను సంచలనానికి దారితీసింది. దీంతో బిలియనీర్ అదానీకి చెందిన కంపెనీల షేర్లు రెడ్ జోన్‌లో ట్రేడ్ అవుతున్నాయి. పైగా ఇన్వెస్టర్లకు చెందిన వేల కోట్ల సంపద ఆవిరైంది. ఈ వ్యవహారంలో రెండేళ్లుగా ఫోరెన్సిక్ ఫైనాన్షియల్ రీసెర్చ్ సంస్థ తన విచారణను నిర్వహిస్తోంది. హిండెన్‌బర్గ్ ప్రకారం అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ గౌతమ్ అదానీ నికర విలువ సుమారు 120 బిలియన్ డాలర్లని తెలుస్తోంది. పైగా గడచిన మూడేళ్లకాలంలో కుబేరుడి సంపద ఏకంగా 100 బిలియన్ డాలర్లకుపైగా పెరిగిందని నివేదిక తెలిపింది. ప్రధానంగా గ్రూప్‌లోని లిస్టెడ్ కంపెనీ షేర్ ధరలు పెరుగుదల అదానీ సంపదను పెంచింది. కంపెనీల షేర్లు సగటున 819 శాతం పుంజుకున్నాయి. అదానీ గ్రూప్ వాస్తవ పరిస్థితులను లెక్కగట్టేందుకు రీసెర్చ్ సంస్థ అదానీ గ్రూప్ మాజీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో సహ అనేక మంది వ్యక్తులు పరిశోధన కోసం ఇంటర్వ్యూ చేసింది. కంపెనీకి చెందిన అనేక మంది వ్యక్తులు పరిశోధన కోసం ఇంటర్వ్యూ చేసింది. కంపెనీకి చెందిన అనేక డాక్యుమెంట్లను పరిశీలించింది. వీటిని పక్కనపెట్టి గ్రూప్ ఆర్థిక స్థితిని ఫేస్ వ్యాల్యూతో తీసుకున్నప్పటికీ ఏడు కీలకమైన లిస్టెడ్ కంపెనీలు 85శాతం నష్టాలను కలిగి ఉన్నాయి. కంపెనీల వాల్యూయేషన్ కూడా ఆకాశానికి తాకినట్లు అభిప్రాయపడింది. ఇంత భారీగా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అదానీ గ్రూప్‌కు చెందిన అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదానీ పవర్, అదానీ విల్మార్ షేర్లు 1-4శాతం నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఈ వార్తల నేపథ్యంలో ఏడుఅదానీ గ్రూప్ కంపెనీలు బుధవారం ఏకంగా రూ.46,086 కోట్ల మార్కెట్ విలువను కోల్పోయాయి. అదానీ టోటల్ గ్యాస్ రూ.12,366 కోట్లు, అదానీపోర్ట్స్ 8,342 కోట్ల రూపాయలు, అదానీ ట్రాన్స్‌మిషన్ 8,039 కోట్ల రూపాయల మేర బుధవారం ట్రేడింగ్‌లో నష్టపోయాయి.



# స్టార్టప్స్‌ల్లో తగ్గిన విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జనవరి 25:** దేశీయ స్టార్టప్స్‌లోకి వెంచర్ కేపిటల్ (విసి) పెట్టుబడులు గతేడాది 38శాతం క్షీణించాయి. ఆర్థిక అనిశ్చితి, మార్కెట్ ఒడుదుడుకులవల్ల నిధుల సమీకరణ, పెట్టుబడుల కార్యకలాపాలపై ప్రభావం పడడమే ఇందుకు కారణం. డేటా అనలిటిక్స్ సంస్థ గోబల్ డేటా విడుదల చేసిన ప్రకటనలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం 2021లో 33.8బిలియన్ డాలర్ల విలువ చేసే 1,715 డీల్స్ కుదరగా 2022లో 1,726 ఒప్పందాలు కుదిరినా పెట్టుబడుల పరిమాణం 20.9 బిలియన్ డాలర్లకు పరిమితమైంది. విసి పెట్టుబడుల పరిమాణం, విలువపరంగా చైనా తర్వాత ఆసియా-పసిఫిక్ దేశాల్లో భారత్ కీలక మార్కెట్‌గా ఉందని గ్లోబల్‌డేటా లీడ్ అనలిస్ట్ అరోజ్యోతి బోస్ అన్నారు. అంతర్జాతీయంగా టాప్ 4 మార్కెట్లలో ఒకటిగా ఉందని పేర్కొన్నారు. 2022లో అంతర్జాతీయంగా విసి ఫండింగ్‌లో విలువపరంగా 5.1శాతం, పరిమాణం పరంగా 6.3 శాతం మేర భారత్‌వాటా దక్కించుకుంది. అమెరికా, బ్రిటన్, చైనాలో 2022లో డీల్స్ పరిమాణం క్షీణించగా, భారత్ మాత్రం 0.6శాతం వృద్ధితో ప్రత్యేకంగా నిలిచింది. గ్లోబల్‌డేటా ప్రకారం 2021లో విసి ఫండింగ్ డీల్ సగటు విలువ 19.7బిలియన్ డాలర్లుగా ఉండగా, 2022లో 12.1 మిలియన్ డాలర్లకు తగ్గింది. అలాగే 100 మిలియన్ డాలర్లపైగా విలువ చేసే ఒప్పందాల సంఖ్య 2021లో 86గా ఉండగా, గతేడాది 42కి తగ్గింది. ఇన్వెస్టర్లకు గణనీయంగా రాబడులు ఇవ్వగలిగే కంపెనీల కొరత కూడా విసి పెట్టుబడుల తగ్గుదలకు కారణమైందని బోస్ వివరించారు.

# రెండు ఐపిఒలకు సెబి అనుమతి

**న్యూఢిల్లీ, జనవరి 25:** సెబితాజాగా రెండు కంపెనీల పబ్లిక్ ఇష్యూలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటిలో ఎలక్ట్రానిక్ తయారీ సర్వీసులు అందించే ఎవలాన్ టెక్నాలజీస్, నిర్మాణ రంగ కంపెనీ ఉదయ్‌శివకుమార్ ఇన్‌ఫ్రా ఉన్నాయి. అయితే బీటూబీ పేమెంట్స్, సర్వీసుల సంస్థ పేమేట్ ఇండియా పబ్లిక్ ఇష్యూకి తాత్కాలికంగా బ్రేకులు వేసింది. ఈ నెల మొదట్లో మొబైల్ తయారీ కంపెనీ లావా ఇంటర్నేషనల్, ఓయో బ్రాండ్ ట్రావెల్ టెక్ సంస్థ ఒరావెల్ స్టేస్ లిమిటెడ్ ఐపిఒ దరఖాస్తులను కూడా తాజా సమాచారం కోసం సెబి తిప్పిపంపిన విషయం విదితమే. ఐపిఒలో భాగంగా ఎవలాన్ టెక్నాలజీస్ రూ.400 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీచేయనుంది. వీటిఇ జతగా మరో రూ.625 కోట్ల విలువైన



షేర్లను కూడా కంపెనీ ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు. ఈక్విటీ జారీ నిధులను రుణ చెల్లింపులు, వర్కింగ్ కేపిటల్, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. 1999లో ఏర్పాటైన ఎవలాన్ ఎండ్ టు ఎండ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ సర్వీసులను అందిస్తోంది. క్లయింట్ల జాబితాలో క్యోసన్ ఇండియా, జోనర్ సిస్టమ్స్ ఇంక్, కొలిన్స్ ఏరోస్పేస్, ఈఇన్ఫోచిప్స్, మెగ్గిట్, సిస్టెక్ కార్పొరేషన్ తదితరాలున్నాయి. బీటూబీ పేమెంట్స్, సర్వీసుల కంపెనీ పేమెట్ ఇండియా ఐపిఒ దరఖాస్తుకు సెబి బ్రేక్ వేసింది. కొన్ని అంశాలలో తాజా సమాచారంతో కూడిన మరో దరఖాస్తును తిరిగి దాఖలుచేయమంటూ ఆదేశించింది. కంపెనీ తొలుత 2022 మే నెలలో సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను దాఖలుచేసింది. తద్వారా రూ.1,500 కోట్ల సమీకరణ యోచనలో ఉంది. ప్రతిపాదిత దరఖాస్తు ప్రకారం, రూ.1,125 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. అంతేకాకుండా మరో రూ.375 కోట్ల విలువైన షేర్లను కంపెనీ ప్రమోటర్లు, ప్రస్తుత ఇన్వెస్టర్లు విక్రయానికి ఉంచనున్నారు. కంపెనీ క్రెడిట్ కార్డు దిగ్గజం వీసాతో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది.


# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, జనవరి 25:** ప్రపంచవ్యాప్తంగా నెలకొన్ని ఆర్థిక మాంద్య పరిస్థితులు బంగారం ధరలపై ప్రభావం చూపి కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక తాజాగా ఇండియన్ మార్కెట్లో బంగారం ధరలు 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.350 పెరిగింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.380 పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,700లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,490గా ఉంది. హైదరాబాద్‌లో జనవరి 15వ తేదీన రూ.52,010గా ఉండగా, 10 రోజుల్లో రూ.690 పెరిగి రూ.52,700వద్ద ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52,850గా ఉండగా, 24క్యారెట్ల బంగారం ధర రూ.57,650గా ఉంది. ముంబైలో బంగారం ధర 22 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.52,700లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.57,490గా ఉంది. ఇక అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ ధర ఔన్స్‌కు 1938 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయంగా ధరలు పెరగడంతో, జాతీయంగాను ధరల ప్రభావం కనిపిస్తుంది. గత రెండు నెలల్లో బంగారం దాదాపు 7వేల రూపాయలకు పైగా పెరగడం విశేషం. ఇక బంగారం ధరలు దూకుడు ఈ విధంగానే కొనసాగుతుందని, మరింత బంగారం ధర పెరిగే అవకాశం ఉందని తాజా పరిణామాలను బట్టి నిపుణులు విశ్లేషిస్తున్నారు. బంగారం కొనుగోలు చేసే విషయంలో కొనుగోలు ధరలు ఆలోచించుకొని నిర్ణయం తీసుకోవాలని సలహా ఇస్తున్నారు.



# మైక్రోసాఫ్ట్ సేవలకు బ్రేక్..

**వాషింగ్టన్, జనవరి 25:** ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా అంతరాయం కలిగింది. భారత్ సహా పలు దేశాల్లో అవుట్‌లుక్, ఎంఎస్ టీమ్స్, అజ్యూర్, మైక్రోసాఫ్ట్ 365 వంటి సేవలు బుధవారం పనిచేయలేదు. దీంతో వేలాది యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై మైక్రోసాఫ్ట్ దర్యాప్తు చేపట్టింది. అయితే ఎంతమంది యూజర్లపై దీని ప్రభావం పడిందనేది సంస్థ వెల్లడించలేదు. భారత్‌తోపాటు జపాన్, ఆస్ట్రేలియా, బ్రిటన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల్లో ఈ సేవలకు అంతరాయం కలిగింది. అవుట్‌లుక్ వెబ్‌సైట్ రీఫ్రెష్ అవడం లేదని, ఇ-మెయిళ్లు రావడం లేదని పలువురు యూజర్లు సోషల్ మీడియా వేదికగా ఫిర్యాదులు చేశారు. మైక్రోసాఫ్ట్ టీమ్స్ పని చేయడం లేదని భారత్‌లో 3700 మంది యూజర్లు ఫిర్యాదులు చేసినట్లు డౌన్‌డిటెక్టర్‌డాట్‌కామ్ వెబ్‌సైట్ వెల్లడించింది. జపాన్‌లో 900 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది. టీమ్స్ నుంచి కాల్స్, మెసేజ్‌లు చేయలేకపోతున్నామని పలువురు ట్వీట్లు చేస్తున్నారు. అవుట్‌లుక్, టీమ్స్ మాత్రమే కాకుండా, మైక్రోసాఫ్ట్‌లోని ఇతర సేవలు కూడా పనిచేయడం లేదని కొందరు యూజర్లు ఆరోపిస్తున్నారు. దీనిపై మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ స్పందించింది. సమస్యకు గల కారణాలను అన్వేషిస్తున్నట్లు తెలిపింది. సాంకేతికలోపం కారణంగా ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ టీమ్స్‌కు 28 కోట్లకుపైగా యూజర్లు ఉన్నారు. బిజినెస్‌లు, స్కూళ్లలో దీన్ని ఎక్కువగా వినియోగిస్తున్నారు.




# అమెరికాలోనూ గూగుల్‌కు చిక్కులే!

**వాషింగ్టన్, జనవరి 25:** టెక్ దిగ్గజం గూగుల్‌కు అమెరికాలోనూ చిక్కులు మొదలయ్యాయి. భారత్ తరహాలోనే అమెరికా ప్రభుత్వం కూడా గూగుల్ ఆన్‌లైన్ యాడ్ మార్కెట్ విధానాలను తప్పుబట్టింది. ఈ మేరకు ఎనిమిది రాష్ట్రాలతో కలిసి అక్కడి కేంద్ర ప్రభుత్వ న్యాయ విభాగం కోర్టులో దావా వేసింది. ఆన్‌లైన్ యాడ్ మార్కెట్‌లో ప్రత్యర్థులను తొలగించేందుకు గూగుల్ ప్రయత్నిస్తోందని ప్రభుత్వం దావాలో ఆరోపించింది. పోటీ సంస్థల్ని కొనుగోలు చేయడం లేదా వారి ఉత్పత్తులను వినియోగించే ప్రక్రియను కష్టమర్లకు కష్టతరం చేయడం ద్వారా గూగుల్ తమ బాధ్యతాయుతమైన పాత్రను దుర్వినియోగం చేస్తోందని పేర్కొంది. గత దశాబ్దంన్నర కాలంగా హద్దులేని వృద్ధిని సాధించిన టెక్ కంపెనీల గుత్తాధిపత్యాన్ని నియంత్రించేందుకు అమెరికా సిద్ధమైంది.




ఈ మేకు అనుసరిస్తున్న విధానంలో భాగంగానే గూగుల్‌పై తాజా చర్యలకు ఉపక్రమించింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ స్వేచ్ఛామార్కెట్ విధానాలపైనే ఆధారపడి ఉందని అటార్నీ జనరల్ మెరిక్ గార్లాండ్ అన్నారు. కానీ గూగుల్ గుత్తాధిపత్యం వల్ల అది దెబ్బతింటోందని వాపోయారు. ఇలాంటి లోపభూయిష్ఠ విధానాలు ఆవిష్కరణలను అణచివేస్తాయన్నారు. అధిక ధరలు ఉత్పత్తి దారులు, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తాయని పేర్కొన్నారు. గత 15యేళ్లుగా గూగుల్ పోటీ వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఫలితంగా ప్రత్యర్థి టెక్నాలజీల పురోగతిని నిలువరించిందని తెలిపారు. ప్రకటనదారులు, పబ్లిషర్లు తమ ఉత్పత్తులు మాత్రమే వినియోగించేలా ఆన్‌లైన్‌విధానాలను తారుమారు చేసిందని ఆరోపించారు.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 25:** దేశీయస్టాక్ మార్కెట్లు బుధవారం అనూహ్యంగా నష్టాల్లో కూరుకుపోయాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్లు అదే ధోరణిని కొనసాగించాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 800 పాయింట్లకుపైగా నష్టపోయింది. నిఫ్టీ కూడా 17,900 దిగువన ట్రేడయింది. బుధవారం ప్రధానంగా బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, మెటల్, ఫార్మా రంగాల్లోని షేర్లలో తీవ్ర అమ్మకాల ఒత్తిడి నెలకొంది. ఈ కారణంగా ఇన్వెస్టర్లు దాదాపుగా రూ.4 లక్షల కోట్లు కోల్పోయారు. బిఎస్ఇ మార్కెట్ విలువ ఆవిరికావడంతో మార్కెట్లు కుప్పకూలాయి. లక్షల కోట్లు పోగొట్టుకున్న ఇన్వెస్టర్లు షాక్‌లో ఉన్నారు. చివరికి సెన్సెక్స్ 773.69 పాయింట్లు నష్టపోయి 60,205.06 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 226.35 పాయింట్లు క్షీణించి17,891.95 పాయింట్ల వద్ద నిలిచింది. హిందాల్కో, మారుతీ సుజుకీ, బజాజ్ ఆటో, హిందుస్థాన్ యూనిలీవర్, ఒఎన్‌జిసి, ఐటిసి, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హీరోమోటోకార్ప్, బ్రిటానియా, ఎన్‌టిపిసి, ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ పోర్ట్స్, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, సిప్లా, యాక్సిస్ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, అపోలో హాస్పిటల్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌తో పాటు మరిన్ని కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. జనవరిలో ఎఫ్‌అండ్‌ఒ గడువు ముగిసే రోజున భారతీయ మార్కెట్లు భారీ క్షీణతను చవిచూస్తున్నాయని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ రీసెర్చ్ హెచ్ తెలిపారు. దీనికి తోడూ యూనియన్ బడ్జెట్‌కు ముందు మార్కెట్లలో కొంత గందరగోళం నెలకొందని ఆయన అభిప్రాయపడ్డారు. 2022లో కూడా మార్కెట్లు జనవరి చివరి వారాల్లో క్షీణతను నమోదు చేసినట్లు గుర్తుచేశారు. బడ్జెట్ తర్వాత వచ్చే పదునైన ర్యాలీకి ముందు మార్కెట్ల పతనం ఇన్వెస్టర్లకు కొనుగోలు అవకాశాలను కల్పించవచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.